ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
ప్రకాశం
జిల్లా వార్తలు
శనివారం 8, ఫిబ్రవరి 2025



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ ఆర్.గోపాలకృష్ణ

ఉచిత సిలిండర్లపై అదనంగా వసూలు చేస్తే చర్యలు

జేసీ గోపాలకృష్ణ

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీలో డెలివరీ బాయ్‌లు అదనంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ హెచ్చరించారు. కలెక్టర్ సమావేశపు హాలులో శుక్రవారం గ్యాస్ డీలర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచిత సిలిండర్ ఇచ్చిన 24 గంటల్లో ప్రజల నుంచి ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాన్ని ప్రభుత్వం సేకరిస్తుందని తెలిపారు. అయితే డెలివరీ బాయ్‌లు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఎక్కువ మంది ప్రజలు ఫిర్యాదు చేశారని చెప్పారు. అదనంగా వసూలు చేయడం చట్ట రీత్యా నేరమన్నారు. సిలిండర్ల కొరత వల్ల డెలివరీ జాప్యం అవుతున్నందున ఎక్కువ వాహనాల ద్వారా ప్రతి గ్రామానికీ వారంలో రెండుసార్లు గ్యాస్ సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.



ఒంగోలు రూరల్ పోలీసు కార్యాలయంలో ఆర్జీవీ



ఎస్పీ కార్యాలయంలోకి వెళుతున్న డాక్టర్ ప్రభావతి

హైటెన్షన్!

ఒకేరోజు రెండు కేసుల విచారణ

- ట్రిపుల్‌ఆర్ కేసులో డాక్టర్ ప్రభావతిని విచారించిన ఎస్పీ
- ఒంగోలు రూరల్ సీఐ ఎదుట హాజరైన దర్శకుడు ఆర్జీవీ
- గంటల తరబడి సాగిన విచారణ
- సరిగ్గా సమాధానాలు చెప్పని ఇరువురు
- ఎస్పీ కార్యాలయం ప్రాంతంలో భారీ భద్రత
- మరోసారి విచారణకు పిలిచే అవకాశం
- వర్మతో వెల్లంపల్లి వద్ద వైసీపీ నేతల భేటీ

రాష్ట్రంలో సంచలనమైన రెండు కీలక కేసుల విచారణ ఒంగోలు కేంద్రంగా ఒకేరోజు జరిగింది. దీంతో నగరంలో హైటెన్షన్ నెలకొంది. సీఎంపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన కేసులో సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ, రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితురాలుగా ఉన్న డాక్టర్ ప్రభావతి శుక్రవారం విచారణకు హాజరయ్యారు. దీంతో ఎస్పీ కార్యాలయం, రూరల్ పోలీస్‌స్టేషన్ పరిసరాల్లో భారీగా భద్రత ఏర్పాటు చేశారు. విచారణకు హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి వస్తున్న ఆర్జీవీతో వెల్లంపల్లిలోని ప్రైవేటు హోటల్ వద్ద చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో వైసీపీ నేతలు భేటీకావడం చర్చనీయాంశమైంది.



ఒంగోలు రూరల్ సర్కిల్ పోలీసు కార్యాలయం వద్ద బందోబస్తు

ఒంగోలు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా ఉన్న రెండు కేసులపై ఒకేరోజు ఒంగోలు కేంద్రంగా విచారణ జరిగింది. అందులో నాటి వైసీపీ ఎంపీ, ప్రస్తుత శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు కస్టోడియల్ టార్చర్ కేసు ఒకటి కాగా, మరొకటి వివాదాస్పద దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మకు సంబంధించింది. రఘురామ కేసులో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో రిపోర్టులు మార్పు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జీజీహెచ్ రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి ఆ కేసు విచారణాధికారైన ఎస్పీ ఏఆర్.దామోదర్ ఎదుట శుక్రవారం హాజరయ్యారు. మరోవైపు నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, నారా లోకేష్‌ల ప్రతిష్ఠను దిగజార్చేలా సోషల్ మీడియాలో

మిగతా 6లో...

టెన్త్ విద్యార్థులకు నేడు, రేపు ప్రత్యేక తరగతులు : డీఈవో

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వపాఠశాలల్లో రెండో శనివారం, ఆదివారం కచ్చితంగా పదో తరతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని డీఈవో కిరణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కూడా అందించాలన్నారు. శనివారం పదో తరగతి విద్యార్థులకు పీఎస్, సోషల్ సబ్జెక్టులు, ఆదివారం ఇంగ్లీషు, తెలుగు సబ్జెక్టులకు ప్రత్యేక తరగతులు నిర్వహించేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

- కలెక్టర్ అన్సారియా

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో వేసవిలో ఎక్కడా తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో శుక్రవారం సాయంత్రం సంబంధిత అధికారులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. స్థానికంగా ఉన్న నీటి వనరులపైనా, అవసరాన్ని బట్టి అదనంగా సమకూర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనా వెంటనే వాటర్ ఆడిట్ నిర్వహించాలన్నారు. గ్రామాలు, వార్డుల వారీగా అందుబాటులో ఉన్న నీటి వనరులను గుర్తించడంతో పాటు ఏప్రిల్ వరకు ఎంత మేరకు నీరు అవసరమో వాటర్ ఆడిట్ నిర్వహించాలన్నారు. వచ్చే సోమ, మంగళవారాల్లో సచివాలయాల స్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఈ పని పూర్తిచేయాలన్నారు. బుధ, గురువారాల్లో మండలస్థాయిలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, ఎంపీడీవోలు వీటిని పరిశీలించి శుక్రవారం తనకు నివేదిక అందించాలన్నారు. చేతిపంపులు, సీపీడబ్ల్యూఎస్ పథకాల కింద అవసరమైన మరమ్మతులను తక్షణమే చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. అవసరమైన విడిభాగాలను సమకూర్చుకునేందుకు టెండర్లను పిలవడంపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.

కలెక్టరేట్‌లో కాల్ సెంటర్

తాగునీటి సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు అందుబాటులో ఉండేలా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్, పంచాయతీరాజ్, మునిసిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బందిని ఈ కాల్ సెంటర్‌లో నియమించాలన్నారు. అందుకోసం 91001 21605 నెంబరును కేటాయించినట్టు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, మార్కాపుర సబ్ కలెక్టర్ త్రివినాగ్, కనిగిరి ఆర్డీవో ఎం.వెంకట శివరామరెడ్డి పాల్గొన్నారు.

అంటీముట్టనట్లుగా ఆర్జీవీ సమాధానం

ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో

9 గంటల పాటు విచారణ

60 ప్రశ్నలకు 45 పూర్తి

వైసీపీ ఆగడాలపై ఎస్పీ సీరియస్

మరోసారి విచారణకు పిలిచే అవకాశం



స్టేషన్‌లోకి వెళ్తున్న రామగోపాల్ వర్మ



వైసీపీ నేతలను అడ్డుకునేందుకు పోలీసుల ప్రయత్నాలు

ఒంగోలుక్రైం, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి) : సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ(ఆర్జీవీ) సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెట్టిన కేసులో ఎట్టకేలకు విచారణకు హాజరయ్యారు. శుక్రవారం రామ్‌గోపాల్ వర్మను ఒంగోలు రూరల్ పోలీసు స్టేషన్‌లో సీఐ శ్రీకాంత్‌బాబు విచారణ చేశారు. అడిగిన ప్రశ్నలకు అంటీముట్టనట్లుగా ఆర్జీవీ సమాధానం చెప్పనట్లు తెలిసింది. మొత్తం విచారణాధికారి 60 ప్రశ్నలు తయారు చేసుకోగా 45 ప్రశ్నలకు పొడిపొడిగా సమాధానాలు చెప్పినట్లు సమాచారం. ఇంకా 15 ప్రశ్నలకు సమాధానాలు రాబట్టాల్సి ఉంది.

ఆర్జీవీ.. కేసు ప్రారంభం నుంచి వివాదాస్పదంగా మారారు. రెండు పర్యాయాలు నోటీసులు తీసుకొని విచారణకు గైర్హాజరయ్యారు. అదే విధంగా అజ్ఞాతంలో ఉండి వీడియోలు విడుదల చేశారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం విచారణకు వస్తూ మార్గమధ్యలో వైసీపీ నేతలతో సమావేశం కావడం, వైసీపీ నేతలు మేం ఉన్నామని ఆర్జీవీకి భరోసా ఇవ్వడంతోపాటు జిల్లాలో ముఖ్య నాయకులతోపాటు చెవిరెడ్డి భాస్కరరెడ్డి తిరుపతి నుంచి రావడం కొన్ని ప్రాంతాలలో వైసీపీ నేతలు మకాం వేసి కార్యకర్తలను పిలిపించుకోవడం, పోలీసు స్టేషన్ వద్ద, ఆ పరిసరాలలో పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు గుంపులుగా చేరడం చర్చనీయాంశమైంది. అంతేకాదు ఏదైనా అలజడులు సృష్టించాలని ఆదేశాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ సమాచారం మొత్తం తెలుసుకున్న ఎస్పీ దామోదర్ సీరియస్ అయినట్లు తెలిసింది. ఎక్కడైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు నమోదు చేయలాని ఆదేశాలు జారీచేశారు. దీంతో విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు వెనక్కి తగ్గినట్లు తెలుస్తుంది.

రాంగోపాల్‌వర్మను మరోసారి పిలిచే అవకాశం

ఆర్జీవీ విచారణ సమయంలో విచారణాధికారి శ్రీకాంత్‌బాబు సాంకేతిక పరమైన డేటా సమాచారం రాబట్టినట్లు తెలిసింది. శుక్రవారం మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 9 గంటల వరకు విచారణ జరిగింది. విచారణ సమయంలో పోలీసు స్టేషన్‌చుట్టు వైసీపీ కార్యకర్తలు గుంపులుగా చేరడంతో పోలీసులు పలుమార్లు వారిని అదుపు చేశారు. ఇంకా కేసుకు సంబంధించిన సమాచారం విచారించాల్సి ఉండగా మరోసారి విచారణకు హాజరు కావాలని, లేకుంటే అరెస్టు చేస్తామని సీఐ హెచ్చరించినట్లు తెలిసింది.

సొసైటీలో నిధుల దుర్వినియోగం

9 మందిపై కేసు నమోదు

పంగులూరు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి):మండలంలోని నూజెళ్ళపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో నిధుల దుర్వినియోగానికి సంబంధించి తొమ్మిది మందిపై కేసు నమోదయింది. జిల్లా కోఆపరేటివ్ అధికారి సీహెచ్ శ్యాంసన్ ఫిర్యాదు మేరకు గురువారం రాత్రి 9 మందిపై కేసు రిజిస్టర్ చేసినట్లు రేణంగివరం ఎస్ఐ వినోద్‌బాబు తెలిపారు. ఈ సహకార సంఘంలో నిధులు దుర్వినియోగం జరిగినట్లు 2022లో గుర్తించారు. దీనిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు ఏపీసీఎస్ యాక్ట్ -1964 ప్రకారం ప్రత్యేకాధికారిని నియమించి 51 ఎంక్వయిరీ నిర్వహించారు. దీర్ఘ కాలంగా సాగిన ఈ విచారణలో సొసైటీలో పనిచేసిన ఉద్యోగులు చట్టవిరుద్ధంగా ప్రయివేట్ వ్యక్తుల ఖాతాలలోకి నిధులు మళ్లించి దుర్వినియోగానికి పాల్పడ్డట్లు విచారణాధికారులు గుర్తించారు. ఈ నిధుల దుర్వినియోగంలో 9 మందిని భాగస్వాములను చేస్తూ విచారణాధికారి ఇచ్చిన నివేదిక ఆధారంగా నాటి పీఏసీఎస్ ఛైర్మన్‌గా వ్యవహరించిన పెంట్యాల భద్రయ్య, త్రీ మెన్ కమిటీ సభ్యులు కొండ్రగుంట రవిబాబు, నాటి సీఈవో అద్దంకి రవీంద్రబాబు, అటెండర్ చెరుకూరి వెంకటశివప్రసాద్‌తో పాటు మద్దినేని సుబ్బరామయ్య, మద్దినేని నాగరాజకుమారి, చంద్రశేఖర్, కొల్లి సుబ్బయ్య, పోతురాజులపై డీసీవో శ్యాంసన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ వినోద్‌బాబు తెలిపారు.



నూజెళ్లపల్లి ప్రాథమిక సహకార సంఘం (ఫైల్)

తెగుళ్లతో విలవిల

ఈ ఏడాది వాతావరణం రైతులకు కలిసిరాలేదు. సాగు చేసిన ప్రతిపైరునూ తెగుళ్లు వెంటాడాయి. ఎన్ని రసాయనిక మందులను పిచికారీ చేసినా అదుపులోకి రావడం లేదు. దీంతో పెట్టుబడులు పెరిగాయి. మరో పక్క దిగుబడులు తగ్గిపోయాయి. దీంతో నష్టాల బారిన పడి అప్పులపాలవుతామని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

● పెరిగిన పెట్టుబడులు ● అరకొర దిగుబడులు ● నష్టాల్లో రైతులు



వైట్ బర్లీ పొగాకును చుట్టేసిన మల్లె

పర్చూరు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి) పైర్లను తెగుళ్లు చుట్టుముట్టడంతో అన్నదాతలు విలవిల్లాడిపోతున్నారు. అన్ని పైర్లపై తెగుళ్లు ఆశించడం వలన దిగుబడులపై ప్రభావం చూపనుంది. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొంది. వేలకు వేలు ఖర్చుచేసుకొని సాగుచేసుకున్న పంటలు ఇలా తెగుళ్ల ప్రభావంతో దెబ్బతినటంతో అన్నదాతల్లో నైరాశ్యం నెలకొంది. దీంతో రైతులు పంటను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. మరో పక్క చేతికి అందివస్తున్న పంటలు సైతం తెగుళ్ల ప్రభావంతో కళ్ల ముందే ఎండిపోవటంతో ఏమి చేయాలో పాలుపోని స్థితిలో రైతులు ఉన్నారు. మరో పక్క గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది వ్యవసాయ ఖర్చులు పెరిగిపోవటం రైతులకు పెను భారంగా మారింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా తెగుళ్లతో పర్చూరు వ్యవసాయ సబ్‌డివిజన్‌లో సాగుచేసిన మిర్చి, వైట్‌బర్లీ, శనగ పైర్లు తీవ్రంగా దెబ్బతినే పరిస్థితి ఉంది.

మిర్చిపై బొబ్బర, నల్లి తెగుళ్లు

వేల ఎకరాల్లో సాగుచేసుకున్న మిర్చి పైర్లకు బొబ్బర, నల్లి తెగుళ్లు సోకడంతో తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది. ఇప్పటికే లక్షల రూపాయలు ఖర్చుచేసి సాగుచేసుకున్న మిర్చి ఇలా తెగుళ్ల బారిన పడి దెబ్బతినటంతో ఏమిచేయాలో పాలుపోని స్థితి ఉంది.

వైట్‌బర్లీలో అంతా మల్లె

వైట్‌బర్లీ పొగాకును మల్లె వెంటాడుతోంది. సాగుచేసుకున్న ఏపైరులో చూసినా మల్లె తెగులే దర్శనమిస్తోంది. పైర్లను మల్లె కమ్మేయటంతో మొక్కలు పెరుగుదల లేక గిడచబారిపోయాయి. దీంతో దిగుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదు. గత ఏడాది వైట్ బర్లీ దిగుబడులు, ధర కూడా ఆశాజనకంగా ఉండటంతో పర్చూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో దాదాపు 40వేల ఎకరాలకుపైగా వైట్‌బర్లీ పొగాకును రైతులు సాగుచేసుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈఏడాది సాగుఖర్చు కూడా పెరిగిపోవటంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

కలవరపెడుతున్న ఎండుతెగులు

శనగ రైతులను ఎండు తెగులు కలవరానికి గురిచేస్తోంది. వేల ఎకరాల్లో సాగుచేసుకున్న పైర్లు ఈతెగుళ్లతో గణనీయంగా దెబ్బతిన్నాయి. చేతికి అందివస్తున్న పంట సైతం నిట్టనిలువునా ఎండిపోయ పరిస్థితి ఉండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



తామర, బొబ్బర తెగులుతో ముడుచుకుపోయిన మిర్చి పైరు

వైభవంగా వేంకటేశ్వరుని కల్యాణం.. సింహవాహన సేవ

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 7 ఆంధ్రజ్యోతి: స్థానిక గుండ్లకమ్మ నదీతీరాన వెలసిన లక్ష్మీపద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం శ్రీవారి బ్రహ్మోత్సవ కల్యాణం కనులపండువుగా భక్తజన రంజకంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఏవీకే నరసింహాచార్యుల ఆధ్వర్యంలో పెద్దింటి శ్రీనివాసాచార్యులు, మహదాచార్యులు తదితర వేదపండిత ఆధ్వర్యంలో లక్ష్మీపద్మావతి సమేత వేంకటేశ్వరుని మూలవిరాట్‌లను బాదంపప్పు, జీడిపప్పు, ఎండు ద్రాక్ష తదితర డ్రైఫ్రూట్స్‌తో అలంకరించారు. అనంతరం కల్యాణ మండపంలో శ్రీలక్ష్మీ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించి శాస్త్రోక్తంగా కల్యాణ ఘట్టాలు నిర్వహించారు. యజ్ఞోపవీతం, ముత్యాల తలంబ్రాలు, మాంగల్యధారణ తదితర కార్యక్రమాలు భక్తజన రంజకంగా నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కల్పించారు. రాత్రి గరుడ వాహనంపై వేంకటేశ్వరునికి నగరోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు చెక్కా మాలకొండ నరసింహారావు, ప్రధాన కార్యదర్శి ఊటుకూరి రామకృష్ణారావు, కోశాధికారి పాదర్తి శ్రీనివాసులు తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు.



మంగళ సూత్రాలు చూపుతున్న వేద పండితులు



కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

జగదాంబకు ప్రత్యేక పూజలు

మార్కాపురం వన్‌టౌన్, ఫిబ్రవరి 7 ఆంధ్రజ్యోతి: మార్కాపురంలో వెలసియున్న శ్రీజగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రెంటచింతల వరుణ్‌తేజ శర్మ జగదాంబ మాతకు అభిషేకాలు, అలంకరణ, అర్చన నిర్వహించారు. కుంకమ పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

చికిత్స పొందుతూ వెంకటేశ్వరరెడ్డి మృతి

ముండ్లమూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేములకు చెందిన వృద్ధ దంపతులు యాతం వెంకటేశ్వరరెడ్డి(75), యాతం నారాయణమ్మ సోమవారం ఎలుకల మందుతిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబసభ్యులు, బంధువులు దర్శిలోని ఓప్రైవేట్ ఆస్పత్రిలో వారిని చికిత్స నిమిత్తం చేర్పించారు. చికిత్సపొందుతూ యాతం నారాయణమ్మ బుధవారం రాత్రి, వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం ఉదయం మృతి చెందారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

లారీని ఢీకొన్న కారు

● ఒకరికి తీవ్ర గాయాలు

మార్టూరు,ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి):జాతీయరహదారిపై చెన్నై నుంచి గుంటూరు వెళుతున్న కారు రోడ్డు పక్కన ఆగిఉన్న లారీని ఢీకొంది. ఈఘటన శుక్రవారం ఉదయం మండల పరిధిలో గుంటూరు వైపు కోలలపూడి రోడ్డు సమీపంలో జరిగింది. ఈ ప్రమాదంలో కారులోని ఎయిర్ బెలూన్లు తెరుచుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులకు ప్రాణాపాయం తప్పింది.వారిలో విశ్రాంత ఉద్యోగి బి. రవీంద్రారెడ్డి అనే వ్యక్తికి కారు అద్దాలు పగిలి తలకు గాయాలయ్యాయి. చెన్నై నుంచి రవీంద్రారెడ్డి భార్య షర్మిలా రాణి,తమ్ముడు శ్రీనివాసరెడ్డితో కారులో గుంటూరు వస్తున్నారు. చెన్నైలో నివాసం ఉంటున్న వారు వ్యక్తిగత పనులు నిమిత్తం గుంటూరుకు వస్తున్నారు. అయితే కారును నడుపుతున్న శ్రీనివాస రెడ్డి రోడ్డు పక్కన ఆగిఉన్న లారీని ఢీకొట్టాడు. దాంతో కారులో ఎయిర్ బెలూన్లు తెరుచుకోవడంతో రవీంద్రారెడ్డి స్వల్పగాయాలతో బయటపడ్డారు.ఈ ప్రమాదం జరగగానే సమీపంలో ఉన్న హైవే అంబులెన్స్ వారు సంఘటనా స్థలానికి చేరి గాయపడిన రవీంద్రారెడ్డిని చిలకలూరిపేటలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

మార్టూరు మండలంలోని ఇసుకదర్శి సెంటరు సమీపంలో రోడ్డుదాటుతున్న శ్యామల అనే మహిళను లగేజీ వాహనం ఢీకొనడంతో ఆమె తలకు తీవ్రగాయమైన ఘటన శుక్రవారం రాత్రి హైవేపై ఒంగోలు వైపు వెళ్లే రోడ్డులో జరిగింది.ఈ ప్రమాదంలో తీవ్రగాయాలకు గురైన ఆమెను హైవే అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జాతీయరహదారికి పడమర వైపు నుంచి తూర్పువైపునకు ఆమె రోడ్డు దాటేసమయంలో కొల్లిపర నుంచి పెద్దదర్శికి అరటికాయలు లోడుతో వెళుతున్న వాహనం ఢీకొన్నది. బల్లికురవ మండలం కొమ్మినేనివారిపాలెంకు చెందిన మహిళ బేల్దారు పనులు నిమిత్తం వచ్చి తిరిగి ఇంటికి వెళ్లేక్రమంలో ఈ ప్రమా దం జరిగింది. ప్రమాదానికి కారణమయిన వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

విగ్రహ ఏర్పాటులో వివాదాలు వద్దు

● జాయింట్ కలెక్టర్ ప్రకర్ జైన్



ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుపై రెండు వర్గాలతో చర్చిస్తున్న జేసీ ప్రకర్‌జైన్

చీరాలటౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : చీరాల పట్టణంలో ఏర్పాటు చేసే ఎన్టీఆర్ విగ్రహం విషయంలో వివాదాలు పెంచుకోవద్దని జాయింట్ కలెక్టర్ ప్రకర్ జైన్ సూచించారు. ఇటీవల విగ్రహ ఏర్పాటు స్థలానికి సంబంధించి చోటు చేసుకుంటున్న వివాదం నేపథ్యంలో శుక్రవారం పాలేటి రామారావు కోరిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం టీడీపీ కూటమి కౌన్సిలర్‌లు, వివిధ హోదాల్లోని నాయకులు అలాగే మరో వర్గమైన పాలేటి రామారావు వర్గంతో ఆర్డీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఏర్పాటుకు సంబంధించి ఆమోదాలు జరిగినప్పటికీ తిరిగి కౌన్సిల్లో ఆమోదం పొందాలన్నారు. అలాగే విగ్రహ పరిసరాలకు సంబంధించి కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండకుండా చూడాలన్నారు. వివాదాలు లేకుండా అనుకూలమైన స్థలాన్ని ఎంచుకొని వివాదాన్ని ముగించాలన్నారు. వివాదాలతో శాంతిభద్రతలకు ఇబ్బందులు కలిగించవద్దని వారికి సూచించారు. జేసీ వెంట ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, తహసీల్దార్ గోపీకృష్ణ, మునిసిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, డీటీ అర్జున్ ఉన్నారు.

కొణిదెన బ్రహ్మకుండంలో హోమాలు

బల్లికురవ. ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొణిదెన గ్రామంలో ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి వారి అయిదో వార్షిక వేడుకలు శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ప్రసిద్ధి గాంచిన బ్రహ్మకుండం కొలను వద్ద ఉన్న సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయం వద్ద కొణిదెన, గంగపాలెం గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు, హోమాలలో పాల్గొన్నారు. వేద పండితులు పప్పు నవీన్‌కుమార్‌శర్మ, అరెమండ సాయిరామశర్మ, పరాంకుశం రామకృష్ణమాచార్యులు వాస్తు హోమం జరిపించారు.

హైటెన్షన్!

అవీఇవీ

(5వపేజీ తరువాయి)

పోస్టులు పెట్టిన దానిపై మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో టీడీపీ నాయకుడు రామలింగం పెట్టిన కేసులో సినీ దర్శకుడు వర్మ ఒంగోలు రూరల్ సీఐ ఎదుట విచారణకు హాజరయ్యారు. అయితే అధికారులు గంటల తరబడి విచారణ చేసి పలు ప్రశ్నలు సంధించినా ఆశించిన విధంగా వారి నుంచి సమాధానాలు రాలేదని తెలుస్తోంది.

రిపోర్టులు మార్చారంటూ..

గుంటూరు జీజీహెచ్‌లో పరీక్షల సమయంలో అక్కడి సిబ్బంది వాస్తవ పరిస్థితిని చూసి రఘురామ వంటిపై గాయాలను రిపోర్టులో రాసినా నాటి పాలకుల వత్తిడితో అప్పటి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి ఆ రిపోర్టును మార్పు చేసినట్లు పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు. పోలీసు విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఆమె ఎస్పీ ఎదుట విచారణకు హాజరయ్యారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన భర్త కుమార్‌తో కలిసి ఎస్పీ కార్యాలయానికి వచ్చిన ఆమెను మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఎస్పీ విచారించారు. ప్రధానంగా ఆస్పత్రి సిబ్బంది ఇచ్చిన రిపోర్టును ఎందుకు మార్చారు? దాని వెనుక ఎవరి వత్తిడి ఉందన్న ఎస్పీ ప్రశ్నలకు అప్పుడు ఏమి జరిగిందో గుర్తు లేదంటూ ఆమె సమాధానం ఇచ్చినట్లు సమాచారం. విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇస్తే అజ్ఞాతంలోకి ఎందుకు వెళ్లారన్న ప్రశ్నకు మౌనంగా ఉన్నట్లు సమాచారం. ఇలా పలు అంశాలను గట్టిగా ప్రశ్నించినా సరైన సమాచారం ఇవ్వలేదని తెలుస్తుండగా పలు సందర్భాలలో ఆమె వత్తిడికి కూడా లోనట్లు గుర్తించి కొంత విశ్రాంతి ఇస్తూ రాత్రి వరకు విచారణ చేశారు.

కోర్టు ఆదేశాలతో విచారణకు హాజరు

తనపై నమోదైన కేసులో సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ కూడా శుక్రవారం విచారణకు హాజరయ్యారు. గతేడాది నవంబరు 10న వర్మపై మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కాగా నవంబరు 19, 25 తేదీల్లో విచారణకు హాజరుకావాలని ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్‌బాబు ఆయనకు నోటీసులు ఇచ్చారు. వివిధ పరిణామాల అనంతరం కోర్టు ఆదేశంతో శుక్రవారం విచారణకు హాజరయ్యారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఒంగోలు రూరల్ పోలీస్‌స్టేషన్‌కు వర్మ చేరుకున్నారు. మార్గమధ్యంలో వెల్లంపల్లిలోని ఓ హోటల్ వద్ద వైసీపీ సీనియర్ నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఇతర పలువురు ముఖ్యనేతలు ఆర్జీవీతో భేటీ అయ్యారు. తామంతా మీకు అండగా ఉంటామని, అందుబాటులో ఉంటామని ఆ సందర్భంగా వారు ఆర్‌జీవీకి భరోసా ఇచ్చినట్లు సమాచారం.

రాత్రి వరకు కొనసాగిన విచారణ

వ్యక్తిగత సహాయకులు, అలాగే స్థానికంగా ఒక న్యాయవాదితో రూరల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న వర్మను సీఐ శ్రీకాంత్‌బాబు మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి వరకు పలుమార్లు వివిధ అంశాలపై విచారణ చేశారు. మద్దిపాడు కేసుతో పాటు వ్యూహం సినిమాకు ఫైబర్ నెట్ ద్వారా రూ.2కోట్లు చెల్లింపుపై మరో కేసు నమోదైంది. ఈ రెండు అంశాలను ప్రధానంగా సీఐ శ్రీకాంత్‌బాబు విచారణ సందర్భంగా వర్మను ప్రశ్నించినట్లు సమాచారం. మీ అంతట మీరే పోస్టింగ్‌లు పెట్టారా, లేక అప్పటి ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందా, ఫైబర్‌నెట్ నుంచి మీకు డబ్బులు ఎలా ఇచ్చారు? అనే వాటిపై ప్రధానంగా ప్రశ్నించగా తన అకౌంట్‌లో తానే పెట్టినట్లు అంగీకరించి ఎవరి ప్రమేయం లేదని చెప్పిన ఆర్జీవీ సినిమా ప్రమోషన్‌లో భాగంగా అలా పెట్టానని చెప్పినట్లు సమాచారం. తన సినిమాను ఒక నెట్ వాళ్లు కొనుక్కుని డబ్బులు ఇచ్చారని చెప్పినట్లు తెలిసింది. వైసీపీ నేతలకు సంబంధం లేకపోతే విచారణకు హాజరయ్యేందుకు వస్తున్న మీకు ఎంతో దూరం నుంచి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ఇతర నేతలతో కలిసి స్వాగతం పలకడం, భేటీ కావడం ఎలా జరిగిందని సీఐ ప్రశ్నించగా అంతదూరం నుంచి వచ్చింది తనకు తెలియదని, తాను వచ్చిన విషయం తెలిసి అక్కడ కలిసి ఉంటారని చెప్పినట్లు సమాచారం. రాత్రి పొద్దుపోయే వరకు విచారణ జరిగింది. రెండు కీలక కేసుల విచారణ ఒకేరోజు ఇంచుమించు ఒకే సమయం కావడంతో పోలీసులు పలు ముందుజాగ్రత్తలు తీసుకొని పటిష్ఠ బందోబస్తు ఏర్పాటుచేశారు. రెండు కేసుల్లోనూ మరోసారి వారి ఇరువురిని విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఖోఖో క్రీడాకారుడు శివారెడ్డికి సన్మానం



శివారెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఖోఖో క్రీడాకారుడు శివారెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సన్మానించారు. జనవరి 13నుంచి 19 వరకు ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన వరల్డ్ కప్ ఖోఖో పోటీల్లో జాతీయ జట్టు తరుపున ముండ్లమూరు మండలం ఈదర గ్రామానికి చెందిన పోతిరెడ్డి శివా రెడ్డి పాల్గొన్నారు. ఈ పోటీల్లో జాతీయ జట్టు విజేతగా నిలిచింది. ఎమ్మెల్యే, రాష్ట్ర ఖో-ఖో సంఘం చీఫ్ పాట్రన్ ముక్కు ఉగ్రనరసింహా రెడ్డిని శుక్రవారం కనిగిరిలోని ఆయన నివాసంలో శివారెడ్డి కలిశారు. ఈసందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ప్రపంచకప్ పోటీల్లో జిల్లా వాసి రాణించడం గర్వ కారణమన్నారు. భవిష్యత్తులో జిల్లానుంచి మంచి క్రీడాకారులను తయారుచేసేలా శివారెడ్డి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఖో-ఖో సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.సీతారామరెడ్డి, అధ్యక్షుడు ప్రసాద్, బి.కాశీవిశ్వనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరులో..

ముండ్లమూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఖోఖో క్రీడాకారుడు పోతిరెడ్డి శివారెడ్డిని స్థానిక కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. గతనెల 13 నుంచి 20 వరకు ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఖోఖో పోటీల్లో శివారెడ్డి పాల్గొని ప్రపంచ కప్ సాధించటంలో కీలక పాత్ర వహించారు. శివారెడ్డిది మండలంలోని ఈదర గ్రామం కావటంతో ఆయనను కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి ఆవుల సునీత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మేకల సీతారామిరెడ్డిని కూడా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు వై.పద్మజ, డీఎల్ చంద్రకళ, వై.పుణ్యవతి, ఎం.కృష్ణకుమారి, ఝాన్సీ, కృప, కె.సార, మోడల్ స్కూల్ పీఈటీ రాముడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయం

మార్కాపురం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా 'మన ఊరు- మన ఎమ్మెల్యే కార్యక్రమం' నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తెలిపారు. స్థానిక 11వ వార్డులో శుక్రవారం ఆయన పర్యటించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఎస్టీలు నివసించే ప్రాంతంలో దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉన్న 33/11 కేవీ విద్యుత్ లైన్ వలన ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రజలు తెలిపారు. దాన్ని పూర్తిగా తొలగిస్తే ఇబ్బందులు తప్పుతాయన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే నారాయణరెడ్డి విద్యుత్‌శాఖ ఈఈ నాగేశ్వరరావుతో ఫోన్లో మాట్లాడారు. వెంటనే నిరుపయోగంగా ఉన్న ఆ లైన్‌ను పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. దీంతో కాలనీ వాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాక పలుచోట్ల రహదారులు, మురుగు కాలువలు నిర్మించాలని కోరారు. అర్హులైనా చాలామందికి పింఛన్‌లు రావడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కందుల వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, డీఈ లక్ష్మీనారాయణ, ఏఈ ఉమామహేశ్వరరావు, షేక్ మౌలాలి, కొప్పుల శ్రీనివాసులు పాల్గొన్నారు.



కడియాల యానాదయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల



హైస్కూల్

స్వర్ణోత్సవ సంబరం

మద్దిపాడులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 75 వసంతాలు

అదే ప్రాంగణంలోని కడియాల యానాదయ్య కళాశాలకు 50 ఏళ్లకుపైనే చరిత్ర

అప్పట్లో దాతల సహకారంతో ఏర్పాటు

రేపు పూర్వ విద్యార్థుల నేతృత్వంలో రెండు విద్యాసంస్థల ఉత్సవాలు

1950లో హైస్కూలు, 1969లో కళాశాల ఏర్పాటు...

మద్దిపాడులో ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1950లో ఏర్పడి ప్రస్తుతం 75 సంవత్సరాలు పూర్తిచేసుకుంది. అక్కడే ఉన్న కడియాల యానాదయ్య జూనియర్ కళాశాల 1969లో ప్రారంభమైంది. స్థల దాతలు ఆరె రాఘవయ్య, ఆరె చెంచయ్య, ఆరె శ్రీరాములు, ఆరె రంగయ్య, ఆరె వెంకటసుబ్బయ్యలు తమ భూమిని ప్రభుత్వానికి ఉచితంగా ఇచ్చారు. స్వాతంత్ర్య సమరయోధులు కడియాల యానాదయ్య కుటుంబ సభ్యులు కళాశాల స్థాపనకు కావాల్సిన కార్పస్ ఫండ్ లక్ష రూపాయలను అందజేశారు. దీంతో కడియాల యానాదయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటైంది. అప్పటినుంచి గ్రామపెద్దలు కొందరు కమిటీగా ఏర్పడి కళాశాల అభ్యున్నతికి కృషిచేశారు. అప్పటినుంచి దినదినప్రవర్ధమానమై వెలుగొందింది. మద్దిపాడు మండల విద్యార్థులేకాక అద్దంకి, మేదరమెట్ల, పంగులూరు, మార్టూరు వంటి సుదూర ప్రాంతాల నుంచి వందలాది మంది విద్యార్థులు కళాశాలలో చేరి విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత స్థాయికి ఎదిగారు. మద్దిపాడు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి)

కక్షలు, కార్పణ్యాలు పురివిప్పి బుసలు కొట్టిన చోట విద్యా కుసుమాలు విరబూశాయి.. అక్షర పరిమళాలు వెదజల్లాయి.. దాతల సహకారం, అధ్యాపకుల కృషితో ప్రజలు విద్య ప్రాముఖ్యతను గుర్తించారు. ఇందులో భాగంగానే మద్దిపాడు కడియాల యానాదయ్య జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల ఏర్పాటయ్యాయి.


కళా ప్రాంగణం


హెచ్ఎం కోటిరెడ్డి

ముస్తాబవుతున్న విద్యాప్రాంగణం

హైస్కూలు, కళాశాల స్వర్ణోత్సవాలు ఈ నెల 9వ తేదీ జరగనున్నాయి. ఈ వేడుకకు విద్యాప్రాంగణం ముస్తాబవుతోంది. పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటూ అన్ని హంగులు సమకూరుస్తున్నారు. వాస్తవానికి 2019లోనే కళాశాల స్వర్ణోత్సవాలు జరుపుకోవాల్సి ఉంది. అనివార్య కారణాలు ముఖ్యంగా అప్పుడు వచ్చిన కొవిడ్ కారణంగా స్వర్ణోత్సవాలు జరగలేదు. అదే ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1950లో ఏర్పడి ప్రస్తుతం 75 సంవత్సరాలు పూర్తిచేసుకుంది. దీంతో కళాశాల స్వర్ణోత్సవాలను కూడా నిర్వహించాలని నిర్ణయించి అందుకు తగినవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

దేశ, విదేశాల్లో పూర్వ విద్యార్థులు

కళాశాలలో చదివి డాక్టర్లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, విదేశాలలో ఉన్నత ఉద్యోగ, వ్యాపారాలలో స్థిరపడిన వారు ఎందరో ఉన్నారు. ప్రస్తుతం అమెరికాలో అద్దేపల్లి నాగరాజు, మారెళ్ల మాధవి, కారెంపూడి శ్రీనివాసరావు తదితరులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పేరుప్రఖ్యాతులు గడించారు. కళాశాల అభివృద్ధికి దివంగత సీనియర్ జర్నలిస్ట్ టీసీ నారాయణ కుమారుడు ప్రవాస భారతీయుడు బత్తిన సతీష్‌బాబు ఏటా బాలికలకు ప్రోత్సాహకాలు అందించి వారి విద్యాభివృద్ధికి చేదోడుగా నిలుస్తున్నారు. అంతేగాక కళాశాల అభివృద్ధిలోనూ భాగస్వామ్యం అయ్యారు. అలాంటి వారందరినీ సమీకరించి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని హైస్కూలు ప్రధానోపాధ్యాయులు పెద్దిరెడ్డి కోటిరెడ్డి ఆరునెలలుగా అవిరళ కృషి చేస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి సైతం ఈ కళాశాల పూర్వవిద్యార్థి కావటం విశేషం. ఆయన అటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యను, కడియాల యానాదయ్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌ను అభ్యసించారు.


యానాదయ్య విగ్రహం

తొలుత దాతల సహకారంతో మధ్యాహ్న భోజనం ప్రారంభం

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి పెద్దిరెడ్డి ఆదిలక్ష్మి ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఇంటి నుంచి భోజనం తెచ్చుకోలేని విద్యార్థినులక్కు భోజన సౌకర్యం కల్పించటంతో హాజరు శాతం పెరిగింది.

1987-92 బ్యాచ్ పూర్వవిద్యార్థుల సహకారంతో మోరపాకుల వెంకటసుబ్బారావు కళావేదికను ఏర్పాటు చేశారు. ఆ బ్యాచ్ విద్యార్థిని చుంచు కళ్యాణి కళావేదిక ప్రాంగణాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు తనవంతు సహకారాన్ని అందజేశారు. ఆదివారం జరగబోయే వేడుకలకు సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. అదేవిధంగా ఎంతోమంది ప్రముఖులు, పూర్వ విద్యార్థులు సైతం ఇందులో పాల్గొని దీనిని ఒక ఆనందకరమైన కుటుంబ పండుగలా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.



దివ్యాంగులకు సమాన హక్కులు
కల్పించినప్పుడే అభివృద్ధి

కలెక్టర్ తమీమ్ అన్సారియా


దివ్యాంగుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ అన్సారియా

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో దివ్యాంగులకు కూడా సమాన అవకాశాలు కల్పించినప్పుడే అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చెప్పారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుగమ్యభారత్ యాత్రను శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల శాఖ డైరెక్టర్ రవిప్రకాష్‌రెడ్డితో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్-2 యాప్‌ను తీసుకువచ్చిందన్నారు. పని ప్రదేశాలు, ఇతర ప్రాంతాల్లో దివ్యాంగులకు ఎదురవుతున్న సమస్యలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే వాటిని పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తారని చెప్పారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు అవరోధ రహిత మార్గం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా సుగమ్య భారత్ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై అవగాహన కల్పించేందుకే రాష్ట్ర స్థాయి సుగమ్య భారత్ యాత్రను ఒంగోలులో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు జి. అర్చన, వివిధ శాఖల అధికారులు వెంకటనాయుడు, చిరంజీవి, దేవానంద్, డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, వరలక్ష్మి, టి. రవికుమార్, పద్మశ్రీ, డాక్టర్ సూరిబాబు, ఉపేంద్ర, శ్రీనివాస ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సామాజిక న్యాయ సాధికారత న్యాయశాఖ మంత్రితో డాక్టర్ స్వామి భేటీ

రాష్ట్రానికి పెండింగ్ ఉన్న రూ.646.84 కోట్లు విడుదల చేయాలని వినతి

ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో మూడు దివ్యాంగుల హాస్టళ్ల ఏర్పాటుకు విజ్ఞప్తి


కేంద్ర మంత్రితో భేటీ అయిన రాష్ట్ర మంత్రి డాక్టర్ స్వామి

ఒంగోలు ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో ఉన్న జిల్లాకు చెందిన రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి తొలిరోజైన శుక్రవారం కేంద్ర సామాజిక న్యాయ సాధికారిత మంత్రి వీరేంద్ర కుమార్‌తో భేటి అయ్యారు. ఆ శాఖ ద్వారా రాష్ట్రానికి సంబంధించిన వివిధ పథకాల ద్వారా రావాల్సిన పెండింగ్ నిధులు విడుదల చేయాలని కోరారు. ఈనెల 8న కేంద్ర సామాజిక న్యాయశాఖ ఆధ్వర్యంలో పీఎం అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన పథకం(పీఎంఏజెఏవై) నిర్వహించే వర్క్‌షాపులో పాల్గొనేందుకు శుక్రవారమే ఢిల్లీ వెళ్లిన డాక్టర్ స్వామి సంబంధిత కేంద్ర మంత్రి వీరేంద్రకుమార్‌తో భేటి అయ్యారు. ఆ సందర్భంగా పీఎం అజమ్ పథకం కింద రాష్ట్రంలో ఎంపిక చేసిన 526 గ్రామాల్లో అభివృద్ధి పనులకు పెండింగ్ ఉన్న రూ.110 కోట్లతోపాటు రాష్ట్రంలో 75 సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహాల నిర్మాణానికి రూ.245 కోట్లు, బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పీఎం అజమ్ పథకం కింద రూ.193 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ బాధితులకు పరిహారం ఇచ్చే నిధులు రూ.95.84 కోట్లు విడుదల చేయడంతో పాటు విభిన్న ప్రతిభావంతుల విద్యార్థుల కోసం ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో మూడు హాస్టళ్లను కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్మించాలని కోరారు. శనివారం పీఎం అజమ్ పథకంపై జరిగే వర్క్‌షాపులో మంత్రి స్వామి ప్రభుత్వ ప్రతినిధిగా పాల్గొననున్నారు. మంత్రి స్వామి వెంట రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.

చెంచు గిరిజనుల అభ్యున్నతికి సహకరిస్తా

ఆదివాసీ సంరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు సీతారామన్న దొర

పెద్దదోర్నాల, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): అనాదిగా అత్యంత వెనుకబడిన చెంచు గిరిజనుల అభ్యున్నతికి తన వంతుగా తోడ్పాటు అందిస్తానని జాతీయ ఆదివాసీ సంరక్షణ సమితి అధ్యక్షులు సీతారామన్న దొర(ఢిల్లీ బాబు) అన్నారు. మండలంలోని లోతట్టు అటవీ ప్రాంతం పెదచామ గిరిజన గ్రామాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. చెంచులతో ఆత్మీయ కలయికలో భాగంగా ఆయన చెంచులతో మమేకమై గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తరతరాలుగా అడవినే నమ్ముకుని జీవిస్తున్న చెంచుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. అయితే క్షేత్ర స్థాయిలోని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి త్వరతగతిన పరిష్కరించేందుకు తన వంతుగా తోడ్పాటు అందిస్తానన్నారు.

సీసీ కెమెరాల్లేని ప్రాంతాలే టార్గెట్

రోడ్డు పక్కన పార్క్ చేసిన బైక్‌లు క్షణాల్లో మాయం

ఆరు జిల్లాల్లో చోరీలు.. నెల్లూరులో నలుగురు అరెస్టు

రూ.30 లక్షల విలువైన 56 ద్విచక్రవాహనాలు స్వాధీనం

నెల్లూరు (క్రైం), ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): సీసీ కెమెరాల్లేని ప్రాంతాలను ఎంచుకుంటారు.. రోడ్డుపై అటూ ఇటూ తిరుగుతూ సరైన సమయం కోసం ఎదురు చూస్తారు.. జనం లేని సమయం చూసి రోడ్డు పక్కన పార్క్ చేసి ఉన్న బైక్‌లను క్షణాల్లో మాయం చేస్తారు. ఇలా ఆరు జిల్లాల్లో బైక్ చోరీలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ విసిరిన ఓ ముఠా ఎట్టకేలకు పట్టుబడింది. నెల్లూరు జిల్లా పోలీసులు ఈ ముఠాలోని నలుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 56 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఆ వివరాలను నెల్లూరులోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ కృష్ణకాంత్ శుక్రవారం విలేకరులకు వెల్లడించారు.

నెల్లూరు జిల్లా అల్లూరు మండలం నార్త్ ఆములూరుకు చెందిన ఎ శివ గతంలో హత్యాయత్నం, బైక్ దొంగతనాల కేసుల్లో జైలుకెళ్లొచ్చాడు. ఆ తర్వాత శివ, ఆయన చిన్నమ్మ కుమారుడు రవిదుర్గ, పాతనేరస్థులైన అల్లూరు మండలం చౌటపాలెంకు చెందిన కె నాని, హోసన్న కలిసి ఓ ముఠాగా ఏర్పడ్డారు. వారు సీసీ కెమెరాలు లేని ప్రాంతాలను టార్గెట్ చేసుకొని నెల్లూరు, తూర్పుగోదావరి, కడప, ప్రకాశం, బాపట్ల, తిరుపతి జిల్లాల్లో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నారు. నెల్లూరు జిల్లాలో బైక్ దొంగతనాలు అధికమవడంతో ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలతో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు సీహెచ్ సీతారామయ్య, అశోక్, కొడవలూరు సీఐ సురేంద్రబాబు తమ సిబ్బందితో కలిసి నిఘా పెట్టారు. ఈ క్రమంలో ఈ నెల 6న కొడవలూరు మండలం పద్మనాభసత్రం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా శివతోపాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. తమదైన శైలిలో విచారించగా.. నెల్లూరు జిల్లాలో 24, తిరుపతిలో 21, ప్రకాశంలో 8, బాపట్ల, తూర్పుగోదావరి, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో మూడు బైక్‌లు చోరీ చేసినట్లు వారు అంగీకరించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.30 లక్షలు విలువచేసే 56 బైక్‌లు దొంగలించినట్లు వెల్లడించారు. పోలీసులు వారి నుంచి బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని ఎస్పీ కృష్ణకాంత్ అభినందించి రివార్డులు అందజేశారు.


స్వాధీనం చేసుకున్న బైక్‌లను పరిశీలిస్తున్న నెల్లూరు ఎస్పీ కృష్ణకాంత్, ఏఎస్పీ సౌజన్య తదితరులు

ఘనంగా ప్రారంభమైన క్విస్ ఫెస్ట్

వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన విద్యార్థులు

ఆకట్టుకున్న సాంకేతిక ప్రదర్శనలు

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి క్విస్ ఫెస్ట్ శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ ఫెస్ట్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన కాలేజీలు, యూనివర్సిటీలకు చెందిన 1200 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారని క్విస్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రిలు చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీహరికోట సతీష్ ధావన్‌స్పేస్ సెంటర్‌లో రేంజ్ ఆపరేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ జి.గ్రహదొరై మాట్లాడారు. విద్యార్థులు గొప్పగా కలలు కనాలని, వాటిని సాకారం చేసుకోవాలని చెప్పారు. అధినేత సూర్య కల్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ క్విస్ కాలేజీ విద్యార్థులకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రకృతికి మనం ఎప్పుడు మంచి చేయాలని, ప్రకృతే మనల్ని కాపాడుతుందని చెప్పారు. రివైవ్, రీయూజ్, రీ సైకిల్ అనే థీమ్‌తో సస్టైనబులిటీ కాన్సెప్ట్‌ను ఎంచుకున్నట్లు తెలిపారు. ముందుగా క్రీడా జ్యోతిని సూర్య కల్యాణ్ చక్రవర్తి వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌ఈఎస్ వైస్ ప్రెసిడెంట్ చెంచుప్రసాద్, కళాశాల డీపీఎస్ఆర్ డైరెక్టర్ సుబ్బారావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ హనుమంతరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిషోర్‌బాబు, క్విస్ ఫెస్ట్ కన్వీనర్ డాక్టర్ సమీర్, కో కన్వీనర్ డాక్టర్ మౌళిచంద్ర, హెచ్‌ఓడీలు, డీన్‌లు, డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు కొత్త కొత్త ప్రాజెక్టులతో తమ ప్రతిభను చాటారు. ఫెస్ట్ సందర్భంగా ఏర్పాటు చేసిన జాయ్‌రైడ్స్, ఫుడ్ స్టాల్స్ ఆకట్టుకున్నాయి.


యువతి భరతనాట్యం

ఫెస్ట్‌ప్రారంభోత్సవంలో కల్యాణచక్రవర్తి, జి.గ్రహదొరై, చెంచుప్రసాద్, సుబ్బారావు

కబడ్డీలో తలపడుతున్న యువతులు

నగరంలో జాగా కనిపిస్తే పాగా..!



వెంగముక్కలపాలెం రోడ్‌లో బైపాస్ జంక్షన్ వద్ద అక్రమంగా నిర్మించిన దుకాణాలు

నగరంలో ఖాళీ స్థలాలు కనిపిస్తే చాలు పాగా వేసేస్తున్నారు. వెంగముక్కలపాలెం వెళ్ళే రోడ్ మార్గంలో బైపాస్ జంక్షన్ వద్ద ఇరిగేషన్ కాలువ ఆక్రమించారు. వాటికి పట్టాలు ఉన్నాయంటూ కొందరు కొన్నేళ్ళుగా అక్కడ శాశ్వత కట్టడాలు నిర్మించి యథేచ్ఛగా వ్యాపారాలు చేస్తున్నారు. తాజాగా బుధవారం అదే ప్రాంతంలో స్థలాన్ని చదును చేసి శవపేటికల వ్యాపారం కోసం ఫ్రీజర్ బాక్సుల పేరుతో ఆక్రమణకు తెర తీశారు. అయితే సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఆక్రమణలు మరింత పెరిగిపోతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి ఆక్రమణలు అరికట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

- ఒంగోలు కార్పొరేషన్(ఆంధ్రజ్యోతి)

నగర అసిస్టెంట్ కమిషనర్‌గా కొండయ్య

ఒంగోలు కార్పొరేషన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్‌గా డొక్క కొండయ్యను నియమిస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు చీరాల శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా విధుల్లో ఉన్న కొండయ్యను ఉద్యోగోన్నతిపై ఒంగోలు కార్పొరేషన్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

అధ్వాన రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే బీఎన్ చొరవపై ప్రజల హర్షం



కొత్తకోటకు నిర్మించిన తారురోడ్డు

నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి). ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తూ ప్రజల నీరాజనాలు అందుకొంటుంది. ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ చొరవతో ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను పూర్తి చేయడంతో గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లకు కొత్త వైభవం సంతరించుకొన్నాయి. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో మండల పరిధిలోని రోడ్లు అధ్వానంగా మారి ప్రజలు నానా అవస్థలు పడ్డారు. ఎన్నికల ప్రచారంలో విజయ్‌కుమార్ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు గ్రామీణ ప్రాంతంలోని రోడ్ల అభివృద్ధిపై దృష్టి సారించారు. అందులో భాగంగా నాగులుప్పలపాడు -తిమ్మనపాలెం రహదారి నుంచి కొత్తకోట గ్రామంలోకి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఆరు నెలల కాలంలోనే ఎమ్మెల్యే బీఎన్ చొరవతో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఉన్న 710 మీటర్ల కొత్తకోట రోడ్డును రూ.15 లక్షల నిధులతో తారురోడ్డుగా నిర్మాణం చేపట్టి అభివృద్ధి చేశారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లింగంగుంట-ఏడుగుండ్లపాడు రోడ్డు సుందరంగా..



లింగంగుంట వద్ద నిర్మాణంలో ఉన్న తారురోడ్డు

మద్దిపాడు: గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో మండలంలోని గ్రామీణ రోడ్లు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. కొన్నిటికి నిధులు మంజూరు అయినప్పటికీ నాటి ప్రజాప్రతినిధులు తారు రోడ్లు వేయలేకపోయారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అయితే ఎన్నికల సమయంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే రోడ్లు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ ప్రజలకు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో ఆయన తన హామీని నిలబెట్టుకునే దిశగా కృషిని మొదలు పెట్టారు. అందులో భాగంగా లింగంగుంట-ఏడుగుండ్లపాడు మధ్య తారురోడ్డు నిర్మాణం చేపట్టారు. దాదాపు 1.5 కి.మీ మేర తారురోడ్డు వేయడంతో తమ ఇబ్బందులు తీరాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దోర్నాలలో పర్యాటక హబ్ ఏర్పాటు చేయాలి

● పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్‌కు నాయకుల విజ్ఞప్తి

పెద్దదోర్నాల, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): దోర్నాలలోని వెలిగొండ ప్రాజెక్టు వద్ద పర్యాటక హబ్‌ను ఏర్పాటు చేయాలని టీడీపీ మండల నాయకులు ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ బాలాజీని కోరారు. ఒంగోలులో చైర్మన్ నూకసాని బాలాజీని టీడీపీ మండల నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దోర్నాలలో పర్యాటక హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన బాలాజీ త్వరలో దోర్నాలకు వస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బట్టు సుధాకర్‌రెడ్డి, షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, చంటి, కె.సుబ్బారెడ్డి, వెంగళరెడ్డి, తాతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి ఎడ్ల బలప్రదర్శన పోటీలు

గిద్దలూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): రాచర్ల మండలం అనంపల్లి గ్రామంలో జీవనమూర్తిస్వామి జెండా మహోత్సవం సందర్భంగా ఈ నెల 17వ తేదీన బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి రూ.1.50లక్షలు, రెండవ బహుమతి రూ.1.20లక్షలు, మూడో బహుమతి రూ.80వేలు, నాలుగో బహుమతి రూ.50వేలు, ఐదవ బహుమతి రూ.30వేలు, ఆరవ బహుమతి రూ.20వేలు, ఏడవ బహుమతి రూ.15వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. 1000 రూపాయల ఎంట్రీ ఫీజు చెల్లించి పోటీలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

రామతీర్థం జలాశయం

అభివృద్ధికి దాతల చేయూత

ప్రాజెక్టు కట్టలపై జంగిల్ క్లియరెన్స్‌కు నల్లూరి ఫౌండేషన్ సహకారం ● ఓబీసీపై పనులకు ముందుకు వచ్చిన కృష్ణసాయి గ్రూప్



పనులను ప్రారంభిస్తున్న అధికారులు, నీటి సంఘాల అధ్యక్షులు



జలాశయం కట్టపై చిల్లచెట్లు తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

చీమకుర్తి, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): అయ్యో రామా.. అనే శీర్షికన ప్రమాదంలో రామతీర్థం జలాశయం అనే వార్తను ఆంధ్రజ్యోతిలో జనవరి 30వ తేదీన ప్రచురితం అయిన విషయం విదితమే. జలాశయం కట్ట చిల్లచెట్లతో నిండి ప్రమాదకరంగా ఉందని ఈ వార్త ద్వారా తెలుసుకున్న నల్‌సాఫ్ట్ సాఫ్ట్‌వేర్ సంస్థ అధినేత, మండలంలోని కూనంనేనివారిపాలెంకు చెందిన ఎన్ఆర్ఐ నల్లూరి వెంకటశేషయ్య స్పందించారు. నల్లూరి ఫౌండేషన్ ద్వారా జలాశయం కట్టపై జంగిల్ క్లియరెన్స్ పనుల నిర్వహణకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఎన్ఆర్ఐ శేషయ్య కారుమంచి మేజర్ కాలువలపై మరమ్మతులను నిర్వహించి ఆయకట్టు రైతులకు సాగునీటి కష్టాలను తొలగించారని తెలుసుకున్న ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, చీమకుర్తి-2 డీసీ చైర్మన్ ద్వారా జలాశయం దుస్థితి గురించి శేషయ్య దృష్టికి తీసుకువెళ్లారు. కట్ట బాగోగులకు సహకారం అందించాలని కోరగా వెంటనే అంగీకరించిన శేషయ్య పనులకు పచ్చజెండా ఊపారు. ఈ పనులు పూర్తికావటానికి దాదాపు పదిరోజులపాటు పడుతుందని అంచనా వేస్తున్నారు. డీసీ అధ్యక్షుడు పాలడుగు వెంకటనారాయణ పనులను పర్యవేక్షిస్తున్నారు.

ఒంగోలు బ్రాంచ్ కెనాల్‌పై..

అదేవిధంగా జలాశయం నుంచి చీమకుర్తి వరకూ ఒంగోలు బ్రాంచ్ కెనాల్‌పై చిల్లచెట్లు పెరిగి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. వీటిని తొలగించాలని చీమకుర్తి నీటిసంఘం అధ్యక్షుడు గోగినేని శ్రీనివాసరావు కృష్ణసాయి గ్రూపు అధినేతలు శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా హనుమంతరావుల దృష్టికి తీసుకువెళ్లగా వారు అంగీకరించారు. కట్టపై జంగిల్ క్లియరెన్స్ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో డీఈ గిరిబాబు, ఏఈలు గురులక్ష్మి, పవన్, పాలడుగు వెంకటనారాయణ, గోగినేని శ్రీనివాసరావు, బెల్లం శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, పూనాటి యలమంద, కృష్ణసాయి జీఎం మురళి, సిబ్బంది కమలాకర్, శ్రీనివాసరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లోని లోపాలను గుర్తించి వైద్యపరీక్షలు చేయాలి

● జిల్లా న్యాయసేవాధికార అధికారి హేమలత



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయసేవాధికార అధికారి హేమలత

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 18 ఏళ్లలోపు పిల్లల్లో పుట్టుకతో అంగవైకల్యం, ఇతర లోపాలు ఉన్న వారిని గుర్తించి స్ర్కీనింగ్ పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార అధికారి హేమలత సూచించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలులోని జిల్లా బాలభవిత కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పుట్టుకతో వచ్చే వ్యాధులను నివారించేందుకు అంగన్‌వాడీ, ఆశ, ఏఎన్ఎం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ప్యానెల్ న్యాయవాదులతో బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంగవైకల్య లక్షణాలతో బాధపడుతుంటే వెంటనే వారికి వైద్యపరీక్షలు నిర్వహించాలని చెప్పారు. బాల్యవివాహాలను నివారించేందుకు విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలు వల్ల సంభవించే మానసిక, సామాజిక, ఆరోగ్య సమస్యలను తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. బడిఈడు పిల్లలందరూ పాఠశాలల్లో ఉండే విధంగా చూడాల్సిన అవసరం ఉందని తెలిపారు. డీఎంహెచ్‌వో డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 10నుంచి 24వతేదీ వరకు గృహ సందర్శనలు నిర్వహించి అంగవైకల్యంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి తగిన పరీక్షలు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈక్రమంలో పిల్లల పౌష్టికాహార పరిస్థితులను కూడా పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ హేమసుజన, డాక్టర్ భగీరధి, డాక్టర్ పీత్రం, మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి విపత్తులపై అవగాహన కలిగి ఉండాలి



మాక్‌డ్రిల్‌ను తిలకిస్తున్న మేనేజర్ మాధురి, అధికారులు, సిబ్బంది





చెరువులో పడిన బాధితుడికి ప్రథమ చికిత్స చేసే విధానం చూపుతున్న సిబ్బంది

● జిల్లా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మేనేజర్ మాధురి

● కనుమళ్ల చెరువులో మాక్‌డ్రిల్

సింగరాయకొండ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి విపత్తులను ఎదుర్కొని వాటి నుంచి బయటపడటానికి ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని జిల్లా డిజాస్టర్ ప్రాజెక్ట్ మేనేజర్ మాధురి అన్నారు. ఆమె ఆధ్వర్యంలో మండలంలోని కనుమళ్ల చెరువులో శుక్రవారం చెరువులు, నదులు, గుంటలలో ప్రమాదాలు జరిగినపుడు బాధితులను ఎలా రక్షించాలనే అంశంపై మాక్‌డ్రిల్‌ను ప్రదర్శించారు. కమాండెంట్ అధికారి మన్మోహన్ యాదవ్, ఎన్డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ వారి సిబ్బంది ప్రజలకు నీటి ప్రమాదాలు సంభవించినపుడు బాధితులను రక్షించడంపై మాక్‌డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టి.రవి, సర్పంచ్ మలినేని ఇందిరాదేవి, గ్రామ నీటిసంఘం ప్రెసిడెంట్ మలినేని సింగయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

● ఇరువురికి గాయాలు


పొదిలి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన పొదిలి మండలంలోని అగ్రహారం వద్ద శుక్రవారం చోటుచేసుకొంది. వివరాల్లోకి వెళితే.. ఒంగోలు నుంచి పొదిలి వైపు వస్తున్న ట్రాలీ వాహనం ఎదురుగా వస్తున్న టిప్పర్ అగ్రహారం సమీపంలోకి రాగానే ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ట్రాలీ వాహనంలో ప్రయాణిస్తున్న కాటూరివారిపాలెం గ్రామానికి చెందిన గంధం ప్రసాద్(34) తీవ్రంగా గాయపడ్డాడు. కంచెర్ల సత్యం, పొలినేని మాల్యాద్రిలకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో ముగ్గురిని పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రసాద్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం ఒంగోలుకు పంపించారు. అక్కడి నుంచి గుంటూరు తరలిస్తుండగా గంధం ప్రసాద్ మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పొదిలి ఎస్ఐ వేమన ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలు పరిశీలించారు.

ఎమ్మెల్యే కందుల పరామర్శ

రోడ్డు ప్రమాదంలో గంధం ప్రసాద్ మృతి చెందిన విషయం తెలుసుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హుటాహుటిన పొదిలి ప్రభుత్వ వైద్యశాల వద్దకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీశారు. ప్రసాద్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను పరిష్కరించండి

● కలెక్టర్‌కు ఎమ్మెల్యే నారాయణరెడ్డి వినతి



కలెక్టర్ తమీమ్ అన్సారియాకు సమస్యలను తెలియజేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): గత నెలలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియాను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని కలెక్టర్ కార్యాలయంలో ఆమెను శుక్రవారం మధ్యాహ్నం కలిసిన ఎమ్మెల్యే పలు సమస్యలను వివరించారు. గతంలో గృహ నిర్మాణ పథకంలో భాగంగా రూ.25వేలు, రూ.29వేలు బిల్లులు తీసుకున్న వారివి రద్దు చేసి నూతన పథకంలో వారికి గృహాలు మంజూరు చేయాలన్నారు. నూతన పథకంలో అవకాశం కల్పిస్తే మార్కాపురం నియోజకవర్గం పరిధిలో వేలాదిమంది గృహాలు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. గత సంవత్సరం వేసవిలో తాగునీటి ఎద్దడి నివారించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేశారన్నారు. అప్పట్లో నీటిని సరఫరా చేసిన వారికి నేటికీ బిల్లులు చెల్లించలేదని తెలిపారు. అలాగే నీటి సరఫరాకు సంబంధించి వెంటనే బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గం పరిధిలోని పలు చెరువులు ఆక్రమణలకు గురయ్యాయన్నారు. పట్టాలు ఉన్నాయని చెబుతూ చాలామంది చెరువులను యథేచ్ఛగా ఆక్రమించారని ఎమ్మెల్యే వివరించారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా చెరువుల్లో ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

అన్ని రకాల పనులకు ఒక శాతం లేబర్ సెస్ వసూలు చేయాలి : కలెక్టర్

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ప్రతి శాఖ పరిధిలో జరిగే అన్ని రకాల పనులకు (నిర్మాణ రంగంకు సంబంధించి) ఒక శాతం లేబర్ సెస్ వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు సంబంధించి ఒక శాతం సెస్‌పై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఆయా శాఖల వారీగా జరిగే పనుల వివరాలను ప్రతినెలా 5వ తేదీలోపు కార్మికశాఖకు అప్పగించాలన్నారు. కార్యక్రమంలో ఉప కార్మిక కమిషనర్ గాయత్రీదేవి, సంయుక్త కార్మిక కమిషనర్ ఎస్.శ్రీనివాస్‌కుమార్, సహాయ కార్మిక కమిషనర్లు కె.భవానీ, బి.అనితావాణి, పవన్‌కుమార్, ఎం.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్యను పరిష్కరించండి సారూ..



కాలువలో పేరుకున్న మురుగు

నగరంలో పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కమిషనరు వెల్లడిస్తుండగా, కొన్ని ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. పారిశుధ్యం విభాగం వారు పట్టీపట్టనట్లు వ్యవహరించడంతో చిన్న చిన్నకాలువల్లో కూడా మురుగు పోయే పరిస్థితి లేదు. స్థానిక ట్రంక్‌రోడ్‌లోని మస్తాన్ దర్గా సెంటర్‌లోని ఓ వీధిలో నెలల తరబడి మురుగు తొలగించకపోవడంతో దుర్వాసనతో ఆ వైపు నడవలేని పరిస్థితి కనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి మురుగు సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు

- ఒంగోలు కార్పొరేషన్ (ఆంధ్రజ్యోతి)

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సంతనూతలపాడు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిలకపాడు, సంతనూతలపాడు సబ్‌స్టేషన్‌ల పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ మండల ఏఈ సంతోష్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. దీంతో పి.గుడిపాడు, సంతనూతపాడు, కొనగానివారిపాలెం, మద్దులూరు, చిలకపాడు, బొడ్డువారిపాలెం, వేములపాడు, గుమ్మళంపాడు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

మద్దిపాడు మండలంలో..

మద్దిపాడు: మండలంలోని గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్, ఎస్ఈజెడ్, మద్దిపాడు, దొడ్డవరం గ్రామాల్లోని సబ్‌స్టేషన్ల పరిధిలో ఉన్న గ్రామాల్లో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ చెన్నారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

జరుగుమల్లి మండలంలో..

జరుగుమల్లి: జరుగుమల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని జరుగుమల్లి, పంగులూరివారిపాలెం, చింతలపాలెం, నందనవనం, వావిలేటిపాడు గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్‌శాఖ ఏఈ జి.హరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

టంగుటూరు సెక్షన్ పరిధిలో..

టంగుటూరు: టంగుటూరు సెక్షన్ పరిధిలోని 33/11 కేవీ, టంగుటూరు సబ్‌స్టేషన్, రాయవారిపాలెం సబ్‌స్టేషన్, వెలగపూడి సబ్‌స్టేషన్ పరిధిలోగల 11 కేవీ ఫీడర్స్‌లోని అన్ని ఊళ్లకు సబ్ స్టేషన్స్ మరమ్మతుల కారణంగా ఈనెల 8న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందున వినియోగదారులంతా సహకరించాలని కోరారు.

దోమల నివారణకు చర్యలు

టంగుటూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అందులో భాగంగానే గ్రామంలో దోమల నివారణ చర్యలు చేపట్టినట్లు ప్రస్తుత, మాజీ సర్పంచ్‌లు మద్దిరాల మమత, బెల్లం జయంత్‌బాబు అన్నారు. టంగుటూరులో దోమల నివారణకు ఫాగింగ్ మిషన్‌ను గురువారం రాత్రి వారు ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు బెజవాడ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి హరిబాబు, పంచాయతీ సభ్యులు మక్కెన కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

సంతనూతలపాడు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): రైతులు సాగు చేసిన పంటలను ఈ-పంటలో నమోదు తప్పనిసరని ఏవో పావని పేర్కొన్నారు. శుక్రవారం సంతనూతలపాడు వ్యవసాయకార్యాలయంలో వ్యవసాయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు సాగు చేసిన శనగ, పొగాకు పంటలకు సంబంధించి ఈ-పంట నమోదు చేయించాలన్నారు. ఇన్సూరెన్స్ పంటలైన వరి, మినుము, శనగ తదితర పంటలకు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించాలని చెప్పారు. పీఎం కిసాన్ 19వ విడత నిధులు త్వరలో రైతుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

పేస్‌లో అవగాహన సదస్సు

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ద గర్ల్స్ ఫర్ ఏ బ్రైట్ ఫ్యూచర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు అన్ని ఆటంకాలను అధికమించేలా స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ జీవీకే.మూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ భవిష్యత్‌పై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో ఈసీఈ విభాగానికి చెందిన వైష్ణవి నటరాజన్, బి.విజయ, అధ్యాపకులు, బీటెక్ విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు అవగాహన ర్యాలీ

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్, డ్రగ్స్ నియంత్రణపై యువతకు అవగాహన కల్పించేందుకు ఒంగోలులోని రైజ్ కృష్ణసాయి ఇంజనీరింగ్ కళాశాల, టెక్‌బుల్స్ ఆధ్వర్యంలో ఈనెల 9న ఒంగోలులో 5కే రన్ నిర్వహిస్తున్నట్లు రైజ్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు, భరత్, ప్రవల్లిక, టెక్‌బుల్ సీఈవో భాస్కర్‌రెడ్డిలు తెలిపారు. స్థానిక రైజ్ కాలేజీలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ ర్యాలీని మినీస్టేడియం వద్ద ఎస్పీ ఏఆర్.దామోదర్ ప్రారంభిస్తారన్నారు. అనంతరం మినీస్టేడియంలో జరిగే బహిరంగసభకు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్.విజయకుమార్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, మేయర్ గంగాడ సుజాతలు పాల్గొంటారన్నారు. రెండు వేల మందితో ఈ రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువకులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు.

సినీ డైరెక్టర్ వర్మతో వైసీపీ నేతల భేటీ

మద్దిపాడు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ప్రముఖ సినీ డైరెక్టర్ రాంగోపాల్‌వర్మ శుక్రవారం మద్దిపాడు మండలం వెల్లంపల్లిలోని ఆవాస్ హోటల్‌లో టీ తాగేందుకు ఆగారు. ఈ సందర్భంగా వైసీపీ నేత, మాజీ మంత్రి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మాజీ మంత్రి మెరుగ నాగార్జున, కనిగిరికి చెందిన దద్దాల నారాయణ తదితరులు రాంగోపాల్ వర్మను అక్కడ కలిసి కొంతసేపు కేసు గురించి ముచ్చటించారు. రాంగోపాల్‌వర్మ ఒంగోలు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరవుతున్న సందర్భంగా ఆయనను వైసీపీ నేతలు కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుడ్డపూతల రవి, ఘడియపూడి సర్పంచ్ బొమ్మల రామాంజనేయులు, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి



ప్రిన్సిపాల్ ఏడుకొండలును సత్కరిస్తున్న నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వైద్యకళాశాలలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. శుక్రవారం ఒంగోలులో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలును వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైద్యకళాశాలలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. జిల్లా అధ్యక్షుడు చిన్నపురెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ ఏడుకొండలును శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరకుమార్, భాను, శ్రీనివాసయాదవ్, మోటా శ్రీనివాసరావు, ఏసురత్నం, బాబురావు, చంద్రశేఖర్, శ్రీనివాసులు, గోపీకృష్ణ పాల్గొన్నారు.



www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

శనివారం, 8 ఫిబ్రవరి 2025 ప్రకాశం 4 పేజీలు



ఒకటి కాదు.. రెండు కాదు.. పదేళ్ల క్రితం నిధులు మంజూరయ్యాయి. శంకుస్థాపనలూ జరిగాయి. కొన్నింటి నిర్మాణాలు కూడా ప్రారంభమయ్యాయి. ఆతర్వాత ఒక్క పనిలోనూ అడుగు ముందుకు పడలేదు. గడిచిన పదేళ్లలో ఇద్దరు ప్రజాప్రతినిధుల పెత్తనం మారినా వాటి పరిస్థితి 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా మారింది. ప్రజలు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూడటమే తప్ప ఒక్కటంటే ఒక్కటీ పూర్తి కాలేదు. అవన్నీ గత ఏడు నెలల్లో పట్టాలెక్కాయి. శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. కొన్ని చివరి దశకు వచ్చాయి. అంతలోనే ఇంత మార్పునకు శాసనసభ్యుడిగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పట్టుదలే కారణమైంది. ఆయనలోని సేవాగుణం, నియోజకవర్గ అభివృద్ధి పట్ల నిబద్ధత, పైస్థాయిలో పాలకులు, అధికారులతో ఉన్న సన్నిహిత సంబంధాలు అందుకు దోహదం చేశాయి. అన్నింటికీ మించి అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్న తీరు ఆదర్శవంతంగా నిలుస్తోంది. ఇదంతా జిల్లాలోని కనిగిరి నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితి.

అభివృద్ధిలో ఉగ్రజుడు

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

కనిగిరి నియోజకవర్గం అంటే పూర్తిగా వెనుకబడిన ప్రాంతం. ఆ నియోజకవర్గంలోని మారుమూల గ్రామమైన తిమ్మారెడ్డిపల్లిలో పుట్టిన డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పెరిగింది మాత్రం గుంటూరులో. స్వగ్రామానికి ఆయన తండ్రి నర్సారెడ్డి సర్పంచ్‌గా చేశారు. వైద్యవిద్యను అభ్యసిస్తూ రాజకీయాల పట్ల ఆసక్తి పెంచుకున్న ఉగ్ర 90వ దశకంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన జన్మభూమి నినాదంతో స్వగ్రామం వైపు దృష్టి సారించారు. విద్యాభ్యాసమైన తర్వాత జన్మభూమి రుణం తీర్చుకోవాలన్న ఆకాంక్షతో రాజకీయాల వైపు అడుగుపెట్టి తన తల్లిని జడ్పీటీసీ సభ్యురాలిని చేశారు. ఒక్కసారి ఎమ్మెల్యే అయి నియోజకవర్గ అభివృద్ధిలో తన ముద్ర వేయాలని భావించిన ఉగ్ర.. 2009లో తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. ఆ టర్మ్‌లో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం పలికారు. సొంత నిధులతో ప్రజలకు వైద్య సేవలను అందిస్తూనే ప్రభుత్వ నిధులను పెద్దఎత్తున రాబట్టారు. చిన్నచిన్న పనులు పూర్తయినా ఆతర్వాత 2014-2019 ఎన్నికల్లో ఆయనకు ఎమ్మెల్యే అయ్యే అవకాశం లభించలేదు. అయినా నియోజకవర్గ ప్రజలతో కలిసిమెలిసి నడిచారు. 2019 నుంచి తెలుగుదేశం జెండా పట్టుకొని నడిచి గత ఎన్నికల్లో (2024) రెండోసారి కనిగిరి నుంచి గెలుపొందారు. రాష్ట్రంలో కూడా ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్న పార్టీకి చెందిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వెంటనే రంగంలోకి దిగి ఒకవైపు పదేళ్ల క్రితం నిలిచిపోయిన, మరోవైపు కొత్తగా శాశ్వత అభివృద్ధి పనులపై దృష్టి సారించారు. ఇంకోవైపు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే పూర్తిగా ప్రభుత్వంపై ఆధారపడకుండా దాతల ఆర్థికసాయంతో ఆయా పనుల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. నిరంతర శ్రామికుడిగా సీఎం నుంచి కిందిస్థాయి వరకు.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి కలెక్టర్, ఎమ్మార్వో వరకు కాలికి బలపం కట్టుకొని తిరిగారు. ఆగిపోయిన పనులను ఏడు నెలల్లోనే పట్టాలెక్కించారు. సరికొత్త అభివృద్ధి పనులకూ శ్రీకారం పలికారు. ఈ ఏడు మాసాల్లో పునఃప్రారంభమైన, కొత్తగా మంజూరైన పనులను పరిశీలిస్తే భవిష్యత్తులో కనిగిరి నియోజకవర్గం రూపురేఖలు పూర్తిగా మారడం ఖాయంగా కనిపిస్తోంది.

- పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులకు మోక్షం
- శాశ్వత అభివృద్ధి పథకాలపై దృష్టి
- గ్రామీణ రోడ్లకు మహర్దశ
- దళిత కాలనీల్లో సీసీ రోడ్లు
- గొర్రెల మండి ప్రారంభంతో తీరిన కాపరుల కష్టాలు
- మోపాడు రిజర్వాయర్ ఆధునికీకరణ పనులు ప్రారంభం
- కనిగిరికి బయోగ్యాస్ ప్లాంటు
- ఎమ్మెల్యే ఉగ్ర కృషితో ప్రగతి పరుగు



శరవేగంగా జరుగుతున్న కనిగిరి బైపాస్ రోడ్డు పనులు

శరవేగంగా బైపాస్ రోడ్డు నిర్మాణం

కనిగిరికి పదేళ్ల క్రితం బైపాస్ రోడ్డు మంజూరైంది. కానీ.. ఎవ్వరూ పట్టించుకోక పోవడంతో పనులు జరగలేదు. అటు ఉగ్ర రెండోసారి ఎమ్మెల్యే కాగానే మొత్తం యంత్రాంగం, కాంట్రాక్టర్‌ను రంగంలోకి దింపారు. రైతులకు నష్టపరిహారం ఇప్పించి పనులు ప్రారంభించారు. ప్రస్తుతం అవి వేగంగా సాగుతుండటంతో కొద్ది నెలల్లోనే రోడ్డు నిర్మాణం పూర్తి కానుంది.



గొర్రెల మండిని కలెక్టర్ అన్సారియాతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

గొర్రెల మండి ప్రారంభం

నియోజకవర్గంలో గొర్రెల పెంపకం కూడా ప్రజలకు ప్రధాన జీవనాధారంగా ఉంది. అధికారిక సమాచారం మేరకు ఇక్కడ 4.5 లక్షల గొర్రెలు ఉన్నాయి. వాటి పెంపకంపై కొన్ని వేల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. వారికి ఉపయోగకరంగా తొలిసారి ఎమ్మెల్యే అయిన సమయంలోనే డాక్టర్ ఉగ్ర.. గొర్రెల మండి నిర్మాణానికి శ్రీకారం పలికారు. 90 శాతం పని పూర్తి చేశారు. ఆతర్వాత ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయి. బలహీనవర్గాల ప్రతినిధిని అని చెప్పుకొని పాలన చేసిన వారు కూడా ఆ విషయాన్ని విస్మరించారు. డాక్టర్ ఉగ్ర మళ్లీ ఎమ్మెల్యే కాగానే మిగిలిన పనులు పూర్తి చేయించి గొర్రెల మండి ప్రారంభించారు. ప్రస్తుతం వారానికి ఒకరోజు అక్కడ గొర్రెల సంత జరుగుతోంది. వ్యాపారులు సంతకు వచ్చి గొర్రెలను కాపరుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. తద్వారా పోటీ పెరిగి కాపరులు ఆశించిన ధర రావడమే కాక డబ్బు గ్యారెంటీ కూడా లభిస్తోంది. సంతరోజు ఇటు గొర్రెల కాపరులకు, అటు వ్యాపారులకు కూడా భోజన వసతి ఏర్పాటు చేసి అధికారుల పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహిస్తున్నారు.



ఓవీ రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

ఓవీ రోడ్డు పనులకు శ్రీకారం

ఊళ్లపాలెం నుంచి వేములపాడు వరకు వెళ్లే ఓవీ రోడ్డు నిర్మాణానికి ఐదేళ్ల క్రితం నిధులు మంజూరయ్యాయి. అందులో భాగంగా కనిగిరి నుంచి వేములపాడు వరకు 24 కిలో మీటర్ల పొడవున డబుల్ రోడ్డు నిర్మాణం జరగాల్సి ఉంది. నియోజకవర్గంలో కీలకమైన ఆ రోడ్డు పూర్తిగా దెబ్బతినిపోయి ద్విచక్ర వాహనదారులు సైతం తిరగలేని పరిస్థితి నెలకొంది. కాంట్రాక్టర్ పనులను ప్రారంభించలేదు. అప్పటి ప్రజాప్రతినిధులు ఒత్తిడి చేయలేదు. డాక్టర్ ఉగ్ర రెండోసారి ఎమ్మెల్యే అయిన తర్వాత హాజరైన మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే ఆ అంశాన్ని ప్రస్తావించారు. సీఎం, సంబంధిత మంత్రులతో మాట్లాడి ఉన్నతాధికారులను కలిశారు. వెంటనే కాంట్రాక్టర్‌ను పిలిపించి రంగంలోకి దింపారు. ఆ రోడ్డు నిర్మాణానికి ఇటీవల డాక్టర్ ఉగ్ర శంకుస్థాపన చేయగా పనులు శరవేగంగా సాగుతున్నాయి.



కనిగిరి వైద్యశాలలో శిశువుతో తల్లి

వైద్యశాల అభివృద్ధితో రాష్ట్రస్థాయిలో మన్ననలు

దాతల సహకారంతో అభివృద్ధి పనులకు డాక్టర్ ఉగ్ర శ్రీకారం పలకడమే కాక ఇప్పటికే పలు పనులకు భారీగా నిధులను సమకూర్చారు. ప్రధానంగా ఆయన తొలిసారి ఎమ్మెల్యే అయినప్పుడు వంద పడకలతో అభివృద్ధి చేసిన ప్రభుత్వ వైద్యశాలపై దృష్టి సారించారు. సుమారు రూ.50 లక్షలను సమీకరించి ఆ వైద్యశాలను అధునాతనంగా తీర్చిదిద్దుతున్నారు. కలెక్టర్ నుంచి పూర్తి సహకారం లభించడంతో కంగారు మదర్స్ పరిజ్ఞానాన్ని తీసుకొచ్చి తల్లీబిడ్డ సంరక్షణకు వైద్యశాలను నిలయంగా మార్చారు. ఆపరేషన్ థియేటర్, ఇతర పరికరాలను సమకూర్చడంతో ఇప్పటికే వైద్యశాలలో రోజువారీ 400 మంది చికిత్స పొందుతున్నారు. ఆరు నెలల క్రితం అక్కడ రోజువారీ 30 మంది రోగులు మాత్రమే చికిత్సలు పొందేవారు. మరోవైపు అక్కడున్న డయాలసిస్ యూనిట్ అభివృద్ధి పనులకు శ్రీకారం పలికారు. నియోజకవర్గంలో డయాలసిస్ వ్యాధిగ్రస్థులు పెరిగిపోవడంతో ఆందోళన చెంది దాని నివారణకు కావాల్సిన అవసరాలు, ప్రభుత్వ సహకారంపై దృష్టి సారించారు. ఇటీవల ఒమేగా ఆసుపత్రి వారి సహకారంతో నియోజకవర్గ ప్రజల కోసం ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరాన్ని కూడా నిర్వహించారు.



వెంగళాయపల్లి వద్ద బయోగ్యాస్ ప్రాజెక్టుకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర, కలెక్టర్ అన్సారియా

బయో గ్యాస్ ప్రాజెక్టు మరో మలుపు

రాష్ట్రంలో రిలయన్స్ సంస్థ చేపట్టబోతున్న బయో గ్యాస్ ప్రాజెక్టు ఏర్పాటుకు కనిగిరి నియోజకవర్గం ఎంపికకావడం పారిశ్రామిక అభివృద్ధికి మలుపుగా భావిస్తున్నారు. డాక్టర్ ఉగ్ర తొలిసారి ఎమ్మెల్యే అయినప్పుడు కనిగిరి ప్రాంతానికి నిమ్జ్ మంజూరైన విషయం విదితమే. గతకొన్నేళ్లుగా ఆ నిమ్జ్ విషయంలో ఎలాంటి పురోగతి లేదని చెప్పవచ్చు. ఈసారి ఎమ్మెల్యే అయిన తర్వాత డాక్టర్ ఉగ్ర.. ఆ స్థలంలో ప్రాజెక్టులు రాబట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రకు వచ్చిన సందర్భంలో ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేకించి ఈ విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కూడా తనకు మిత్రుడు కావడంతో ఆవైపు నుంచీ సహకారం లభించింది. ఫలితంగా రిలయన్స్ సంస్థ ఒప్పందం చేసుకున్న సందర్భంలో బయోఇంధన ప్రాజెక్టు తొలి యూనిట్‌ను కనిగిరి ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సంస్థ ప్రతినిధులు స్థలాన్ని పరిశీలించారు. కలెక్టర్ అన్సారియాతో కలసి డాక్టర్ ఉగ్ర స్థలాన్ని చూపించారు. ఇటీవల 497 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రాజెక్టు రావడం వలన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతుల పొలాల్లో బయోఇంధనానికి అవసరమైన పంటలను సాగుచేసి ఎకరానికి రూ.30 వేలు కౌలు ఇచ్చేందుకు కూడా సంస్థ నిర్ణయం తీసుకుంది. రానున్న నెల రోజుల్లోపు ఈ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇది తొలి అడుగు అయినందున మరికొన్ని సంస్థలు కూడా రంగంలోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఇటీవల ఉగ్ర సూచనతో మరో సంస్థ వెలిగండ్ల, సీఎస్‌పురం మండలాల్లో ఇలాంటి ప్రాజెక్టులు ప్రారంభించే ఆలోచనతో పరిశీలన చేస్తోంది.



కనిగిరి-పామూరు రైల్వే లైన్‌కు టెండర్లు

నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గం పనులు నియోజకవర్గంలో గత ఐదేళ్లు కుంటుపడ్డాయి. డాక్టర్ ఉగ్ర ఎమ్మెల్యే కాగానే రైల్వే ట్రాక్ నిర్మాణ మార్గంలో ఇళ్లు కోల్పోతున్న వారికి నివేశన పట్టాలు ఇప్పించారు. గ్రానైట్ యజమానులతో మాట్లాడి అవసరమైన స్థల సేకరణకు సహకరించడంతో రైల్వే ట్రాక్ నిర్మాణం ప్రారంభమైంది. కేంద్ర అధికారులతో మాట్లాడి కనిగిరి నుంచి పామూరు వరకు రైల్వే ట్రాక్ నిర్మాణానికి టెండర్లు పిలిపించగలిగారు. త్వరలో ఆ పనులు ప్రారంభం కాబోతున్నాయి.



మోపాడు ఆధునికీకరణ పనులపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా, ఎమ్మెల్యే ఉగ్ర

మోపాడు రిజర్వాయర్, చెరువుల అభివృద్ధి

అత్యంత ప్రాధాన్యత కలిగిన మోపాడు రిజర్వాయర్ ఆధునికీకరణ పనులకు పదేళ్ల క్రితం ఉగ్ర ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిధులు మంజూరు చేయించారు. కానీ పనులు జరగలేదు. ప్రస్తుతం ఆయన చొరవతో ఆధునికీకరణ పనులు ప్రారంభమై శరవేగంగా జరుగుతున్నాయి. ప్రధానమైన గేట్లను మారుస్తున్నారు. ఇక చెరువుల్లో పూడికతీత, చెట్లు తొలగించడం లాంటి పనులను పూర్తి చేయించారు. తద్వారా ఇటీవల వర్షాలకు నాగులచెరువు నీటితో నిండి భూగర్భ జల మట్టం కూడా పెరిగింది.



మోకీళ్ల సమస్యతో బాధపడుతున్న వృద్ధుడిని పరీక్షిస్తున్న వైద్యుడు

మోకీళ్ల మార్పిడి ఆపరేషన్లు

ఫ్లోరోసిస్ సమస్య అధికంగా ఉండటం వలన డయాలసిస్ వ్యాధితోపాటు మోకాళ్లు, కీళ్ల సమస్యను కూడా ప్రజలు ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి కీళ్ల మార్పిడి ఆపరేషన్లకు ప్రత్యేక ఆర్థిక చేయూత ఇవ్వాలని ఉగ్ర కోరారు. తొలివిడత నియోజకవర్గంలో ఈ ఆపరేషన్లకు అవసరమైన 68 మందిని గుర్తించారు. అందులో 45మందికి ఇప్పటికే ఆపరేషన్లు పూర్తి చేశారు. ఒక్కో మోకీలు ఆపరేషన్‌కు అయ్యే వ్యయం రూ.1.75 లక్షలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఇప్పించారు. అలాగే ఇతర అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్సలు పొందుతున్న పేదల్లో 70 మందికి తొలి ఆరు నెలల్లోనే కోటి రూపాయలను సీఎంఆర్‌ఎఫ్ నుంచి ఇప్పించగలిగారు. విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ముగ్గురు విద్యార్థుల కుటుంబాలకు అండగా నిలిచి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియాను ఇప్పించారు.

గన్నవరం వద్ద బ్రిడ్జి నిర్మాణం

వెలిగండ్ల మండలం గన్నవరం వద్ద వాగుపై బ్రిడ్జి నిర్మాణం ఆరు గ్రామాల ప్రజల రాకపోకలకు కీలకం. డాక్టర్ ఉగ్ర తొలిసారి ఎమ్మెల్యే అయిన సమయంలో బ్రిడ్జి నిర్మాణానికి రూ.1.87 కోట్లు మంజూరు చేయించి శంకుస్థాపన కూడా చేశారు. పదేళ్లు గడిచినా దాన్ని పట్టించుకున్న నాథుడు లేడు. తిరిగి ఉగ్ర ఎమ్మెల్యే కాగానే దాన్ని పరిశీలించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి ఫైలు బూజు దులిపి పనులను ప్రారంభించారు. అవి శరవేగంగా జరుగుతుండటంతో ప్రజలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.



గన్నవరం వద్ద శరవేగంగా జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు

దాతల సహకారంతో అభివృద్ధి పనులు

ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయకముందే ఉగ్ర మోడల్ స్కూల్‌కు తారురోడ్డు నిర్మాణం చేయించారు. ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌కు ఫ్యాన్లు, లైట్లు, గ్రైండర్ సమకూర్చారు. దీనితోపాటు మోడల్ స్కూల్ విద్యార్థులకు సన్నబియ్యంతో కూడిన భోజన వసతిని ఏర్పాటు చేశారు. పీసీపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటుకు రూ.23 లక్షలు మంజూరు చేయించారు. పనులు కూడా ప్రారంభమయ్యాయి. కనిగిరి మండలం కంచెర్లవారిపల్లి ఉన్నత పాఠశాలలో ఒక దాత సహకారంతో ఆర్వో ప్లాంటు కూడా ఏర్పాటు చేయించారు. నియోజకవర్గంలోని వసతి గృహాల నిర్మాణాలు, మరమ్మతులకు సుమారు రూ.5 కోట్లు మంజూరు చేయించారు.

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పుట్టినరోజు ప్రత్యేక సంచిక



పీసీపల్లిలో ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రధాన రోడ్డు

రూ.26 కోట్లతో గ్రామీణ రోడ్లు

నియోజకవర్గంలో గ్రామీణ రోడ్లు కనీస మరమ్మతులకు కూడా నోచుకోక అధ్వానంగా మారాయి. పరిస్థితిని గుర్తించిన డాక్టర్ ఉగ్ర ప్రాధాన్యతా క్రమంలో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు. ఇప్పటికే రూ.26 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మండల కేంద్రమైన పామూరులో రూ.5 కోట్లతో ప్రతి వీధిలో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు చేపట్టగా దాదాపు పూర్తయ్యాయి. మరో మండల కేంద్రం సీఎస్‌పురంలో రూ.3 కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం పలికారు. కనిగిరిలో రోడ్ల మార్జిన్లలో ఆక్రమణల తొలగింపు ద్వారా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి పట్టణ రూపురేఖలు మారేలా రోడ్ల నిర్మాణానికి ప్రయత్నాలు చేపట్టారు. రూ.50 కోట్లు రాబట్టేందుకు మంత్రి నారాయణ వద్ద ప్రతిపాదనలు ఉంచారు. ఈ క్రమంలోనే రూ.11 కోట్ల వ్యయంతో కేవలం దళిత వాడల్లోనే దశాబ్దాల కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న కూడలి రోడ్ల నిర్మాణాలు చేపట్టి ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. శంఖవరప్పాడు వద్ద పూర్తిగా ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఐదేళ్ల నుంచి ప్రజలు ఆందోళనలు చేస్తున్నా ఎవరూ పట్టించుకోని పరిస్థితి. డాక్టర్ ఉగ్ర ఆ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించటమే కాక శరవేగంగా పనులు జరుగుతుండటంతో ఆ రహదారితో సంబంధం ఉన్న గ్రామాల ప్రజలు తరతమ భేదాలకు అతీతంగా ఉగ్ర వద్దకు వచ్చి అభినందనలు తెలుపుతున్నారు





కంటి శస్త్ర చికిత్సలు చేయించుకున్న వృద్ధులు

కంటి రోగులకు రూ.37.5 కోట్లు ఆదా

కనిగిరి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో 2009 నుంచి సొంత నిధులతో వైద్య సేవలు చేస్తున్న డాక్టర్ ఉగ్ర ఇప్పటికే 25 వేల మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు. ఒక్కో ఆపరేషన్‌కు కనీసం రూ.15 వేలు ఖర్చవుతుంది. ఆ ప్రకారం 25 వేల కంటి ఆపరేషన్లకు రోగులకు రూ.37.5 కోట్ల భారం పడకుండా వైద్య సౌకర్యం కల్పించారు. కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి 40 రోజుల తర్వాత తిరిగి ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన పరీక్షలు చేయించి కంటి అద్దాలు కూడా ఉచితంగా అందజేశారు.

సాధారణ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా..

కనిగిరిలోని రైతు బజారులో రైతులు కూరగాయలు విక్రయించుకునేందుకు వీలుగా 37 గదుల నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేయించారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రూ.1.10 కోట్ల వ్యయంతో ఈ గదుల నిర్మాణం జరిగింది.



కుట్టు శిక్షణకు హాజరైన మహిళలు

ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం

తాను ఏర్పాటు చేసిన జననీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఒంటరి, వితంతు, పేద మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చే కేంద్రాన్ని ఉగ్ర ప్రారంభించారు. ఒక్కొక్కరికి 100 రోజులపాటు శిక్షణ ఇస్తారు. అనంతరం తన సంస్థ ద్వారా కుట్టు మిషన్ ఉచితంగా అందజేయనున్నారు. ప్రస్తుతం రెండు బ్యాచ్‌లుగా 90 మంది మహిళలు రోజువారీ శిక్షణ పొందుతున్నారు. మహిళల కోసం ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని నిర్ణయించారు.

పామూరులో అభివృద్ధి పరుగు

- ఎమ్మెల్యే ఉగ్ర చొరవతో కార్యక్రమాలు వేగవంతం

పామూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : పామూరు మండలం అభివృద్ధిలో పరుగులు పెడుతోంది. ఎమ్మెల్యే ఉగ్ర కృషితో ఈ ప్రాంతం దశ,దిశ మారుతోంది. ఆయన భారీగా నిధులు సాధిస్తూ పార్టీలకతీతంగా వివిధ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం పామూరులో రూ.5 కోట్ల ఉపాధి హామీ నిధులతో 23 సీసీ రోడ్లు నిర్మించారు. మండలంలో రూ.45 కోట్లతో చిలంకూరు, పడమటకట్టకిందపల్లి, వీరభద్రాపురం, తూర్పుకోడిగుడ్లపాడు గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. మోపాడు రిజర్వాయర్‌కు రూ.36 కోట్ల జైకా నిధులు తెచ్చి ఆధునికీకరణ పనులు ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాల మీదుగా వెళుతున్న జాతీయ రహదారి నిర్మాణ భూ సేకరణలో రైతుల తరపున నిలబడి నష్టపరిహారం ఇప్పించిన ఘనత ఉగ్రకే దక్కింది. పలుమార్లు పరిశ్రమల అధినేతలు, ప్రభుత్వ అధికారులతో పర్యటించి పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

- వైసీపీ హయాంలో అధ్వానం
- ఉగ్ర ఎమ్మెల్యే అయిన తర్వాత రూ.కోట్ల నిధులు మంజూరు
- వేగవంతంగా పూర్తయిన సిమెంట్, బీటీ రోడ్లు

పీసీపల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : కనిగిరి ఎమ్మెల్యేగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి విజయం సాధించడంతోనే గ్రామీణ రోడ్లకు మహర్దశ వచ్చింది. గత వైసీపీ ప్రభుత్వంలో అధ్వానంగా ఉన్న అంతర్గత రోడ్లపై తట్టమట్టి కూడా పోయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల రూపురేఖలు మారిపోయాయి. పీసీపల్లి మండలంలో పీసీపల్లి, కమ్మవారిపల్లి, తలకొండపాడు, లక్ష్మక్కపల్లి, గుంటుపల్లి, మురుగుమ్మి, నేరేడుపల్లి గ్రామాల్లోని పలు అంతర్గత రోడ్లు ప్రస్తుతం సీసీ రోడ్లుగా మారాయి. ఆయా గ్రామాల ప్రజల కోరిక మేరకు రోడ్ల నిర్మాణానికి తొలి విడతలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి రూ.3కోట్లు మంజూరు చేయించారు. ఆ నిధుల ద్వారా పీసీపల్లిలోని బ్యాంకు సెంటరు నుంచి తహసీల్దార్ కార్యాలయం జంక్షన్ వరకు రూ.80లక్షలతో రోడ్డు వేశారు. రూ.35లక్షలతో గోపవరపువారిపల్లి నుంచి కేజీబీవీ విద్యాలయం వరకు, రూ.20లక్షలతో ఆదర్శకాలనీలో, రూ.15లక్షలతో విజయనగర్ కాలనీలో, అలాగే ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి పోలీసు స్టేషన్‌కు వెళ్లే రోడ్డు రూ.15లక్షలతో, కమ్మవారిపల్లి గ్రామంలో రూ.25లక్షలతో సీసీరోడ్లను వేయించారు.

దళితకాలనీల్లో రోడ్లకు నిధులు

రెండోవిడతగా ఎమ్మెల్యే ఉగ్ర దళిత కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.2.45కోట్లు మంజూరు చేయించారు. ఈ నిధులతో నేరేడుపల్లి గ్రామం నుంచి కిలోమీటరు దూరంలో ఉన్న ఎస్సీ కాలనీకి రూ.65లక్షలతో తారురోడ్డు వేయించారు. బుడ్డారెడ్డిపల్లి కాలనీకి రూ.35లక్షలతో తారురోడ్డు, పెదయిర్లపాడు ఎస్సీకాలనీకి రూ.45లక్షలతో సీసీరోడ్డు, లక్ష్మక్కపల్లిలో రూ.35లక్షలు, జంగాలపల్లి ఎస్సీకాలనీలో రూ.3లక్షలు, గుదేవారిపాలెం నుంచి రామాపురం ఎస్సీకాలనీకి రూ.35లక్షలతో సీసీరోడ్డు వేయించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికవడం, గెలిచిన వెంటనే నిధులు సమకూర్చి గ్రామాల్లో రోడ్లు వేయించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నేరేడుపల్లిలోని ఎస్సీకాలనీకి వేయించిన తారురోడ్డు






జన్మదిన శుభాకాంక్షలు
మా ఆత్మీయ శాసనసభ్యులు
డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారికి
ఇవే మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
మీ...
డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు
శాసనసభ్యులు, కనిగిరి
కోటపాటి జనార్ధనరావు
టీడీపీ రాష్ట్ర కార్యదర్శి


ప్రజా సేవకుడు 'ఉగ్రన్న'కు
జన్మదిన శుభాకాంక్షలు
అభివృద్ధే ధ్యేయంగా
నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం
పరితపిస్తున్న ప్రజా సేవకుడు,
జనహృదయనేత, మా ఆత్మీయ
శ్రేయోభిలాషి, కనిగిరి శాసనసభ్యులు
డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారికి
ఇవే మా జన్మదిన శుభాకాంక్షలు.
నిండునూరేళ్ళు సంపూర్ణ ఆయురారోగ్యాలతో
మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని
మనసారా భగవంతుని
ప్రార్థిస్తూ...
మీ...
డా॥ ముక్కు
ఉగ్రనరసింహారెడ్డి గారు
శాసనసభ్యులు, కనిగిరి
యారవ శ్రీనివాసులు
టీడీపీ నాయకులు


ఎమ్మెల్యే 'ఉగ్ర'కు
జన్మదిన శుభాకాంక్షలు
ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం నిరంతరం శ్రమిస్తున్న మా ప్రియతమ నాయకులు, నియోజకవర్గ జనహృదయాలలో గుర్తింపు పొందిన ఆత్మీయ శ్రేయోభిలాషి,
మా ప్రియతమ శాసనసభ్యులు డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారికి ఇవే మా జన్మదిన శుభాకాంక్షలు.
భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనసారా కోరుకుంటూ...
రాయవరపు మాల్యాద్రి చౌదరి & సన్స్
పుట్టంనాయుడుపల్లి
ఉంగుం కొండయ్య
మోపాడు ప్రాజెక్టు సూపర్ చైర్మన్, కంభాలదిన్నె
మోరబోయిన నరసింహారావు
మోపాడు ప్రాజెక్టు సూపర్ వైస్ చైర్మన్, మోపాడు
షేక్ ఖాజారహంతుల్లా
టీడీపీ పట్టణ అధ్యక్షులు
పామూరు
డీవీ మనోహర్
మాజీ సర్పంచ్
పామూరు
దరిశి రాము
ఏఎంసి మాజీ వైస్ చైర్మన్
పామూరు
సయ్యద్ అమీర్‌బాబు
టీడీపీ ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి, పామూరు
వైఎస్ ప్రసాద్‌రెడ్డి
టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి, మోపాడు
నీరుకట్టు హరిప్రసాద్
మాజీ వైస్ ఎంపీపీ
తూర్పుకట్టకిందపల్లి
షేక్ గౌస్‌బాషా
టీడీపీ పట్టణ ఫోర్‌మెన్ సభ్యులు, పామూరు
ఇర్రి కోటిరెడ్డి
టీడీపీ పట్టణ ఫోర్‌మెన్ సభ్యులు, పామూరు
పందిటి హరీష్
టీడీపీ పట్టణ ఫోర్‌మెన్ సభ్యులు, పామూరు
పాలపర్తి రమణయ్య
నీటి సంఘం అధ్యక్షులు
గోపాలపురం
బద్దిపూడి మార్కు
టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు
సట్టుమడుగు
దైండె తిరుపతయ్య
టీడీపీ నాయకులు
దూబగుంట
ముజినా మౌలాలి
టీడీపీ మైనార్టీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు, పామూరు
నాస్యం నాగేంద్రచారి
టీడీపీ బీసీ సంఘం నాయకులు, పామూరు
అడుసుమల్లి నరసింహులు
అచ్చమాంబ దేవస్థాన అధ్యక్షులు
కమ్మవారిపాలెం
గోళ్ల వీరబాబు
టీడీపీ నాయకులు
కంభాలదిన్నె
నల్లబోతుల వెంకటేశ్వర్లు
టీడీపీ గ్రామ అధ్యక్షులు
ఇనిమెర్ల
దాసరి మాలకొండయ్య
సర్పంచ్,
బోడపాడు
బత్తుల మస్తాన్‌రావు
టీడీపీ గ్రామ అధ్యక్షులు
రేగిచెట్లపల్లి
గడ్డం రామారావు
మాజీ వార్డు మెంబర్
పామూరు
దైండె రామాంజనేయులు
టీడీపీ వాణిజ్య విభాగం
పట్టణ కార్యదర్శి, పామూరు
అబ్బారెడ్డి వెంకటరాజు
టీడీపీ బూత్ కమిటి ఇన్‌చార్జి
గోపాలపురం
కమ్మ బాలకృష్ణ
టీడీపీ బూత్ కమిటి ఇన్‌చార్జి
రేణిమడుగు
మార్నేని రామకృష్ణ
ఐ టీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు
అయ్యవారిపల్లి
గోసుల శ్రీనివాసులు
టీడీపీ నాయకులు
బుక్కాపురం
డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు
శాసనసభ్యులు, కనిగిరి


జన్మదిన
శుభాకాంక్షలు
అభివృద్ధి పనుల్లో అలుపెరుగని శ్రామికుడు,
ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా
పేద, బడుగు, బలహీనవర్గాలకు
అండగా ఉంటున్న పేదల ఆశాజ్యోతి,
మా ప్రియతమ ఎమ్మెల్యే
డా॥ ముక్కు
ఉగ్రనరసింహారెడ్డి గారికి
జన్మదిన
శుభాకాంక్షలు...
షేక్ షర్మిల
PS గుంటుపల్లి
మూలె బుజ్జిరెడ్డి
తెలుగు రైతు అధ్యక్షులు
మూలవారిపల్లి,
పీసీపల్లి మండలం
రాగిపాటి హజరత్
మండల మైనార్టీ సెల్
అధ్యక్షులు, గుంటుపల్లి,
పీసీపల్లి మండలం
ఉండేల
సూర్యనారాయణరెడ్డి
గుంటుపల్లి,
పీసీపల్లి మండలం
ఉండేల
మాలకొండారెడ్డి
టీడీపీ నాయకులు
గుంటుపల్లి
బోగాల బ్రహ్మారెడ్డి
టీడీపీ నాయకులు
గుంటుపల్లి
డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు
శాసనసభ్యులు, కనిగిరి
వినుకొండ నాగూర్
టీడీపీ నాయకులు
గుంటుపల్లి
చల్లా వెంకటేశ్వర్లు
టీడీపీ నాయకులు
గుంటుపల్లి
శేషం సుధాకర్
టీడీపీ నాయకులు
గుంటుపల్లి


జన్మదిన శుభాకాంక్షలు
డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి - డా॥ కవిత దంపతులు
శాసనసభ్యులు, కనిగిరి
ఆయనే మా నమ్మకం... ఆయనే మాకు కొండంత అండ అంటూ కనిగిరి నియోజకవర్గ ప్రజల గుండె చప్పుళ్ళు ధ్వనిస్తుండగా
మీ కోసం నేనున్నానంటూ... క్షామపీడిత ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న
ప్రజానాయకుడు, కనిగిరి శాసనసభ్యులు డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు
ఏనుగంటి సోమయ్య
ఏనుగంటి వెంకట్రావు
ఏనుగంటి శ్రీను
పరిమి ఈశ్వరరావు
గుదే వెంకటేశ్వర్లు
వేముల భూమయ్య
మానికొండ నరసయ్య
గుదే నాగేశ్వరరావు
పీసీపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు


జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
శ్రీ పువ్వాడి వెంకటేశ్వర్లు గారు
టీడీపీ మండల అధ్యక్షులు, పామూరు
సంక్షేమ పథకాల అమలులో నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపి,
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న
కనిగిరి శాసనసభ్యులు
డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారికి
ఇవే మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
ఏలూరి వెంకటేశ్వర్లు
టీడీపీ ఒంగోలు పార్లమెంట్
తెలుగురైతు అధ్యక్షులు
పువ్వాడి వెంకటేశ్వర్లు
బిల్డర్, పామూరు
డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు
శాసనసభ్యులు, కనిగిరి
పువ్వాడి రామారావు
టీడీపీ నాయకులు
పువ్వాడి రామకృష్ణ
టీడీపీ నాయకులు


ఎమ్మెల్యే ఉగ్రకు
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ ఉప్పలపాటి హరిబాబు గారు
తెలుగు యువత మండల అధ్యక్షులు
8వ వార్డు మెంబర్, పామూరు
జనహృదయనేత, అభివృద్ధి ప్రధాత,
ప్రతిక్షణం ప్రజలకోసం పరితపించే మా ఆత్మీయ
స్నేహశీలి, కనిగిరి శాసనసభ్యులు
డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారికి
ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
అభినందనలతో...
డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు
శాసనసభ్యులు, కనిగిరి
కొండా నరశింహులు
విజయ స్టూడియో
పామూరు
దోరశీల కోటిరెడ్డి
మహాలక్ష్మీ ఎర్త్ మూవర్స్ & ట్రాన్స్‌పోర్ట్
పామూరు
పావలి తిరుపతయ్య
నీటి సంఘం చైర్మన్
డీజీపేట
బండ్ల వెంకటనారాయణ
281 బూత్ కమిటి ఇన్‌చార్జి
పామూరు







ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం


సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా 'మన ఊరు- మన ఎమ్మెల్యే కార్యక్రమం' నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తెలిపారు. స్థానిక 11వ వార్డులో శుక్రవారం ఆయన పర్యటించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఎస్టీలు నివసించే ప్రాంతంలో దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉన్న 33/11 కేవీ విద్యుత్ లైన్ వలన ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రజలు తెలిపారు. దాన్ని పూర్తిగా తొలగిస్తే ఇబ్బందులు తప్పుతాయన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే నారాయణరెడ్డి విద్యుత్‌శాఖ ఈఈ నాగేశ్వరరావుతో ఫోన్లో మాట్లాడారు. వెంటనే నిరుపయోగంగా ఉన్న ఆ లైన్‌ను పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. విద్యుత్ కనెక్షన్‌ను తొలగించాలని సూచించారు. దీంతో కాలనీ వాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, డీఈ లక్ష్మీనారాయణ, ఏఈ ఉమామహేశ్వరరావు, టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ మౌలాలి, కొప్పుల శ్రీనివాసులు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కందుల రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజాదర్బార్

స్థానిక జవహర్‌నగర్, కాలనీలోని శనివారం ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 10.00 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం మధ్యాహ్నం వరకు జరుగనుందని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

పోలీసులు ఆరోగ్యంపై శ్రద్ధవహించాలి

నిరంతరం ప్రజాశ్రేయస్సు కోసం విధుల్లో ఉండే పోలీసులు ఆరోగ్యంపై కూడా శ్రద్ధవహించాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచించారు. స్థానిక ఎస్‌డీపీవో కార్యాలయంలో శుక్రవారం డివిజన్‌స్థాయిలోని పోలీసు సిబ్బందికి ఒంగోలుకు చెందిన ఆస్టర్ రమేష్ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డీఎస్పీ డాక్టర్ యు.నాగ రాజు, సీఐ పి.సుబ్బారావు, ఎస్సైలు సైదుబాబు, రాజమోహన్‌రావు, అంకమ్మరావు, సిబ్బంది పాల్గొన్నారు.

టిప్పర్- ట్రాలీ వాహనం ఢీ

● ఒకరు మృతి, ఇరువురికి గాయాలు

పొదిలి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి) : టిప్పర్- ట్రాలీ వాహనం ఢీకొన్న ఘటనలో ఒకరు మృతిచెందగా, మరో ఇద్దరికి గాయాలయ్యాయి . ఈ ఘటన మండలంలోని అగ్రహారం వద్ద శుక్రవారం చోటుచేసుకొంది. వివరాల్లోకి ఒంగోలు నుంచి పొదిలి వైపు వస్తున్న ట్రాలీ వాహనం వాహనం వస్తోంది. పొదిలి వైపు నుండి ఒంగోలు వైపు టిప్పర్ వెళుతుండగా, అగ్రహారం సమీపంలోకి రాగానే రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ట్రాలీ వాహనంలో ప్రయాణిస్తున్న కాటూరివారిపాలెం గ్రామానికి చెందిన గంధం ప్రసాద్ (34) తీవ్రంగా గాయపడగా, కంచెర్ల సత్యం , పొలినేని మాల్యాద్రిలకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో ముగ్గురిని పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రసాద్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం ఒంగోలుకు పంపించారు. అక్కడి నుండి గుంటూరు తరలిస్తుండగా గంధం ప్రసాద్ మృతిచెందాడు. ప్రమాద సమాచారం తెలుసుకున్న పొదిలి ఎస్ఐ వేమన ఘటన స్థలం చేరుకొని ప్రమాదానికి గల కారణాలు పరిశీలించారు.

మృతుడి కుటుంబానికి కందుల పరామర్శ

రోడ్డు ప్రమాదంలో గంధం ప్రసాద్ మృతి చెందిన విషయం తెలుసుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హుటాహుటిన పొదిలి ప్రభుత్వ వైద్యశాల వద్దకు చేరుకొన్నారు. ప్రమాదం ఎలా జరిగింది తదతర విషయాలపై ఆరాతీశారు. ప్రసాద్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

హైటెన్షన్!

(5వపేజీ తరువాయి)

పోస్టులు పెట్టిన దానిపై మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో టీడీపీ నాయకుడు రామలింగం పెట్టిన కేసులో సినీ దర్శకుడు వర్మ ఒంగోలు రూరల్ సీఐ ఎదుట విచారణకు హాజరయ్యారు. అయితే అధికారులు గంటల తరబడి విచారణ చేసి పలు ప్రశ్నలు సంధించినా ఆశించిన విధంగా వారి నుంచి సమాధానాలు రాలేదని తెలుస్తోంది.

రిపోర్టులు మార్చారంటూ..

గుంటూరు జీజీహెచ్‌లో పరీక్షల సమయంలో అక్కడి సిబ్బంది వాస్తవ పరిస్థితిని చూసి రఘురామ వంటిపై గాయాలను రిపోర్టులో రాసినా నాటి పాలకుల ఒత్తిడితో అప్పటి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి ఆ రిపోర్టును మార్పు చేసినట్లు పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు. పోలీసు విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఆమె ఎస్పీ ఎదుట విచారణకు హాజరయ్యారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన భర్త కుమార్‌తో కలిసి ఎస్పీ కార్యాలయానికి వచ్చిన ఆమెను మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఎస్పీ విచారించారు. ప్రధానంగా ఆస్పత్రి సిబ్బంది ఇచ్చిన రిపోర్టును ఎందుకు మార్చారు? దాని వెనుక ఎవరి ఒత్తిడి ఉందన్న ఎస్పీ ప్రశ్నలకు అప్పుడు ఏమి జరిగిందో గుర్తు లేదంటూ ఆమె సమాధానం ఇచ్చినట్లు సమాచారం. విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇస్తే అజ్ఞాతంలోకి ఎందుకు వెళ్లారన్న ప్రశ్నకు మౌనంగా ఉన్నట్లు తెలుస్తోంది. పలు అంశాలను గట్టిగా ప్రశ్నించినా సరైన సమాచారం ఇవ్వలేదని తెలుస్తుండగా పలు సందర్భాలలో ఆమె ఒత్తిడికి కూడా లోనట్లు గుర్తించి కొంత విశ్రాంతి ఇస్తూ రాత్రి వరకు విచారణ చేశారు.

కోర్టు ఆదేశాలతో విచారణకు హాజరు

తనపై నమోదైన కేసులో సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ కూడా శుక్రవారం విచారణకు హాజరయ్యారు. గతేడాది నవంబరు 10న వర్మపై మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కాగా నవంబరు 19, 25 తేదీల్లో విచారణకు హాజరుకావాలని ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్‌బాబు ఆయనకు నోటీసులు ఇచ్చారు. వివిధ పరిణామాల అనంతరం కోర్టు ఆదేశంతో శుక్రవారం విచారణకు హాజరయ్యారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఒంగోలు రూరల్ పోలీస్‌స్టేషన్‌కు వర్మ చేరుకున్నారు. మార్గమధ్యంలో వెల్లంపల్లిలోని ఓ హోటల్ వద్ద వైసీపీ సీనియర్ నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఇతర పలువురు ముఖ్యనేతలు ఆర్జీవీతో భేటీ అయ్యారు. తామంతా మీకు అండగా ఉంటామని, అందుబాటులో ఉంటామని ఆ సందర్భంగా వారు ఆర్‌జీవీకి భరోసా ఇచ్చినట్లు సమాచారం.

రాత్రి వరకు కొనసాగిన విచారణ

వ్యక్తిగత సహాయకులు, అలాగే స్థానికంగా ఒక న్యాయవాదితో రూరల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న వర్మను సీఐ శ్రీకాంత్‌బాబు మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి వరకు పలుమార్లు వివిధ అంశాలపై విచారించారు. మద్దిపాడు కేసుతో పాటు వ్యూహం సినిమాకు ఫైబర్ నెట్ ద్వారా రూ.2కోట్లు చెల్లింపుపై మరో కేసు నమోదైంది. ఈ రెండు అంశాలను ప్రధానంగా సీఐ శ్రీకాంత్‌బాబు విచారణ సందర్భంగా వర్మను ప్రశ్నించినట్లు సమాచారం. మీ అంతట మీరే పోస్టింగ్‌లు పెట్టారా, లేక అప్పటి ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందా, ఫైబర్‌నెట్ నుంచి మీకు డబ్బులు ఎలా ఇచ్చారు? అనే వాటిపై ప్రధానంగా ప్రశ్నించగా తన అకౌంట్‌లో తానే పోస్టు పెట్టినట్లు అంగీకరించారు. సినిమా ప్రమోషన్‌లో భాగంగా అలా పెట్టానని చెప్పినట్లు సమాచారం. తన సినిమాను ఒక నెట్ వాళ్లు కొనుక్కుని డబ్బులు ఇచ్చారని చెప్పినట్లు తెలిసింది. వైసీపీ నేతలకు సంబంధం లేకపోతే విచారణకు హాజరయ్యేందుకు వస్తున్న మీకు ఎంతో దూరం నుంచి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ఇతర నేతలతో కలిసి స్వాగతం పలకడం, భేటీ కావడంపై కూడా ప్రశ్నించినట్లు సమాచారం.







విద్యార్థులు కష్టపడి ఉన్నతస్థాయికి చేరుకోవాలి

» ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

పీసీపల్లి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి చదివితేనే అనుకున్న లక్ష్యాలకు చేరువవుతారని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆగ్రామానికి చెందిన మైత్రీ కన్‌స్ట్రక్షన్స్ అధినేత చాగంరెడ్డి పెదమాలకొండారెడ్డి సహకారంతో మండలస్థాయిలో విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. 200 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ఏ రంగంలో విజయం సాధించాలన్నా విద్య ముఖ్యమన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ప్రతిభ చాటాలన్నారు. సభలు, సమావేశాలు జరిగినప్పుడు విద్యార్థులు చప్పట్లు కొట్టడమే కాకుండా తమ సమస్యలు పరిష్కారం కానప్పుడు ప్రశ్నించేతత్వాన్ని కూడా అలవర్చుకోవాలన్నారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు చాగంరెడ్డి పెదమాలకొండారెడ్డి ప్రోత్సాహక నగదును అందజేశారు.

కార్యక్రమంలో ఎంఈవోలు సంజీవి, శ్రీనివాసులు, రామిరెడ్డి, ఆల్లా మాలకొండారెడ్డి, మందాడి సురేష్‌రెడ్డి, చాగంరెడ్డి మాలకొండయ్య(మాజీ), గోగాడి రత్నయ్య, సర్పంచ్ పల్లా మల్లికార్జున, ప్రధానోపాధ్యాయురాలు అంజనీదేవి, ఎస్‌ఎంసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, శేషిరెడ్డి, మాలకొండయ్య, రాజా, సతీష్, పులి రవి, సుబ్రహ్మణ్యం, కోటిరెడ్డి, శేషిరెడ్డి, బంగారు తదితరులు పాల్గొన్నారు.



పీసీపల్లి: కేక్ కట్‌చేస్తున్న ఉగ్ర నరసింహారెడ్డి

ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు పుట్టినరోజు వేడుకలు

పీసీపల్లి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ముందస్తు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. మండలంలోని నేరేడుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మండలస్థాయి ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు, గ్రామస్థులు, ఉపాధ్యాయులు కేకును కట్ చేసి ఎమ్మెల్యే ఉగ్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందస్తు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు సంజీవి, ఆర్.శ్రీనివాసులు, ఆల్లా మాలకొండారెడ్డి, చాగంరెడ్డి మాలకొండయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ మల్లికార్జున, పెదమాలకొండారెడ్డి, మాజీ, శేషిరెడ్డి, హెచ్‌ఎం అంజనీదేవి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు గోగాడి రత్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

పామూరు: టీడీపీ కూటమి శ్రేణులు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ముందస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. సింగిల్ విండో చైర్మన్ బైరెడ్డి జయరామిరెడ్డి కేకు కట్ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, తుమ్మ కొండారెడ్డి, పాలపర్తి వెంకటేశ్వర్లు, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, వరికూటి హనుమంతరావు, ఉప్పగండ్ల సురేష్, చావా సుబ్బారావు, ఎం.రాహుల్ యాదవ్, వై.రాయుడు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కేవీ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

కనిగిరి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): హనుమంతునిపాడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించనున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి (ఎస్‌టీఆర్) ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో రక్తదాన శిబిరంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉదయం 9గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమాలకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

'తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు'

దర్శి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): దర్శి పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన మేరకు మంచినీటి కొళాయిలు ఏర్పాటుచేయాలని దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అధికారులకు సూచించారు దర్శి పట్టణంలోని 6వ వార్డులో శుక్రవారం కమిషనర వై.మహేశ్వరరావుతో కలిసి పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈసందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ మంచినీటి కొళాయిలు లేక ఇబ్బందులు పడుతున్నట్టు చెప్పారు. అందుకు స్పందించిన చైర్మన్ పిచ్చయ్య మాట్లాడుతూ కొళాయిల ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సీసీ రోడ్లు, సైడు కాల్వలు నిర్మించాలని ఆ ప్రాంత వాసులు కోరగా, వెంటనే ప్రతిపాదనలు తయారుచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



దర్శి పట్టణంలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కమిషనర్ మహేశ్వరరావు

తెగుళ్ల నివారణకు యాజమాన్య పద్ధతులు పాటించాలి

దర్శి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మిరపలో తెగుళ్ల నివారణకు యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు చేపట్టాలని దర్శి ఉద్యాన పరిశోధన కేంద్రం ప్రధానాధికారి డాక్టర్ ఎం.రవీంద్రబాబు సూచించారు. శుక్రవారం మండలంలోని పోతవరంలో మిరప తోటలను శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మిరప తోటల్లో తామర పరుగు ఉధృతంగా ఉందన్నారు. ఆకులు ఎర్రగా మారి ఎండి పోతున్నాయని చెప్పారు. తెగుళ్ళ నివారణకు అసితాంప్రీడ్ పురుగు మందును లీటరుకు 0.2 గ్రాముల చొప్పున పిచకారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి రవివెంకన్నబాబు, దళిత బహుజన రిపోర్స్‌పర్సన్ నాగమణి, సెంటర్ సిబ్బంది కోటేశ్వరరావు, కోటినాయక్ తదితరులు పాల్గొన్నారు.



మిరప తోటన పరిశీలిస్తున్న ఉద్యాన శాస్త్రవేత్తలు

పెండింగ్ బకాయిలు వసూలుచేయాలి

ముండ్లమూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలో పేరుకుపోయిన బకాయిలను స్పెషల్ డ్రైవ్‌తో వసూలు చేయాలని ట్రాన్స్‌కో ఏడీఈ బిక్షష్టారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సబ్‌స్టేషన్‌లో సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెలాఖరులోగా కనీసం 50 శాతం మేర వసూలు చేయాలన్నారు. వ్యవసాయానికి సంబంధించి తొమ్మిది గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నట్టు చెప్పారు. విద్యుత్‌పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. సమావేశంలో ఏఈ టి.చినఅంకబాబు, లైన్ ఇన్‌స్పెక్టర్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేను పరిశీలించిన తహసీల్దార్

తాళ్లూరు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని రామభద్రాపురం గ్రామంలో జరుగుతున్న రీసర్వేను తహసీల్దార్ ఇమ్మానియేల్ రాజు శుక్రవారం పరిశీలించారు. రీసర్వేలో భాగంగా మండలంలోని రామభద్రాపురంను మోడల్ గ్రామంగా గుర్తించి తప్పులు లేకుండా రీసర్వే నిర్వహిస్తున్నట్టు చెప్పారు. రైతుల వద్ద ఉన్న రికార్డులను పరిశీలించి హద్దులు సరిగా గుర్తిస్తున్నది, లేనిది తెలుసుకున్నారు. రీసర్వే సక్రమంగానే జరుగుతున్నదని ఈసందర్భంగా రైతులు తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ వై.శ్రీనివాసరావు, వీఆర్వో చంద్రశేఖర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సత్ప్రవర్తనతో ముందుకుసాగాలి

తాళ్లూరు, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): బాల్యదశ నుంచే విద్యార్థులు నైతిక విలువలు పాటిస్తూ చదువులు కొనసాగించాలని ఇన్‌చార్జ్ తహసీల్దార్ జె.ఇమ్మానియేల్‌రాజు అన్నారు. మండలంలోని లక్కవరం గ్రామంలో శుక్రవారం జరిగిన బంగారు బాల్యం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాల్య దశ నుండే పిల్లలు చెడుమార్గాలవైపు వెళ్లకుండా సత్ప్రవర్తనతో ముందుకుసాగాలన్నారు. చెడువైపు వెళితే జీవితాలు, కుటుంబాలు ఛిద్రమవుతాయన్నారు. బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నా రు.

విద్యార్థులకు ప్యాడ్లు అందజేత

కురిచేడు, ఫిబ్రవరి 7 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని పొట్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తర గతి చదువుతున్న 50 మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కురిచేడు ఆధ్వర్యంలో ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ పాఠ శాలలో చదివి నేడు దర్శిలో దంత వైద్యులుగా పనిచేస్తున్న డాక్టర్ మోహన్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పాఠ శాలకు ఆరు కుర్చీలు బహూకరించినట్లు క్లబ్ అధ్యక్షుడు వీవీ రమ ణారావు తెలిపారు. విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని జోన్ చైర్మన్ జేబీ రామారావు ఆకాంక్షిం చారు. కురిచేడులోని శ్రీ రాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో 40 మంది పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను లయన్స్ క్లబ్ సభ్యు లు అందజేశారు. కార్యక్రమంలో పెండ్యేల ప్రసాదరావు, గ్రంధిశిల అల్లూరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు

కురిచేడు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): కురిచేడులో వేంచేసి ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. స్వామి వారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం నగరోత్సవం జరిగింది. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మైలోజి పరబ్రహ్మాచారి, ఆలయ కమిటీ నిర్వాహకులు కనుమలకాలువ కొండలు, బంగారు వీరబ్రహ్మాచారి, క్రిష్టిపాటి రత్నాచారి, రామాంతపూర్ వీరబ్రహ్మాచారి, కోటిలింగాచారి, పీఏవీఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

విషాదంగా దంపతుల ఆత్మహత్య

ముండ్లమూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేములకు చెందిన వృద్ధ దంపతులు యాతం వెంకటేశ్వరరెడ్డి(75), యాతం నారాయణమ్మ సోమవారం ఎలుకల మందుతిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబసభ్యులు, బంధువులు దర్శిలోని ఓప్రైవేట్ ఆస్పత్రిలో వారిని చికిత్స నిమిత్తం చేర్పించారు. చికిత్సపొందుతూ యాతం నారాయణమ్మ బుధవారం రాత్రి, వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం ఉదయం మృతి చెందారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

12న రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు

సీఎస్‌పురం (పామూరు), ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): సీఎస్‌పురం మండలం అయ్యలూరివారిపల్లి గ్రామంలో శ్రీలక్ష్మీ గణపతి శిలా ప్రతిష్ఠ సందర్భంగా ఈనెల 12న రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ ముత్యాల వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. 10న ధ్వజస్తంభ ప్రతిష్ఠ, 11న గ్రామోత్సవం, 12న స్వామివారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. 12న రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

ప్రథమ బహుమతిగా రూ. 1,01,116, రెండో బహుమతిగా రూ.70,116, తృతీయ బహుమతిగా రూ.50,116, నాలుగో బహుమతిగా రూ.30,116, ఐదో బహుమతిగా రూ.20,116 అందజేయనున్నట్టు తెలిపారు. వివరాలకు 9008377111, 9019342999 నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

కార్పొరేషన్ల రుణాల దరఖాస్తులకు 12 వరకు గడువు పెంపు

దొనకొండ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): బీసీ కార్పొరేషన్ల రుణాల మంజూరుకు అర్హులైనవారు దరఖాస్తు చేసుకొనేందుకు ప్రభుత్వం ఈనెల 12వ తేది వరకు గడువు పొడిగించిందని ఎంపీడీవో శ్రీదేవి తెలిపారు. మండలంలోని ఈబీసీ, బీసీ-ఎ, బీసీ-బీ, బీసీ-డీ, బీసీ-ఈ, కాపు కులాలకు చెందిన వారందరూ రుణాల మంజూరు నిమిత్తం ఆన్‌లైన్‌లో ఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలి

దొనకొండ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నతస్థాయికి చేరుకోవాలని దొనకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.ధనుముని పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. వచ్చే వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులతో నూరుశాతం ఉత్తీర్ణత సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మాడిశెట్టి ప్రకాష్ నగదు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్య కీలకం

పామూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ఇంటర్మీడియట్ కీలకమని ప్రిన్సిపాల్ కె.రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్న భోజనంతో పాటు ఉచితంగా పుస్తకాలు అందజేస్తుందని చెప్పారు. వచ్చే నెలలో జరిగే పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కనిగిరి, పీసీపల్లి కళాశాలల ప్రిన్సిపాల్‌లు రమణారెడ్డి, విజయశంకర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ పీఎండీ రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో క్రీడాకారుడు శివారెడ్డికి సన్మానం


శివారెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఖోఖో క్రీడాకారుడు శివారెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి సన్మానించారు. జనవరి 13నుంచి 19 వరకు ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన వరల్డ్ కప్ ఖోఖో పోటీల్లో జాతీయ జట్టు తరుపున మండ్లమూరు మండలం ఈదర గ్రామానికి చెందిన పోతిరెడి శివారెడ్డి పాల్గొన్నారు. ఈ పోటీల్లో జాతీయ జట్టు విజేతగా నిలిచింది. ఎమ్మెల్యే, రాష్ట్ర ఖో-ఖో సంఘం చీఫ్ పాట్రన్ ముక్కు ఉగ్రనరసింహా రెడ్డిని శుక్రవారం కనిగిరిలోని ఆయన నివాసంలో శివారెడ్డి కలిశారు.

ఈసందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ప్రపంచకప్ పోటీల్లో జిల్లా వాసి రాణించడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో జిల్లానుంచి మంచి క్రీడాకారులను తయారుచేసేలా శివారెడ్డి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఖో-ఖో సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.సీతారామరెడ్డి, అధ్యక్షుడు ప్రసాద్, బి.కాశీవిశ్వనాధ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరులో..

ముండ్లమూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఖోఖో క్రీడాకారుడు పోతిరెడ్డి శివారెడ్డిని స్థానిక కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. గతనెల 13 నుంచి 20 వరకు ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఖోఖో పోటీల్లో శివారెడ్డి పాల్గొని ప్రపంచ కప్ సాధించటంలో కీలక పాత్ర వహించారు. శివారెడ్డిది మండలంలోని ఈదర గ్రామం కావటంతో ఆయనను కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి ఆవుల సునీత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మేకల సీతారామిరెడ్డిని కూడా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు వై.పద్మజ, డీఎల్ చంద్రకళ, వై.పుణ్యవతి, ఎం. కృష్ణకుమారి, ఝాన్సీ, కృప, కె.సార, మోడల్ స్కూల్ పీఈటీ రాముడు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్ బహూకరణ

సీఎస్‌పురం(పామూరు), ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శీలంవారిపల్లిలోని కదిరి వెంకట నరసయ్య, లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌బాషా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా రూ.20వేలు విలువకలిగిన మైక్, సౌండ్ బాక్స్‌ను శుక్రవారం టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్యతో కలిసి బహూకరించారు. ఈ సందర్భంగా వెంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమన్నారు.

కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఎం.మస్తానయ్య, టీడీపీ క్లస్టర్ కోఆర్డినేటర్ ఎన్‌సీ మాలకొండయ్య, మోహన్‌రెడ్డి, బత్తుల వెంకటాద్రి, ఏ.రామకృష్ణంరాజు, వెంకటకొండయ్య, రుసుం అహ్మద్ బాషా, గురవయ్య, ప్రేమరాజు, ఖాజావలి, ఖలీల్, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కురిచేడు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కురిచేడు మండలంలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు ఏఈ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించం

● ఎస్పీ తుషార్ డూడీ

బాపట్ల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని ఎస్పీ తుషార్ డూడీ పోలీసు అధికారులను హెచ్చరించారు. స్థానిక పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశపు హాలులో డీపీవోలో విధులు నిర్వహించే పోలీసు అధికారులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కింది స్థాయి సిబ్బంది పని తీరు మరింత మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. నూతన సాంకేతిక విధానాన్ని అందిపుచ్చుకుంటూ గస్తీ విధులు మరింత పటిష్ఠం చేయవల్సిన అవసరం ఉందన్నారు. కేసులలో దర్యాప్తు వేగవంతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దర్యాప్తు అధికారి ఫోక్సో, మహిళా సంబంధిత కేసులలో 60 రోజులలోపు దర్యాప్తు పూర్తి చేసి సంబంధిత కోర్టులలో అభియోగపత్రం దాఖలు చేయాలన్నారు. కేసుల పురోగతికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సీసీటీఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. కేసుల దర్యాప్తులో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిని ఉపేక్షించబోమన్నారు. గతంలో గంజాయి సంబంధిత కేసులలో పట్టుబడిన వారిపై నిఘా ఉండాలన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వటం జరుగుతుందని, వారి వినతులకు సంబంధించిన దస్త్రాలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని డీపీవో అధికారులను ఆదేశించారు. పోలీసులు, డీపీవో అధికారులు విధి నిర్వహణలో అలసత్వం వ్యవహరిస్తే ఉపేక్షించబోమని ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్, ఏవో శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ విజయసారథి, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ బాలమురళీకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌లు నారాయణ, విక్టర్, స్పందన సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్ జయకుమార్, ఆర్ఐలు మౌలుద్దీన్, శ్రీకాంత్, ఎసెక్షన్ సూపరింటెండెంట్ కరీముల్లా కాలేషావలి పాల్గొన్నారు.



సమావేశంలో పోలీసు అధికారులకు సూచనలు చేస్తున్న ఎస్పీ తుషార్ డూడీ

ఆధార్ నో మోదు



● పుట్టిన తేదీ సర్టిఫికెట్ లేక ఆగిన ప్రక్రియ
● ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసినా సా..గుతున్న వైనం
● ప్రైవేటు ఆస్పత్రుల్లో ప్రసవాలు.. ధ్రువీకరణపత్రాలు లేక జాప్యం
• నమోదు కాని పిల్లలు 80 వేల మంది

ఆధార్.. అందరికీ అవసరం. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ఆధార్ తప్పనిసరి. అది లేకపోతే ఏ పని జరగలేదు. ప్రభుత్వ పథకాల లబ్ధి జరగాలన్నా.. పాఠశాలల్లో చేరలన్నా.. ప్రయాణాల్లో రిజర్వేషన్ సమయాల్లో ఆధార అవసరం ఉంది. అయితే గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో 80 వేల మంది చిన్నారులకు ఆధార్ నమోదు కాలేదు. తల్లిదండ్రుల్లో అవగాహన లేమి.. మొదట్లో నిర్లక్ష్యం.. ఆ తర్వాత జనన ధ్రువీకరణపత్రాలు పొందలేక పిల్లలకు ఆధార్ నమోదు కాలేదు. ఇక ప్రభుత్వ పరంగా ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసిన గుర్తించిన చిన్నారులకు తప్పనిసరిగా నమోదు చేయించాలని సూచించినా జాప్యం జరుగుతోంది. గత ఏడాది డిసెంబరు 31కు గుర్తించిన ఆరేళ్లలోపు చిన్నారులకు ఆధార్ నమోదు పూర్తి చేయాల్సి ఉన్నా.. ప్రక్రియ ఇంకా కొనసా...గుతూనే ఉంది.



గుంటూరు సిటీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఎంతో ముఖ్యం.. అవసరమైన ఆధార్ గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో 80 వేల మంది పిల్లలకు లేదు. వీరిలో ఎక్కువ మంది 0-6 సంవత్సరాల వయస్సు కలిగిన వారే ఉన్నారు. వీరు అంగన్‌వాడీ కేంద్రాల్లో చేరాలన్నా ఆధార్ తప్పనిసరి అవడంతో వారు అడ్మిషన్లు పొందలేకపోతున్నారు. ఆధార్ లేని పిల్లలకు ప్రభుత్వ పథకాలు అందవని అధికారులు చెబుతున్నారు. అయితే తల్లిదండ్రుల అవగాహన లేమి.. నిర్లక్ష్యం కారణంగా పిల్లలకు ఆధార్ నమోదు కాలేదు. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం పిల్లల ఆధార్ నమోదు ప్రక్రియను సులభతరం చేసింది. అయినా గత ఏడాది డిసెంబరు 31 నాటికే పూర్తి కావాల్సిన ప్రక్రియ ఇంకా కొనసా...గుతూనే ఉంది. బిడ్డ పుట్టిన వెంటనే ఆధార్ నమోదుకు అవకాశం ఉంటుంది. బిడ్డ పుట్టిన తేదీ సర్టిఫికెట్ తీసుకుంటే తల్లి వేలిముద్రతో ఆధార్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అయినా గుంటూరు జిల్లాలో 23,774 మంది, పల్నాడు జిల్లాలో 39,755 మంది, బాపట్ల జిల్లాలో 16,552 మంది పిల్లలకు ఇప్పటి వరకు ఆధార్ రాలేదు. వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించిన ప్రసవాల నివేదిక ఆధారంగా ఆధార్ లేని పిల్లల సంఖ్యను గుర్తించారు. ఎక్కువ మంది 0-6 సంవత్సరాల వయస్సు కలిగిన వారే ఉండటం వల్ల చివరకు అంగన్‌వాడీ పాఠశాలలో కూడా చేర్పుకోని పరిస్థితి నెలకొంది.

పుట్టిన తేదీ సర్టిఫికెట్ అంటే తెలియదు..

ఆధార్‌లేని పిల్లల తల్లిదండ్రులకు అసలు పుట్టిన తేదీ సర్టిఫికెట్ అంటే ఏమిటో తెలియదని తెలుస్తోంది. దానివల్ల వారు ఇంతవరకు తమ బిడ్డలకు ఆ సర్టిఫికెట్ తీసుకోలేదని చెబుతున్నారు. వాస్తవానికి అన్ని ప్రసవాలు ఆస్పత్రిలోనే జరుగుతున్నా తల్లిదండ్రుల అవగాహన లేమి వల్ల అప్పట్లో పుట్టిన తేదీ సర్టిఫికెట్ తీసుకోకపోవడం శాపంగా మారింది. ఇప్పుడు అదే సర్టిఫికెట్ కోసం వెళ్తుంటే నానా ఇబ్బందులు ఎదురౌతున్నాయి. బిడ్డకు ఆధార్ రావాలంటే పుట్టిన తేదీ సర్టిఫికెట్ దరఖాస్తుకు జత పర్చాల్సి ఉంటుంది. మొన్నటి దాకా పుట్టిన తేదీ సర్టిఫికెట్ మంజూరు చేసే విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. గడువు దాటిన సర్టిఫికెట్లు తహసీల్దార్ మంజూరు చెయ్యాల్సి రావడంతో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ప్రత్యేక ఆధార్ కేంద్రాలు..

ఆధార్ లేకపోతే పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటారని భావించిన కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఆరేళ్ల వయస్సు కలిగి ఇంకా ఆధార్ పొందని వారి కోసం ప్రత్యేక కేంద్రాలను తెరిచింది. గుంటూరు నగరంలో సుమారు 64 ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలో ఎంపిక చేసిన సచివాలయాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఇప్పుడు వైద్యులు చాలు..

ప్రభుత్వం 0-6 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లల ఆధార్ నమోదు ప్రక్రియలో కొన్ని మార్పులు చేసింది. తహసీల్దారు చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా ప్రసవం జరిగిన చోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఇచ్చే సర్టిఫికెట్ ఆధారంగా ఆధార్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. వాటిని కూడా పరిగణనలోకి తీసుకునే విధంగా నిబంధనలు సడలించారు. అయితే చాలామంది ప్రైవేటు వైద్యశాలల్లో ప్రసవమయ్యారు. ప్రస్తుతం అటువంటి జనాలకు పుట్టిన తేదీ సర్టిఫికెట్ జారీ చేసే విషయంలోనే సమస్యలు ఉన్నట్లు తెలుస్తోంది.

మహిళా పోలీసులదే బాధ్యత..

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఆధార్‌లేని 80 వేల మంది పిల్లల డేటా సచివాలయాల్లోని మహిళా పోలీసులకు ఇచ్చాం. వారు ఆ డేటా ఆధారంగా తల్లిదండ్రుల వద్దకు వెళ్లి పుట్టిన తేదీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకునేలా చర్యలు చేపడతారు. ప్రతి మండలంలో నాలుగైదు సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలను ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశాం. తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు ఆధార్ ఉందో, లేదో చూసుకుని లేకపోతే వెంటనే దరఖాస్తు చేసుకోవాలి. - చొప్పర కృష్ణ, జడ్పీ డిప్యూటీ సీఈవో, జిల్లా సచివాలయాల అధికారి



టీడీఆర్ అవినీతి.. రూ.10 కోట్లు

● రాష్ట్ర ప్రభుత్వానికి విజిలెన్స్ నివేదిక
● అక్రమాల్లో 10 మంది టౌన్‌ప్లానింగ్ అధికారుల పాత్ర
● డోర్ నెంబర్లు మార్చి అధిక విలువతో బాండ్లు జారీ
● గుంటూరు, మంగళగిరి, చిలకలూరిపేట, చీరాలలో అక్రమాల గుర్తింపు
● వైసీపీ హయాంలో నేతల మాటలకు పెద్దపీట వేసి ఖజానాకు గండి

(గుంటూరు సిటీ, ఆంధ్రజ్యోతి)

రోడ్ల విస్తరణ జరగలేదు.. కానీ ఇల్లు, స్థలాలు కోల్పోయిన వారికి జారీచేసే టీడీఆర్ బాండ్స్ వ్యవహారంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో భారీ అవినీతి, అక్రమాలు జరిగాయి. నగర పాలక సంస్థ, పురపాలక సంఘాల్లో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా గత వైసీపీ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించిన నేతల మాటలకు పెద్దపీట వేసిన అధికారులు ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొట్టారు. ఈ విషయాన్ని విజిలెన్స్ నిర్ధారించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. మూడు జిల్లాల పరిధిలో రెండు మున్సిపల్ కార్పొరేషన్లు, 10 మున్సిపాలిటీల్లో రూ.10 కోట్ల వరకు అక్రమాలు జరిగినట్లు తేల్చింది. గడచిన ఐదేళ్ల కాలంలో కొందరు టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనలకు పూర్తిగా నీళ్లొదిలి ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొట్టినట్లు తేల్చారు. రోడ్డు అభివృద్ధి ప్రణాళిక (ఆర్‌డీపీ) లేకుండానే టీడీఆర్ బాండ్లు జారీ చేసినట్లు విచారణలో తేలింది. ఈ వ్యవహారంలో 10 మంది టౌన్‌ప్లానింగ్ అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. వారికి ఇప్పటికే విజిలెన్స్ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే గడువు ముగిసినా ఆ అధికారులు విచారణకు హాజరు కాలేదని సమాచారం.

ఒక్కోచోట ఒక్కోలా..

గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్లతో పాటు, 10 మున్సిపాలిటీలలో మొత్తం 750 టీడీఆర్ బాండ్లు జారీ అయ్యాయి. వాటిని జారీ చేసేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఒక్కో చోట ఒక్కో విధానాన్ని అమలు చేశారు. 2020 అక్టోబరు 1న టీడీఆర్ బాండ్లు జారీ సమయంలో రోడ్డు అభివృద్ధి ప్రణాళికను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వం జీవో జారీ చేసింది. గుంటూరు, చీరాల, చిలకలూరిపేటల్లో ఈ జీవోను పూర్తిగా పక్కన పెట్టి బాండ్లు జారీచేశారు. మార్కెట్ విలువ తక్కువగా ఉన్న చోట ఎక్కువగా ఉన్నట్లు చూపించి ప్రైవేటు వ్యక్తులకు లబ్ధి చేకూర్చేందుకు అధికారులు లోపాయికారి ఒప్పందం చేసుకుని అక్రమాలకు పాల్పడ్డారు. అసలు రోడ్డు అభివృద్ధి ప్రణాళిక లేని చోట బాండ్లు జారీ వల్ల ప్రజాధనం దుర్వినియోగమైందని విజిలెన్స్ అధికారులు గుర్తించారు. గుంటూరు, మంగళగిరి, చిలకలూరిపేట, చీరాలలో చాలా చోట్ల రోడ్డు అభివృద్ధి ప్రణాళికలు ఇంతవరకు రూపొందించలేదు. అయినా ఆయా మున్సిపాలిటీల్లో ఇష్టం వచ్చినట్లు టీడీఆర్ బాండ్లు ఇచ్చేశారు. ఇబ్బడిముబ్బడిగా బాండ్లు జారీ వల్ల రూ.10 కోట్ల వరకు ప్రజాధనం దుర్వినియోగమైనట్లు తేలింది.



చీరాల మున్సిపల్ కార్యాలయం

రూ.9 వేలకు రూ.20 వేలు

గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని పందుల కాలనీలో డోర్ నెంబర్లు తప్పుగా వేసి టీడీఆర్ బాండ్లు జారీ చేశారు. ఇక్కడ మార్కెట్ విలువ గజం రూ.9 వేలు ఉంది. ఆ మేరకు టీడీఆర్ బాండ్‌ను జారీ చేయాల్సి ఉండగా, కిలోమీటరు ముందుకు వచ్చి స్థలం విలువ గజం రూ.20 వేలు ఉన్నట్లు చూపించి బాండ్‌ను జారీ చేశారు. 5400 చదరపు గజాల స్థలానికి బాండ్లు జారీ అయ్యాయి. దానివల్ల ఇక్కడ ఒక్క చోట రూ.5.85 కోట్లు వరకు ఖజానాకు నష్టం జరిగిందని విజిలెన్స్ అధికారులు గుర్తించారు.

పశువులకు నైట్రేట్ ముప్పు

● ప్రమాదంలో మూగజీవాల ప్రాణాలు
● తాగే నీటి ద్వారా దేహంలోకి మూలకం
● పొన్నూరు, తెనాలిలో హానికర స్థాయిలో నిల్వలు
● ఆవులు, గేదెల్లో కిడ్నీ ఫెయిల్యూర్, సంతాన లేమి కేసులు
● అన్ని మండలాల్లో నీటి నమూనాలు సేకరిస్తున్న పశుసంవర్ధక శాఖ



గుంటూరు సిటీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): కిడ్నీలు విఫలమై జబ్బు పడుతున్న మూగజీవాలు.. ఆవులు, గేదెల్లో సంతానలేమి.. ఇలా పశుసంపద ప్రమాదంలో పడుతోంది. తాగే నీటి ద్వారా పశువుల దేహంలోకి ప్రవేశిస్తున్న నైట్రేట్ మూగజీవాల ప్రాణం మీదకు తెస్తుంది. పొన్నూరు, తెనాలి నియోజకవర్గాల్లో గేదెలు, ఆవులు తాగుతున్న నీటిలో హానికర స్థాయిలో నైట్రేట్ నిల్వలు ఉన్నట్లు తేలింది. ఈ ప్రభావంతో పశువుల్లో కిడ్నీ ఫెయిల్యూర్ కేసులు పెరగడం, సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గడం, చివరకు ప్రాణాలు సైతం పోయే పరిస్థితి పొంచి ఉన్నట్లు పశుసంవర్ధకశాఖ గుర్తించింది. పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామానికి చెందిన పశువులు సరిగా మేత మేయకపోవడం, నీరు తాగకపోవటం వంటి లక్షణాలతో వస్తూ ఉండటం పశుసంవర్ధక శాఖ ఏడీఏ డాక్టర్ కేశవరావు గమనించారు. అనుమానం వచ్చి అక్కడున్న పశువులకు కిడ్నీ పరీక్షలు చేయించగా ఇబ్బందికరమైన ఫలితాలు వచ్చాయి. వెంటనే అప్రమత్తమైన ఏడీఏ గ్రామంలో పశువులు తాగుతున్న నీటిని సేకరించి పరీక్షల నిమిత్తం పంపగా మోతాదుకు మించిన స్థాయిలో నైట్రేట్ ఉన్నట్లు తేలింది. పొన్నూరు మండలం నిడుబ్రోలు, మాచవరం, తెనాలి మండలం అంగలకుదురు, ఖాజీపేట, పినపాడు తదితర గ్రామాల్లో పశువులు పదేపదే తిరగ కడుతుండటంతో అనుమానం వచ్చిన అధికారులు అక్కడ నీటిని కూడా సేకరించి విజయవాడలోని వెటర్నరీ బయోలాజికల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కు పరీక్షల నిమిత్తం పంపారు. అక్కడ జరిపిన పరీక్షల్లో ఆయా ప్రాంతాల్లోని నీటిలో నైట్రేట్ నిల్వల శాతం 245 పీపీఎం

(మిగతా 6వ పేజీలో

స్పందన ఉండేనా?

● 12 మద్యం షాపులకు 57 దరఖాస్తులు
● 150 వరకు వస్తాయని ఎక్సైజ్ శాఖ అంచనా
● నేటితో ముగుస్తున్న గడువు.. పదిన లాటరీ ప్రక్రియ

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

జిల్లాలో గీత కార్మిక కులాలకు పదిశాతం మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియలో భాగంగా 12 షాపులను ఎక్సైజ్ విభాగం కేటాయించిన సంగతి తెలిసిందే. వీటికి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జనవరి 28 నుంచే మొదలైన సంగతి విదితమే. తొలుత గడువును ఫిబ్రవరి 5గా ప్రకటించిన ప్రభుత్వం పలు కారణాలతో దానిని ఈ నెల 8 వరకు పొడిగించింది. శనివారంతో అది ముగయనుంది. జిల్లాలో కేటాయించిన 12 షాపులకు 300 వరకు దరఖాస్తులు వచ్చేలా చూడాలనేది అధికారులు లక్ష్యంగా ఇచ్చినట్లు సమాచారం. కానీ ఆశించిన స్థాయిలో ఆశావహుల నుంచి స్పందన కనబడకపోవడంతో 150 వరకు దరఖాస్తులు వస్తాయని ఎక్సైజ్‌శాఖ ఆశలు పెట్టుకుంది. కానీ శుక్రవారం సాయంత్రం వరకు జిల్లా వ్యాప్తంగా 57 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. తుది గడువు శనివారం కావడం, ఇది రెండో శనివారం కావడంతో చివరి రోజు ఆఫ్‌లైన్ దరఖాస్తుల మీదనే అధికారులు ఆశలు పెట్టుకున్నారు

సిండికేట్ రాజకీయం కూడా కారణమే..

గీత కార్మిక కులాలకు కేటాయించిన మద్యం షాపుల విషయంలో తెరవెనక సిండికేట్ రాజకీయం పెద్దఎత్తున నడుస్తున్నట్లు సమాచారం. ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాకపోవడం వెనక ఇది కూడా ప్రధాన కారణంగా ఉంది. వేమూరు మండల పరిధిలోని రెండు షాపులకు శుక్రవారం వరకు ఒక్కొక్క దరఖాస్తు రావడం, రేపల్లె పట్టణ పరిధిలోని షాపుకు 3, రూరల్ దుకాణానికి 2 దరఖాస్తులు మాత్రమే రావడం వెనక రాజకీయ అవగాహనలే కీలక పాత్ర పోషించాయని సమాచారం. కారంచేడు మండల పరిధిలోని షాపునకు రెండు దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. శనివారంతో గడువు ముగుస్తుండడంతో మొత్తం దరఖాస్తుల సంఖ్యపై స్పష్టత వచ్చాకనే సిండికేట్ వ్యవహారాలు తేటతెల్లం కానున్నాయి.

ఇళ్లు 1000.. దరఖాస్తులు 510

● పీఎంఏవై-యూ లబ్ధిదారుల జాబితా సిద్ధం
● ఆమోదం కోసం ఉన్నతాధికారుల వద్దకు డీపీఆర్‌లు
● గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో జిల్లాలో స్పందన కరువు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

పట్టణ ప్రాంతాల్లోని పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-అర్బన్(పీఎంఏవై--యూ) 2.0 పథకానికి జిల్లాలో స్పందన కొరవడింది. కేంద్రం ఇచ్చే నిధులకు తోడు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఇళ్ల నిర్మాణం కానున్నా అరకొరగానే దరఖాస్తులు అందాయి. కేంద్రం వాటా లక్షన్నర, రాష్ట్రం రూ.లక్ష భరిస్తున్నా పట్టణ ప్రాంతాల్లోని సొంత స్థలం ఉన్న పేదలు పెద్దగా ముందుకు రాలేదు. తొలి విడతలో వెయ్యి ఇళ్లను ఏఎంఏవై కింద నిర్మించాలని లక్ష్యం పెట్టుకోగా జిల్లా వ్యాప్తంగా 510 మంది దరఖాస్తులను అర్హమైనవిగా అధికారులు గుర్తించారు. వాటి డీపీఆర్‌లను శుక్రవారమే రాష్ట్రస్థాయిలోని ఉన్నతాధికారులకు జిల్లా గృహనిర్మాణశాఖ నివేదించింది. సోమవారం వీటికి ఆమోదం లభించనుంది. ఆ తర్వాత ఇంటి నిర్మాణాలను ప్రారంభించేలా యంత్రాంగం అడుగులేస్తోంది. బాపట్ల మున్సిపాలిటీ పరిధిలో 300 ఇళ్లకు 76, రేపల్లెలో 270 ఇళ్లకు 82, చీరాలలో 290 ఇళ్లకు 187, అద్దంకిలో 140 ఇళ్లకు 165 మందితో జాబితాను యంత్రాంగం సిద్ధం చేసింది. ప్రజల నుంచి ఆశించిన మేర స్పందన లేకపోవడంపై అధికారులు విస్తుపోతున్నారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీ పేరిట ఇళ్లను నిర్మిస్తామని చెప్పి లబ్ధిదారులను అష్టకష్టాలకు గురిచేసిన సంగతి తెలిసిందే. ఇస్తానన్నా సబ్సిడీ సొమ్ములను సకాలంలో ఇవ్వకుండా పేదల మెడమీద కత్తి పెట్టిన చందాన వారితో ఇళ్ల నిర్మాణాలపై ఒత్తిడి తెచ్చింది. ఆ చేదు జ్ఞాపకాలు ఇంకా లబ్ధిదారులను వెంటాడుతున్నాయి. పైగా ప్రస్తుతం సబ్సిడీ కింద ఇచ్చే రెండున్నర లక్షలు ఇంటి నిర్మాణంలో సరిపోవన్న ఉద్దేశంతో అర్హత ఉన్నప్పటికీ పట్టణ పేదలు దరఖాస్తు చేసుకునేందుకు ముందుకు రాలేదని తెలుస్తోంది.

గత ప్రభుత్వంలో స్థలాలు పొందిన వారు...

జగనన్న లే అవుట్లలో స్థలాలు పొంది ఇంటి నిర్మాణం చేపట్టని పేదలూ జిల్లాలో గణనీయ సంఖ్యలోనే ఉన్నారు. వారు కూడా ఈ పథకం కింద ఇళ్లు కట్టుకోవడానికి అర్హులేనని ప్రభుత్వం మార్గదర్శకాలలో పేర్కొంది. పీఎంఏవై-యూ కింద మరింత మందికి లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో వివిధ కేటగిరీల కింద పట్టణ పేదలకు మేలు చేసేలా మార్గదర్శకాలు విడుదల చేసింది. బెనిఫిషియరీ లెడ్ కన్‌స్ట్రక్షన్(బీఎల్‌సీ)కింద భూమిలేని పేదలకు అనువైన ప్రాంతంలో స్థలం పట్టా ఇచ్చి ఇళ్లు కట్టించడం కూడా ఈ పథకంలో భాగంగానే ఉంది. దీనితో పాటు పబ్లిక్, ప్రైవేట్ ఏజెన్సీలు నిర్మించిన ఇళ్లు కొనుగోలు చేసి ఈడబ్ల్యూఎస్ వర్గానికి చెందిన లబ్ధిదారులకు ఆర్థికంగా తోడ్పాటు ఇచ్చి వారికి సొంతింటి కల సాకారం చేయాలని ప్రభుత్వం సంకల్పించింది.



జగన్‌కు 30 ఏళ్ల జైలుశిక్ష ఖాయం

● జగన్ 2.0 వద్దని ప్రజలు ఎదురు దండాలు ● విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్

అద్దంకి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): జగన్ చేసిన ఆర్థిక నేరాలకు 30 ఏళ్ల జైలు శిక్ష ఖాయం అని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. చిలకలూరిపేటలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం అద్దంకి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన బాధితులకు ఆయన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగన్ 1.0కే ప్రజలు బెంబేలెత్తి 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. జగన్ 2.0 ఎంత దారుణంగా ఉంటుందోనని ప్రజలు ఆయనకు ఎదురు దండాలు పెడుతున్నారన్నారు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లతో యుద్ధం చేయాలి కాని, పిరికివాడిలా అసెంబ్లీలో మైకు ఇవ్వరని, సమయం కేటాయించరని, ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని కుంటి సాకులు చెబుతూ జగన్ తప్పించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 30 ఏళ్ల అధికారం అంటూ కలలు కనడం మానాలని హితవు పలికారు. మరో పక్క రక్త సంబంధీకులు, ఆత్మ బంధువులే జగన్ క్యారెక్టర్, క్యాబులిటీని వేలెత్తి చూపుతున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, అడ్డంకులు సృష్టించినా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.



గొట్టిపాటి రవికుమార్



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

56 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

అద్దంకి,ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చిలకలూరిపేటలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం అద్దంకి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 49 మందికి వైద్యఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన 57,47,975 రూపాయల చెక్కులను అంద జేశారు. ఏడుగురికి అత్యవసర వైద్య చికిత్సల నిమిత్తం 19,66,862 రూపాయల విలువైన ఎల్‌వోసీ లు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ఐసీయూలో పెట్టిన ఆరోగ్యశ్రీ కి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఊపిరి పోసిందన్నారు.



డీవార్మింగ్ డే పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విద్య, వైద్యాధికారులు

డీ వార్మింగ్‌డే పోస్టర్ ఆవిష్కరణ

పంగులూరు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి):ఈ నెల 10న డీ వార్మింగ్ డే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో సుమంత్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం డీ వార్మింగ్ డే పోస్టర్‌ను విద్య, వైద్యాధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీలు, పాఠశాలల్లో చదివే పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం అల్‌బెండజోల్ మాత్రలు విధిగా మింగించాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి జి.వీరాంజనేయులు, హెల్త్ ఎడ్యుకేటర్ అనూరాధ, సూపర్‌వైజర్ హరిబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మురుగుకాల్వల పరిశీలన

ఇంకొల్లు,ఫిబ్రవరి 7,(ఆంధ్రజ్యోతి): ఇంకొల్లులో ప్రధాన మురుగుకాల్వలను పర్చూరు డివిజన్ గ్రామీణ నీటిసరఫరా శాఖ డీఈ సతీష్‌చంద్ర శుక్రవారం పరిశీలించారు. మురుగుకాల్వలు పూర్తిగా పూడికతో నిండిపోవడంతో వాటిని పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై ఏఈ జ్యోతికి సూచనలు చేశారు. గంగవరంరోడ్డు నుంచి వడ్డెరకాలనీ వరకు ఉన్న మురుగుకాల్వను, నాగులచెరువుకు ఉత్తరపు వైపు కాల్వను పరిశీలించారు. వీటిని బాగు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని జ్యోతిని ఆదేశించారు. కడవకుదురురోడ్డు సమీపంలో కూలిపోయిన కల్వర్టును తొలగించి నూతన కల్వర్టును నిర్మించేందుకు కొలతలు తీశారు.సుమారు రూ.9లక్షల అంచనాలతో నిర్మాణపు పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు డీఈ సతీష్‌చంద్ర తెలిపారు. ఆయన వెంట ఏఈ జ్యోతిపాటు పంచాయతీ సెక్రటరీ అడ్డగడ్డ వెంకటేశ్వర్లు ఉన్నారు.

ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలి

కారంచేడు(పర్చూరు), ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి) : వరి పంటను సాగుచేసుకొని ఈక్రాప్‌లో నమోదు చేసుకున్న రైతుల వద్ద ఉన్న ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కారంచేడు వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని ఒక్క కారంచేడులోనే ఆరువేల ఎకరాలు ఈక్రాఫ్ ద్వారా రైతులు నమోదు చేసుకున్నారన్నారు. ప్రస్తుతం 1800 క్వింటాళ్లను మాత్రమే కొనుగోలు చేశారని, దళారుల చేతిలో వరి రైతులు మోసపోకుండా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు.

ఆటో ఎక్కబోతూ జారిపడి వృద్ధుడి మృతి

బల్లికురవ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొప్పరపాలెం గ్రామంలో శుక్రవారం ఆటో ఎక్కబోతూ జారిపడి కోవూరు సుబ్బారావు(60) మృతి చెందాడు. అందిన సమాచారం మేరకు కొప్పరపాలెం గ్రామానికి చెందిన కోవూరు సుబ్బారావు తన భార్యతో కలసి నరసరావుపేట వైద్యశాలకు వెళ్లేందుకు గ్రామ సెంటర్‌లో ఆటో ఎక్కబోతుండగా ఆటో కదలటంతో జారిపడి తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రుడిని గుంటుపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మార్చూరు తరలిస్తుండగా మృతి చెందాడు.

ప్రకృతి విపత్తులపై అవగాహన కలిగిఉండాలి

- జిల్లా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మేనేజర్ మాధురి
- కనుమళ్లచెరువులో మాక్‌డ్రిల్

సింగరాయకొండ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి విపత్తులను ఎదుర్కొని వాటి నుంచి బ యటపడటానికి ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని జిల్లా డిజాస్టర్ ప్రాజెక్ట్ మేనేజర్ మాధురి అన్నారు. ఆమె ఆ. ధ్వర్యంలో మండలంలోని కనుమళ్ల చెరువులో శుక్రవారం చెరువులు, నదులు, గుంటలలో ప్రమాదాలు జరిగినపుడు బాధితులను ఎలా రక్షించాలనే అంశంపై మాక్‌డ్రిల్‌ను ప్రదర్శించారు. కమాండెంట్ అధికారి మన్మోహన్ యాదవ్, ఎన్డీఆర్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ వారి సిబ్బంది ప్రజలకు నీటి ప్రమాదాలు సంభవించినపుడు బాధితులను రక్షించడంపై మాక్‌డ్రిల్ ద్వారా అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టీ.రవి, సర్పంచ్ మలినేని ఇందిరాదేవి, గ్రామ నీటిసంఘం ప్రెసిడెంట్ మలినేని సింగ య్య పాల్గొన్నారు.

పశువులకు నైట్రేట్ ముప్పు

(5వ పేజీ తరువాయి)

(పార్ట్ పర్ మిలియన్) నుంచి 540 పీపీఎం ఉన్నట్లు తేలింది. తెనాలి ప్రాంతంలో నీటిలో ఎక్కువ శాతం నైట్రేట్ ఉన్నట్లు వెటర్నరీ బయోలాజికల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వెల్లడించిన నివేదికలో తేలింది. పశుసంవర్ధక శాఖ లెక్కల ప్రకారం పశువులు తాగే నీటిలో నైట్రేట్ 100 పీపీఎం మాత్రమే ఉండాలి. అది దాటితే సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గటం, కిడ్నీ విఫలం కావటం, చివరకు మరణిస్తాయని పశుసంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు సందర్భంగా అన్ని గ్రామాల్లో నీటి నమూనాలు సేకరించాలని అధికారులు ఆదేశించారు. ఇప్పటివరకు 21 నీటి నమూనాలు సేకరించి విజయవాడ ల్యాబ్‌కు పంపినట్లు వ్యాధుల నిర్ధారణ ప్రయోగశాల ఏడీఏ బి.మాధవి తెలిపారు.

యజమానులు అప్రమత్తం కావాలి

కొన్ని ప్రాంతాల్లో సేకరించిన నీటిలో నైట్రేట్ శాతం ఎక్కువగా ఉన్నట్లు రిపోర్టు వచ్చిన మాట వాస్తవమే. పశువులు తాగే నీటిలో నైట్రేట్ శాతం పెరిగితే అది అనేక రకాల దుష్పరిణామాలకు దారితీస్తుంది. పశువుల ఆరోగ్యం క్రమేపీ క్షీణిస్తుంది. కాబట్టి యజమానులు అప్రమత్తం కావాలి. పశువులు తాగడానికి సురక్షితమైన నీటిని మాత్రమే వినియోగించాలి. పశువుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు అశ్రద్ధ చేయకుండా పరీక్షలు జరిపిస్తూ ఉండాలి.

- ఓ నరసింహారావు, పశుసంవర్ధక శాఖ అధికారి, గుంటూరు జిల్లా

కుంకలమర్రు ఆర్వోప్లాంట్ నిర్వహణపై విచారణ

కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం



కుంకలమర్రు గ్రామంలో ఆర్‌డీవో నేతృత్వంలో విచారణలో పాల్గొన్న అధికారులు

కుంకలమర్రు(పర్చూరు), ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి) : బాపట్ల జిల్లా, కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసి నిర్వహించిన ఆర్వో ప్లాంట్‌పై గ్రామస్థుల నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ వెంకట మురళీ ఆదేశాల మేరకు శుక్రవారం విచారణ చేపట్టారు. చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ థామస్, ఏపీసీపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో అధికారులు విచారణ చేపట్టారు. క్షేత్ర స్థాయిలో ప్లాంట్ నిర్వహణ, విద్యుత్ చార్జీల రీడింగ్ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. దీనికి సంబంధించిన రికార్డులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో జువ్వా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్లాంట్‌ను ఏర్పాటు చేసి నిర్వహించారు. అయితే చారిటబుల్ ట్రస్ట్ అసలు రిజిస్ట్రేషన్ కాలేదని, పంచాయతీలో తీర్మానం లేకుండా స్థానిక చెరువులోని నీటిని వినియోగించుకొని ప్లాంట్‌ను నిర్వహించారన్న ఆరోపణల నేపథ్యంలో వచ్చిన ఫిర్యాదుపై అధికారులు విచారణ చేపట్టారు. పూర్తిస్థాయిలో విచారించి సంబంధించిన నివేదికను కలెక్టర్‌కు అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సతీష్‌చంద్ర, విద్యుత్‌శాఖ డీఈ రమేష్, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

హైటెన్షన్!

- ఒకేరోజు రెండు కీలక కేసులు
- ట్రిపుల్ ఆర్ కేసులో డాక్టర్ ప్రభావతిని విచారించిన ఎస్పీ
- ఒంగోలు రూరల్ సీఐ ఎదుట హాజరైన ఆర్‌జీవీ
- గంటల తరబడి సాగిన విచారణ
- పెద్దగా సమాధానాలు చెప్పని ఇరువురు
- ఎస్పీ కార్యాలయ ప్రాంతంలో భారీ భద్రత
- మరోసారి రావాలని పిలిచే అవకాశం
- ఆర్‌జీవీతో వెల్లంపల్లి వద్ద వైసీపీ నేతలు భేటీ



తన లాయర్‌తో కలిసి విచారణకు హాజరైన సినీ డైరెక్టర్ రామ్‌గోపాల్‌వర్మ

రాష్ట్రంలో హాట్‌హాట్‌గా ఉన్న రెండు కీలక కేసుల విచారణ ఒంగోలు కేంద్రంగా ఒకే రోజు జరిగాయి. సీఎంపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన కేసులో సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ, రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితురాలుగా ఉన్న డాక్టర్ ప్రభావతిలు ఒకే రోజు విచారణకు హాజరయ్యారు. దీంతో శుక్రవారం స్థానిక పోలీసు కార్యాలయం పరిసరాలలో భారీగా భద్రత ఏర్పాటు చేశారు. వర్మ ఒంగోలు రూరల్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం 12 గంటలకు రాగా, ప్రభావతి జిల్లా పోలీసు కార్యాలయంలో జరుగుతున్న విచారణకు మధ్యాహ్నం 2 గంటల సమయంలో వచ్చారు. రాత్రి వరకు విచారణలు కొనసాగాయి. విచారణకు హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి వస్తున్న ఆర్జీవీతో వెల్లంపల్లిలోని ప్రైవేటు హోటల్ వద్ద చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో వైసీపీ నేతలు భేటీ కావడం ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది.

ఒంగోలు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా ఉన్న రెండు కేసులు ఒకే రోజు ఒంగోలు కేంద్రంగా విచారణ జరిగాయి. అందులో నాటి వైసీపీ ఎంపీ, ప్రస్తుత శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు కస్టోడియల్ టార్చర్ కేసు ఒకటి కాగా, మరొకటి వివాదాస్పద దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మకు సంబంధించింది. రఘురామ కేసులో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో రిపోర్టులు మార్పు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న గుంటూరు జీజీహెచ్ రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి ఆ కేసు విచారణాధికారైన ఎస్పీ ఏఆర్.దామోదర్ ఎదుట శుక్రవారం విచారణకు హాజరయ్యారు. మరోవైపు నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌ల ప్రతిష్టను దిగజార్చేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన దానిపై మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో టీడీపీ నాయకుడు రామలింగం పెట్టిన కేసులో సినీ దర్శకుడు వర్మ ఒంగోలు రూరల్ సీఐ ఎదుట విచారణకు హాజరయ్యారు. అయితే అధికారులు గంటల తరబడి విచారణ చేసి పలు ప్రశ్నలు సంధించినా ఆశించిన విధంగా వారి నుంచి సమాధానాలు రాలేదని తెలుస్తోంది.

కస్టోడియల్ టార్చర్‌పై ముమ్మర విచారణ

గతంలో వైసీపీ ఎంపీగా ఉన్న ట్రిపుల్‌ఆర్ నాటి సీఎం జగన్మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడాడని అప్పటి వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన విషయం విదితమే. ఆయనను అరెస్టు చేసి విచారణ పేరుతో టార్చర్ పెట్టి హత మార్చే ప్రయత్నం చేశారన్న ఆరోపణలు వచ్చాయి. ఆ కేసులో తనకు జరిగిన అన్యాయం, విచారణాధికారులు, నాటి ప్రభుత్వ పెద్దల తీరుపై సుప్రీంకోర్టు వరకు రఘురామ వెళ్లినా ప్రయోజనం లేకపోగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక గుంటూరులో రఘురామ కేసు పెట్టారు. అందులో అప్పటి సీఎం జగన్మోహన్‌రెడ్డి, సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్, ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులుతోపాటు విచారణలో పాల్గొన్న అప్పటి ఏఎస్పీ విజయ్‌పాల్, ప్రైవేటు వ్యక్తి కామేపల్లి తులసీబాబు, గుంటూరు జీజీహెచ్‌లో రిపోర్టులు మార్పుచేశారని అప్పటి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి మరికొందరిపై రఘురామ ఫిర్యాదు చేశారు. తొలుత గుంటూరు ఏఎస్పీ విచారణ చేపట్టగా అనంతరం ప్రభుత్వం ఎస్పీ దామోదర్‌ను విచారణాధికారిగా నియమించింది. దీంతో ఆ కేసు విచారణ ఒంగోలు కేంద్రంగా సాగుతోంది. ఈ కేసులో రిటైర్డ్ ఏఎస్పీ విజయపాల్, ప్రైవేటు వ్యక్తి కామేపల్లి తులసీబాబును ఇప్పటికే అరెస్టు చేయగా గుంటూరు జైలులో ఉన్నారు.

రిపోర్టులు మార్చారంటూ..

కాగా తనను విచారణ సమయంలో తీవ్రంగా కొట్టిగాయపర్చారని రఘురామ ఆరోపించారు. అయితే జీజీహెచ్‌లో పరీక్షల సమయంలో అక్కడి సిబ్బంది వాస్తవ పరిస్థితిని చూసి రఘురామ వంటిపై గాయాలను రిపోర్టులో రాసినా నాటి పాలకుల వత్తిడితో అప్పటి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి ఆ రిపోర్టును మార్పు చేసినట్లు పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు. ఆ విషయమై విచారణకు హాజరు కావాలని డాక్టర్ ప్రభావతిని విచారణాధికారి అయిన ఎస్పీ దామోదర్ నెలక్రితమే నోటీసు ఇచ్చిన ఆమె రాలేదు. కొతకాలం అజ్ఞాతంలో ఉండి అనంతరం సుప్రీంకోర్టును ఆశ్రయించి ఆరుమాసాలు అరెస్టు చేయకుండా ఆర్డర్ తెచ్చుకున్నారు. అయితే పోలీసు విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఎస్పీ ఎదుట విచారణకు హాజరయ్యారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన భర్త కుమార్‌తో కలిసి ఎస్పీ కార్యాలయానికి వచ్చిన ఆమెను మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఎస్పీ విచారించారు. ప్రధానంగా ఆస్పత్రి సిబ్బంది ఇచ్చిన రిపోర్టును ఎందుకు మార్చారు, దాని వెనుక ఎవరి వత్తిడి ఉందన్న ఎస్పీ ప్రశ్నలకు అప్పుడు ఏమి జరిగిందో గుర్తు లేదంటూ ఆమె సమాధానం ఇచ్చినట్లు తెలుస్తుంది. విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇస్తే అజ్ఞాతంలోకి ఎందుకు వెళ్లారన్న ప్రశ్నకు మౌనంగా ఉన్నట్లు సమాచారం. ఇలా పలు అంశాలను గట్టిగా ప్రశ్నించిన సరైన సమాచారం ఇవ్వలేదని తెలుస్తుండగా పలు సందర్భాలలో ఆమె వత్తిడికి కూడా లోనట్లు గుర్తించి కొంత విశ్రాంతి ఇస్తూ రాత్రి వరకు విచారణ చేశారు.

కోర్టు ఆదేశాలతో విచారణకు హాజరు

ఇదిలా ఉండగా తనపై నమోదైన కేసులో సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ కూడా శుక్రవారం విచారణకు హాజరయ్యారు. గతేడాది నవంబరు 10న వర్మపై మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా నవంబరు 19న, అలాగే 25 తేదీల్లో విచారణకు హాజరుకావాలని ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్‌బాబు ఆయనకు నోటీసులు ఇచ్చారు. కొంతకాలం అజ్ఞాతంలో ఉండి మరికొన్ని రోజులు పలు కారణాలు చూపుతూ విచారణకు హాజరు కాకుండా కోర్టును ఆశ్రయించి అరెస్టు కాకుండా మధ్యంతర బెయిల్ పొందారు. అయితే పోలీసుల విచారణకు సహకరించాలని వర్మను కోర్టు ఆదేశించింది. దీంతో ఈనెల 4న విచారణకు హాజరుకావాలని సీఐ శ్రీకాంత్‌బాబు నోటీసు ఇవ్వగా 7న వస్తానని తెలిపిన వర్మ తదనుగుణంగా శుక్రవారం విచారణకు హాజరయ్యారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఒంగోలు రూరల్ పోలీస స్టేషన్‌కు వర్మ చేరుకున్నారు. కాగా మార్గమధ్యంలో వెల్లంపల్లిలోని ఓ హోటల్ వద్ద వైసీపీ సీనియర్ నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఇతర పలువురు ముఖ్యనేతలు ఆర్జీవీతో భేటీ అయ్యారు. తామంతా మీకు అండగా ఉంటామని, అందుబాటులో ఉంటామని ఆ సందర్భంగా వారు ఆర్‌జీవీకి భరోసా ఇచ్చినట్లు సమాచారం.

రాత్రి వరకు కొనసాగిన విచారణ

కాగా వ్యక్తిగత సహాయకులు, అలాగే స్థానికంగా ఒక న్యాయవాదితో రూరల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న వర్మను సీఐ శ్రీకాంత్‌బాబు మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి వరకు పలు మార్లు వివిధ అంశాలపై విచారణ చేశారు. మద్దిపాడు కేసుతో పాటు వ్యూహం సినిమాకు ఫైబర్ నెట్ ద్వారా రూ.2కోట్లు చెల్లింపుపై మరో కేసు నమోదైంది. ఈ రెండు అంశాలను ప్రధానంగా సీఐ శ్రీకాంత్‌బాబు విచారణ సందర్భంగా వర్మను ప్రశ్నించినట్లు సమాచారం. మీ అంతటా మీరే పోస్టింగ్‌లు పెట్టారా, లేక అప్పటి ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందా, ఫైబర్‌నెట్ నుంచి డబ్బులు ఎలా ఇచ్చారు మీకు అనే వాటిపై ప్రధానంగా ప్రశ్నించగా తన అకౌంట్‌లో తానే పెట్టినట్లు అంగీకరించి ఎవరి ప్రమేయం లేదని చెప్పిన ఆర్జీవీ సినిమా ప్రమోషన్‌లో భాగంగా అలా పెట్టానని చెప్పినట్లు సమాచారం. తన సినిమాను ఒక నెట్ వాళ్లు కొనుక్కొని డబ్బులు ఇచ్చారని చెప్పినట్లు తెలిసింది. వైసీపీ నేతలకు సంబంధం లేకపోతే విచారణకు హాజరయ్యేందుకు వస్తున్న మీకు ఎంతో దూరం నుంచి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ఇతర నేతలతో కలిసి స్వాగతం పలకడం, భేటీ కావడం ఎలా జరిగిందని సీఐ ప్రశ్నించగా అంతదూరం నుంచి వచ్చింది తనకు తెలియదని, తాను వచ్చిన విషయం తెలిసి అక్కడ కలిసి ఉంటారని చెప్పినట్లు సమాచారం. రాత్రి పొద్దుపోయే వరకు విచారణ జరిగింది. కాగా రెండు కీలక కేసుల విచారణ ఒకే రోజు ఇంచుమించు ఒకే సమయం కావడంతో పోలీసులు పలు ముందుజాగ్రత్తలు తీసుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశారు. రెండు కేసుల్లోనూ మరోసారి వారి ఇరువురిని విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

పిల్లల్లోని లోపాలను గుర్తించి వైద్యపరీక్షలు చేయాలి

- జిల్లా న్యాయసేవాధికారి హేమలత



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయసేవాధికారి హేమలత

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 18 ఏళ్లలోపు పిల్లల్లో పుట్టకతో అంగవైకల్యం, ఇతర లోపాలు ఉన్న వారిని గుర్తించి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార అధికారి హేమలత సూచించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలులోని జిల్లా బాలభవిత కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పుట్టకతో వచ్చే వ్యాధులను నివారించేందుకు అంగన్‌వాడీ, ఆశ, ఏఎన్ఎం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ప్యానెల్ న్యాయవాదులతో బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంగవైకల్య లక్షణాలతో బాధపడుతుంటే వెంటనే వారికి వైద్యపరీక్షలు నిర్వహించాలని చెప్పారు. బాల్యవివాహాలను నివారించేందుకు విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలు వల్ల సంభవించే మానసిక, సామాజిక, ఆరోగ్య సమస్యలను తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. బడిఈడు పిల్లలందరూ పాఠశాలల్లో ఉండే విధంగా చూడాల్సిన అవసరం ఉందని తెలిపారు. డీఎంహెచ్‌వో డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 10నుంచి 24వతేదీ వరకు గృహ సందర్శనలు నిర్వహించి అంగవైకల్యంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి తగిన పరీక్షలు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈక్రమంలో పిల్లల పౌష్టికాహార పరిస్థితులను కూడా పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ హేమసుజన, డాక్టర్ భగీరధి, డాక్టర్ పీత్రం, మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వైద్యకళాశాలలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకు లు కోరారు. శుక్రవారం ఒంగోలులో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలును వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైద్యకళాశాలలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది ఎదు ర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా అధ్యక్షుడు చిన్నపురెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ ఏడుకొండ లును శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర కుమార్, భాను, శ్రీనివాసయాదవ్, మోటా శ్రీనివాసరావు, ఏసురత్నం, బాబురావు, చంద్రశేఖర్, శ్రీనివాసులు, గోపీకృష్ణ పాల్గొన్నారు.



క్యాంపు కార్యాలయంలో ఓపెన్‌జిమ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

యువతకు వ్యాయామం తప్పనిసరి

- పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మార్చూరు,ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): యాంత్రిక జీవితంలో యువత వ్యాయామాన్ని తప్పనిసరిగా చేయాలని, తద్వారా వారిలో శారీరక మానసిక దృఢత్వం పెంపొందుతుందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఉదయం మండలంలోని ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి మార్నింగ్ వాక్ నిర్వహించారు. అనంతరం యువత ఫిట్నెస్ కోసం ఏర్పాటుచేసిన ఓపెన్‌జిమ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జిమ్ చేస్తున్న యువతతో కొంచెంసేపు ముచ్చటించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటానికి ఫిట్నెస్ సెంటరును సద్వినియోగపరచుకోవాలన్నారు. కేవలం యువత కోసమే క్యాంపు కార్యాలయంలో లక్షలాది రూపాయల వ్యయంతో ఓపెన్‌జిమ్‌ను ఏర్పాటుచేశామన్నారు. యువకులు అందరూ ఈ అ వకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగ పరచుకోవాలని ఆయన కోరారు.



దమ్ము చేసిన వరిచేలో పురుగులను ఏరుకునితింటున్న కొంగలు

ఆహారం కోసం కొంగల పాట్లు

బల్లికురవ. ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : పంట పొలాల్లో ఆహారం కోసం కొంగలు పడరాని పాట్లు పడుతున్నాయి. మండలంలోని అంబడిపూడి గ్రామంలో శుక్రవారం ఒక రైతు పొలంలో వరి సాగుకు దమ్ము చేసి ఉంచగా ఎక్కడ నుంచో గాని గుంపులు గుంపులుగా తెల్లటి కొంగలు అక్కడ ప్రత్యక్షం అయ్యాయి. ఈ కొంగలు ఎంత చప్పుడు చేసినా కదల కుండా బురదలో ఉన్న పురుగులను ముక్కుతో తీసుకొని తిన్నాయి. ఒకే మారు పంట పొలంలో తెల్ల కొంగలు ఆహ్లాదాన్ని పంచాయి. రోడ్డున వెళ్లే ప్రయాణికులు సైతం ఈ కొంగలను ఆశ్చర్యంగా చూసి తరించారు.

బాలాలయంలో ప్రతిష్ఠా మహోత్సవ పూజలు

చినగంజాం, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి) : స్థానిక భూ సమేత భావనారాయణస్వామి దేవస్థానంలో సీతారామస్వామి బాలాలయం ప్రతిష్ఠా మహోత్స పూజలు శుక్రవారం ఘనంగా ప్రారంభమైనాయి. భావనారాయణస్వామి దేవస్థానం ప్రాంగణంలో వేదపండితులు శుక్రవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. శనివారం ఉదయం 11.22 గంటలకు సీతారామస్వామి వారి ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కాలిపోయిన టింబర్ డిపోను పరిశీలిస్తున్న వీరశివకుమార్ స్వామి

అగ్నిప్రమాద బాధితులకు పరామర్శ

పర్చూరు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి) పర్చూరులోని నాగేశ్వరి టింబర్ డిపోలో అగ్ని ప్రమాదం జరిగి తీవ్రంగా నష్టపోయిన తెలుగుదేశం పార్టీ బీసీసెల్ నాయకులు కోడూరి శేషబ్రహ్మాచారి, కోడూరి సుబ్రహ్మణ్యాచారి కుటుంబ సభ్యులను కడప జిల్లాలోని ఈశ్వరి మఠం పీఠాధిపతి వీర శివకుమార్ స్వామీజీ శుక్రవారం పరామర్శించారు. ప్రమాదంలో కాలిపోయిన టింబర్ డిపోను పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసంఘటన దురదుష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట ఉమాపతి, భాస్కర్‌రెడ్డి, బీజేపీ నాయకుడు ప్రత్తి మణికంఠ నాయుడు, మస్తాన్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ గోపాలకృష్ణ

ఉచిత సిలిండర్లపై అదనంగా వసూలు చేస్తే చర్యలు

- జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ హెచ్చరిక

ఒంగోలు కలెక్టరేట్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ డెలివరీ బాయ్‌లు అదనంగా వసూళ్ళు చేస్తే కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ హెచ్చరించారు. కలెక్టర్ సమావేశపు హాలులో శుక్రవారం గ్యాస్ యజమానులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచిత సిలిండర్ ఇచ్చిన 24 గంటల్లోప్రజల నుంచి ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాన్ని ప్రభుత్వం సేకరిస్తుందని తెలిపారు. అయితే ఎక్కువ మంది ప్రజలు అదనంగా డెలివరీ బాయ్‌లు డబ్బులు వసూలు చేస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారన్నారు. అదనపు వసూళ్లు చేయడం చట్ట రీత్యా నేరమన్నారు. సిలిండర్ల కొరత వల్ల డెలివరీ జాప్యం అవుతున్నందున ఎక్కువ వాహనాల ద్వారా ప్రతి గ్రామానికి వారంలో రెండు సార్లు గ్యాస్ సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రశీదుకు మించి అదనపు వసూళ్లు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో డిఎస్‌వో పద్మశ్రీ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ అధికారి భాస్కర లింగారావు, అదనపు సహాయ సరఫరా అధికారి పుల్లయ్య, జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల డీలర్లు ఉన్నారు.

అవీ..ఇవీ



ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుపై రెండు వర్గాలతో చర్చిస్తున్న జేసీ ప్రకర్‌జైన్

విగ్రహ ఏర్పాటులో వివాదాలు వద్దు

● జాయింట్ కలెక్టర్ ప్రకర్ జైన్

చీరాలటౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : చీరాల పట్టణంలో ఏర్పాటు చేసే ఎన్‌టీఆర్ విగ్రహం విషయంలో వివాదాలు పెంచుకోవద్దని జాయింట్ కలెక్టర్ ప్రకర్ జైన్ సూచించారు. ఇటీవల విగ్రహ ఏర్పాటు స్థలానికి సంబంధించి చోటు చేసుకుంటున్న వివాదం నేపథ్యంలో శుక్రవారం పాలేటి రామారావు కోరిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం టీడీపీ కూటమి కౌన్సిలర్‌లు, వివిధ హోదాల్లోని నాయకులు అలాగే మరో వర్గమైన పాలేటి రామారావు వర్గంతో ఆర్డీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఏర్పాటుకు సంబంధించి ఆమోదాలు జరిగినప్పటికీ తిరిగి కౌన్సిల్లో ఆమోదం పొందాలన్నారు. అలాగే విగ్రహ పరిసరాలకు సంబంధించి కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండకుండా చూడాలన్నారు. వివాదాలు లేకుండా అనుకూలమైన స్థలాన్ని ఎంచుకొని వివాదాన్ని ముగించాలన్నారు. వివాదాలతో శాంతిభద్రతలకు ఇబ్బందులు కలిగించవద్దని వారికి సూచించారు. జేసీ వెంట ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, తహసీల్దార్ గోపీకృష్ణ, మునిసిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, డీటీ అర్జున్ తదితర సిబ్బంది ఉన్నారు.



బ్రహ్మకుండం వద్ద హోమాలలో పాల్గొన్న దంపతులు

కొణిదెన బ్రహ్మకుండంలో హోమాలు

బల్లికురవ. ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొణిదెన గ్రామంలో ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి వారి అయిదో వార్షిక వేడుకలు శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ప్రసిద్ధి గాంచిన బ్రహ్మకుండం కొలను వద్ద ఉన్న సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయం వద్ద కొణిదెన, గంగపాలెం గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు, హోమాలలో పాల్గొన్నారు. వేద పండితులు పప్పు నవీన్‌కుమార్‌శర్మ, అరెమండ సాయిరామశర్మ, పరాంకుశం రామకృష్ణమాచార్యులు వాస్తు హోమం, నవగ్రహ హోమం, రుద్ర హోమం, చండి హోమాలను జరిపించారు. శనివారం రుద్రాభిషేకం, శాంతి కళ్యాణం నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న, తహసీల్దార్

రేషన్ పంపిణీ పారదర్శకంగా ఉండాలి

● డీఎస్‌వో విలియమ్స్

చీరాలటౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : నిరు పేదలకు రేషన్ పంపిణీ సక్రమంగా జరగాలని డీఎస్‌వో విలియమ్స్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో చీరాల నియోజకవర్గ పరిధిలోని రెండు మండలాలకు చెందిన రేషన్ డీలర్స్, ఎండీయూ వాహనదారులతో తహసీల్దార్ గోపీకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రేషన్ పంపిణీలో అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్టులు నమోదు చేస్తామన్నారు. ఇటీవల కాలంలో నిత్యం రేషన్ బియ్యంపై పలు ఆరోపణలు వస్తున్నట్లు చెప్పారు. ఈ విధమైన ధోరణి సబబు కాదన్నారు. బ్లాక్ మార్కెట్ వ్యవహారాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ డీటీ గీత, డీటీ అర్జున్, డీలర్లు పాల్గొన్నారు.



రమాబాయి అంబేడ్కర్
చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఐక్య వేదిక సభ్యులు

ఆదర్శప్రాయురాలు రమాబాయి

అద్దంకిటౌన్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): రమాబాయి త్యాగం వల్లే అంబేడ్కర్‌కి సమాజంలో గొప్ప వ్యక్తిగా నిలవడానికి దోహదపడిందని, నేటి మహిళా లోకానికి ఆమె ఆదర్శ ప్రాయురాలని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం రమాబాయి అంబేడ్కర్ 127వ జయంతిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బంగ్లారోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద రమాబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్‌బాబు, శ్రీ మన్నాయరాయణ మూర్తి, పసుమర్తి చిన్న కోటయ్య, షేక్ మస్తాన్, జ్యోతి చంద్రమౌళి, ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు, సయ్యద్ హుస్సేన్, నాగరాజు, శోభన్ బాబు, ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగించుకోవాలి

బల్లికురవ. ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి) : దాతలు అందిస్తున్న పౌష్టికాహారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కొణిదెన ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కేబీ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరిక్షలు ముగిసే వరకు రోజూ సాయంత్రం సమయంలో ఎంపీ ఫౌండేషన్ అందజేసిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు అందరూ సాయంత్రం ఇంటికి వెళ్లకుండా పౌష్టికాహారం తీసుకొని బాగా చదువుకోవాలని హెచ్‌ఎం కోరారు. ఈ కార్యక్రమంలో దాతలు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

తెగుళ్లతో విలవిల

ఈ ఏడాది వాతావరణం రైతులకు కలిసిరాలేదు. సాగు చేసిన ప్రతిపైరునూ తెగుళ్లు వెంటాడాయి. ఎన్ని రసాయనిక మందులను పిచికారీ చేసినా అదుపులోకి రావడం లేదు. దీంతో పెట్టుబడులు పెరిగాయి. మరో పక్క దిగుబడులు తగ్గిపోయాయి. వెరసి నష్టాల బారిన పడి అప్పులపాలవుతామని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

● పెరిగిన పెట్టుబడులు ● అరకొర దిగుబడులు ● నష్టాల్లో రైతులు

పర్చూరు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి) పైర్లను తెగుళ్లు చుట్టుముట్టడంతో అన్నదాతలు విలవిల్లాడిపోతున్నారు. అన్ని పైర్లపై తెగుళ్లు ఆశించడం వలన దిగుబడులపై ప్రభావం చూప నుంది. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొంది. వేలకు వేలు ఖర్చుచేసుకొని సాగుచేసుకున్న పంటలు ఇలా తెగుళ్ల ప్రభావంతో దెబ్బతినటంతో అన్నదాతల్లో నైరాశ్యం నెలకొంది. దీంతో రైతులు పంటను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. మరో పక్క చేతికి అందివస్తున్న పంటలు సైతం తెగుళ్ల ప్రభావంతో కళ్ల ముందే ఎండిపోవటంతో ఏమి చేయాలో పాలుపోని స్థితిలో రైతులు ఉన్నారు. మరో పక్క గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది వ్యవసాయ ఖర్చులు పెరిపోవటం రైతులకు పెను భారంగా మారింది.



వైట్ బర్లీ పొగాకును చుట్టేసిన మల్లె



ఎండు తెగులుతో ఎండిపోయిన శనగ పైరు

ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా తెగుళ్లతో పర్చూరు వ్యవసాయ సబ్‌డివిజన్‌లో సాగుచేసిన మిర్చి, వైట్‌బర్లీ, శనగ పైర్లు తీవ్రంగా దెబ్బతినే పరిస్థితి ఉంది.

మిర్చిపై బొబ్బర, నల్లి తెగుళ్లు

వేల ఎకరాల్లో సాగుచేసుకున్న మిర్చి పైర్లకు బొబ్బర, నల్లి తెగుళ్లు సోకడంతో తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది. ఇప్పటికే లక్షల రూపాలయలు ఖర్చుచేసి సాగు చేసుకున్న మిర్చి ఇలా తెగుళ్ల బారిన పడి దెబ్బతినటంతో ఏమిచేయాలో పాలుపోని స్థితి ఉంది.

వైట్‌బర్లీలో అంతా మల్లె

వైట్‌బర్లీ పొగాకును మల్లె వెంటాడుతోంది. సాగుచేసుకున్న ఏపైరులో చూసినా మల్లె తెగులే దర్శనమిస్తోంది. పైర్లను మల్లె కమ్మేయటంతో మొక్కలు పెరుగుదల లేక గిడసబారిపోయాయి. దీంతో దిగుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదు. గత ఏడాది వైట్ బర్లీ దిగుబడులు, ధర కూడా ఆశా జనకంగా ఉంటంతో పర్చూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో దాదాపు 40వేల ఎకరాలకుపైగా వైట్‌బర్లీ పొగాకును రైతులు సాగుచేసుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈఏడాది సాగుఖర్చు కూడా పెరిగిపోవటంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.

శనగ రైతులను కలవర పెడుతున్న ఎండుతెగులు

ఇక శనగ రైతులను ఎండు తెగులు కలవరానికి గురిచేస్తోంది. వేల ఎకరాల్లో సాగుచేసుకున్న పైర్లు ఈతెగుళ్లతో గణనీయంగా దెబ్బతిన్నాయి. చేతికి అందివస్తున్న పంట సైతం నిట్టనిలువునా ఎండిపోయ పరిస్థితి ఉండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



తామర, బొబ్బర తెగులుతో ముడుచుకుపోయిన మిర్చి పైరు

శనగలో వేరుకుళ్లు, ఎండు తెగులు

చందలూరు, కొప్పెరపాడులో పైరును పరిశీలించిన లాంఫాం శాస్త్రవేత్తలు

పంగులూరు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): వేరుకుళ్లు, ఎండుతెగులు ఆశించడం వలన శనగ పైరు ఎండిపోతోందని లాంఫాం శాస్త్రవేత్తలు నిర్ధారించారు. మండలంలోని చందలూరు, తూర్పు కొప్పెరపాడు గ్రామాలలో ఎండుతున్న శనగ పైరును లాంఫాంకు చెందిన తెగుళ్ల శాస్త్రవేత్త డాక్టర్ మనోజ్‌కుమార్, కీటక శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.గోపాల స్వామి, స్థానిక వ్యవసాయాధికారి, రైతులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ శనగ పైరులో వేరుకుళ్లు, ఎండు తెగులు ఉన్న కారణంగా పైరు ఎండిపోతున్నదన్నారు. దీని నివారణకు దుక్కిలోనే 10 నుంచి 20 కిలోల ట్రైకోడెర్మావిరిడీని 100 కిలోల పశువుల ఎరువులో కలిపి 15 రోజులపాటు నీడలో ఉంచి నీళ్ల చల్లుతూ బూజు పట్టేదాక ఉంచి అది వృద్ధి చెందిన తర్వాత నేలలో కలియ దున్నాలని సూచించారు. అలాగే భూమిలో శిలీంధ్రాలను నాశనం చేయడంతో పాటు పైరుకు, భూమికి బలాన్నిచేకూర్చే పచ్చిరొట్ట ఎరువు వినియోగంపై రైతులు దృష్టి సారించాలని, తొలకరిలో పచ్చిరొట్ట సాగు విధానం విధిగా పాటించాలని శాస్త్రవేత్తలు సూచించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామారావు, తెలుగురైతు అధ్యక్షులు పెంట్యాల రామలింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



చందలూరులో తెగుళ్లు సోకి ఎండుతున్న శనగ పైరును పరిశీలిస్తున్న లాంఫాం శాస్త్రవేత్తలు



మిరప పంటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన అధికారి జెన్నెమ్మ, మండల ఉద్యాన అధికారి హనుమంతనాయక్

మిరప పైరును పరిశీలించిన జిల్లా ఉద్యాన అధికారి

మార్టూరు,ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి):మండలంలోని ద్రోణాదుల గ్రామంలో శుక్రవారం ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు మిరప సాగుపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఉద్యాన అధికారి జెన్నెమ్మ రైతులతో కలిసి మిరప సాగును పరిశీలించారు.అనంతరం గ్రామంలో రైతులకు సాగులో చేపట్టవలసిన యాజమాన్యపద్ధతులను తెలిపారు. మిరపలో ప్రధానంగా ఉన్న నల్లతామరపురుగు,కాయమచ్చ తెగులుకు గల కారణాలను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారి హనుమంతనాయక్,కన్సల్టెంట్ కె. విష్ణుమూర్తి తదితర రైతులు పాల్గొన్నారు.

ఆయకట్టు భూములకు నీరు అందించటమే లక్ష్యం

క్షేత్ర స్థాయిలో కాలువలపై అధికారులు పరిశీలన చేయాలి

ఇరిగేషన్ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి



ఇరిగేషన్ అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పర్చూరు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించటమే లక్ష్యంగా కాలువల అధునీకరణకు ప్రణాళికలను రూపొందించాలని పర్చూరు శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మార్టూరు మండలం ఇసుకదర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎన్ఎస్‌పీ, కేడబ్ల్యూడీ, డ్రైనేజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏలూరి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడా పంటలకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో కాలువల మరమ్మతులు, అధునీకరణ, బ్రిడ్జిల నిర్మాణం, కాలువ గట్ల బలోపేతం తదితర అంశాలపై దృష్టి సారించి కాలువలను పటిష్టం చేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ ప్రతిపాదనలను నాబార్డ్, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ప్రణాళిక చేపట్టాలన్నారు. ప్రతి పనికీ ముందస్తుగా అంచనాలను రూపొందించాలని, శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్ఎస్పీ ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. రెవెన్యూ యంత్రాంగ సమన్వంతో భూముల పర్యవేక్షణ చేయాలన్నారు. మార్చి నెలాఖరు వరకు కొమ్మమూరు కాలువ ద్వారా పంటలకు నీరు అందించాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ప్రణాళికాబద్ధంగా చెరువులను నీటితో నింపాలన్నారు. దీంతోపాటు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లను అధునీకరించి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గుంటూరు చానల్ నిర్మాణం కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కాలువ లాకుల ఆటోమెషీన్ వ్యవస్థపై అధ్యయనం చేయాలని, ఇందుకోసం అధికారులు, నీటి సంఘ కమిటీలు డిస్ట్రిబ్యూటరీ కమిటీలను అందులో భాగస్వామ్యం చేయాలన్నారు. ఈసమావేశంలో ఎన్ఎస్‌పీ డీఈ స్వామి, కేడబ్ల్యూసీ డీఈ ప్రసాద్, డ్రైనేజ్ డీఈ సుబ్బారావు, ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు ఉప్పలపాటి చక్రపాణి, డీసీ అధ్యక్షుడు పొద వీరయ్య, దిలీప్, మురళీ కృష్ణ, పాండు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి నేతల అరాచకాలు పెచ్చుమీరాయి

అద్దంకి, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): అద్దంకి నియోజవకర్గంలో వైసీపీ నేతలపై కూటమి నేతల అరాచకాలు పెచ్చు మీరాయని వైసీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున అన్నారు. అద్దంకి పట్టణంలోని శింగరకొండ రోడ్డులోని వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయనతోపాటు వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి పాణెం చిన హనిమిరెడ్డిలు మాట్లాడారు. సంతమాగులూరు మండల వైసీపీ కన్వీనర్ నాగేశ్వరరావును పోలీసుల సహకారంతో కూటమి నేతలు వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. బీజేపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రావిపాటి కాశీకుమారి, విష్ణువర్దన్‌లకు నాయకులు వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు జ్యోతి హనుమంతరావు, కాకాని రాధాకృష్ణమూర్తి, గునుపూడి రఘురామ గుప్తా పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్నవైసీపీ నేతలు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అద్దంకి ఆర్టీసీ డిపో సీఐ మహబూబి

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

పంగులూరు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి):రోడ్డు భద్రతపై ప్రతి విద్యార్థి తగిన అవగాహనతో ఉండాలని అద్దంకి ఆర్టీసీ డిపో సీఐ షేక్ మహబూబి అన్నారు. మండలంలోని చందలూరు ఉన్నత పాఠశాలలో 7వ తరగతి విద్యార్థులకు రోడ్డు భద్రతపై క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. శుక్రవారం జరిగిన ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గిరిజ, సిబ్బంది రత్నం, సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

● 43 మంది బాధితులకు అందించిన ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు,ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి):మండలంలోని ఇసుకదర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు బాధితులకు మంజూరయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదకుటుంబాలకు,అనారోగ్యబాధితులకు గొప్ప భరోసా అన్నారు. నియోజకవర్గంలోని 43 మంది లబ్ధిదారులకు 51,57,450 రూపాయలను చెక్కుల రూపంలో పంపిణీ చేశామన్నారు. గడచిన 6 నెలలు కాలంలో ఇప్పటివరకు పర్చూరు నియోజకవర్గంలో 200 కు పైగా కుటుంబాలకు 3 కోట్ల 12 లక్షల 62 వేల 629 రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ఇంకా 178 మంది లబ్ధిదారులకు చెందిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వాటిని కూడా వీలయినంత త్వరితంగా సీఎం సహాయనిధి నుంచి మంజూరు అయ్యేవిధంగా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కామేపల్లి హరిబాబు, కామినేని జనార్దన్, పొదవీరయ్య, మిన్నెకంటి రవికుమార్, పెంట్యాల శ్రీనివాసరావు, షేక్ రజాక్, తాటి నాగేశ్వరరావు, తిరుమలశెట్టి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



నూజెళ్లపల్లి ప్రాథమిక సహకార సంఘం (ఫైల్)

సొసైటీలో నిధుల దుర్వినియోగం 9 మందిపై కేసు నమోదు

పంగులూరు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి):మండలంలోని నూజెళ్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో నిధుల దుర్వినియోగానికి సంబంధించి తొమ్మిది మందిపై కేసు నమోదయింది. జిల్లా కో ఆపరేటివ్ అధికారి సీహెచ్ శ్యాంసన్ ఫిర్యాదు మేరకు గురువారం రాత్రి 9 మందిపై కేసు రిజిస్టర్ చేసినట్లు రేణంగివరం ఎస్ఐ వినోద్‌బాబు తెలిపారు. ఈ సహకార సంఘంలో నిధులు దుర్వినియోగం జరిగినట్లు 2022లో గుర్తించారు. దీనిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు ఏపీసీఎస్ యాక్ట్ - 1964 ప్రకారం ప్రత్యేకాధికారిని నియమించి 51 ఎంక్వయిరీ నిర్వహించారు. దీర్ఘ కాలంగా సాగిన ఈ విచారణలో సొసైటీలో పనిచేసిన ఉద్యోగులు చట్ట విరుద్ధంగా ప్రయివేట్ వ్యక్తుల ఖాతాలలోకి నిధులు మళ్లించి దుర్వినియోగానికి పాల్పడ్డట్లు విచారణాధికారులు గుర్తించారు. ఈ నిధుల దుర్వినియోగంలో 9 మందిని భాగస్వాములను చేస్తూ విచారణాధికారి ఇచ్చిన నివేదిక ఆధారంగా నాటి పీఏసీఎస్ చైర్మన్‌గా వ్యవహరించిన పెంట్యాల భద్రయ్య, త్రీ మెన్ కమిటీ సభ్యులు కొండ్రగుంట రవిబాబు, నాటి సీఈవో అద్దంకి రవీంద్రబాబు, అటెండర్ చెరుకూరి వెంకటశివప్రసాద్‌తో పాటు మద్దినేని సుబ్బరామయ్య, మద్దినేని నాగరాజకుమారి, చంద్రశేఖర్, కొల్లి సుబ్బయ్య, పోతురాజులపై డీసీవో శ్యాంసన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వినోద్‌బాబు తెలిపారు.

క్రైం సమాచారం

లారీని ఢీకొన్న కారు

● ఒకరికి తీవ్ర గాయాలు

మార్టూరు,ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి):జాతీయరహదారిపై చెన్నై నుంచి గుంటూరు వెళుతున్న కారు రోడ్డు పక్కన ఆగిఉన్న లారీని ఢీకొంది. ఈఘటన శుక్రవారం ఉదయం మండల పరిధిలో గుంటూరు వైపు కోలలపూడి రోడ్డు సమీపంలో జరిగింది. ఈ ప్రమాదంలో కారులోని ఎయిర్ బెలూన్లు తెరుచుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులకు ప్రాణాపాయం తప్పింది. వారిలో విశ్రాంత ఉద్యోగి బి. రవీంద్రారెడ్డి అనే వ్యక్తికి కారు అద్దాలు పగిలి తలకు గాయాలయ్యాయి. చెన్నై నుంచి రవీంద్రారెడ్డి భార్య షర్మిలారాణి,తమ్ముడు శ్రీనివాసరెడ్డితో కారులో గుంటూరు వస్తున్నారు. చెన్నైలో నివాసం ఉంటున్న వారు వ్యక్తిగత పనులు నిమిత్తం గుంటూరుకు వస్తున్నారు. అయితే కారును నడుపుతున్న శ్రీనివాసరెడ్డి రోడ్డు పక్కన ఆగిఉన్న లారీని ఢీ కొట్టాడు. దాంతో కారులో ఎయిర్ బెలూన్లు తెరుచుకోవడంతో రవీంద్రారెడ్డి స్వల్ప గాయాలతో బయటపడ్డారు.ఈ ప్రమాదం జరగగానే సమీపంలో ఉన్న హైవే అంబులెన్స్ వారు సంఘటనా స్థలానికి చేరి గాయపడిన రవీంద్రారెడ్డిని చిలకలూరిపేటలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్న హైవే సిబ్బంది

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

మండలంలోని ఇసుకదర్శి సెంటరు సమీపంలో రోడ్డుదాటుతున్న శ్యామల అనే మహిళను లగేజీ వాహనం ఢీకొనడంతో ఆమె తలకు తీవ్రగాయమైన ఘటన శుక్రవారం రాత్రి హైవేపై ఒంగోలువైపు వెళ్లే రోడ్డులో జరిగింది.ఈ ప్రమాదంలో తీవ్రగాయాలకు గురైన ఆమెను హైవే అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జాతీయరహదారికి పడమర వైపు నుంచి తూర్పు వైపునకు ఆమె రోడ్డుదాటేసమయంలో కొల్లిపర నుంచి పెద్దదర్శికి అరటికాయలు లోడుతో వెళుతున్న వాహనం ఢీకొన్నది. బల్లికురవ మండలం కొమ్మినేనివారిపాలెంకు చెందిన మహిళ బేల్దారు పనులు నిమిత్తం వచ్చి తిరిగి ఇంటికి వెళ్లేక్రమంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి కారణమయిన వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రెండు ముడిరాయి లారీలు స్వాధీనం

బల్లికురవ. ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : పర్మిట్ ముగిసిన తర్వాత రవాణా చేస్తున్న రెండు ముడిరాయి లారీలను శుక్రవారం గుంటూరు విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ సీఐ చంద్రశేఖర్‌రావు పట్టుకొన్నారు. బల్లికురవ కూడలి నుంచి మార్టూరు వైపు వెళుతున్న రెండు ముడిరాయి లారీలను నిలుపుదల చేసి తనిఖీలు చేశారు. పర్మిట్ గడువు ముగిసిన కారణంగా రెండు లారీలను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. రెండు లారీలకు జరిమానాలు విధించారు



అసాంఘికాలకు అడ్డాగా..

ఉదయగిరిలోని సచివాలయం-2, మండలంలోని నేలటూరు సచివాలయం పనులు ఏళ్ల తరబడి కొనసాగుతున్నాయి. ఒక్కో

ఉదయగిరి : ప్రారంభించినా నిరుపయోగంగా మారిన అగ్రిటెస్టింగ్ ల్యాబ్ భవనం



భవనానికి ప్రభుత్వం రూ.45 లక్షలు మంజూరు చేసింది. గత ప్రభుత్వం నిధులు సక్రమంగా మంజూరు చేయకపోవడంతో అవి అసంపూర్తిగా మిగిలిపోయాయి. అలాగే స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో రూ.78.55 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్ భవనం ప్రారంభించినా నిరుపయోగంగా మారింది. రైతులకు ఎలాంటి సేవలు అందడం లేదు. దీంతో భవనం చుట్టూ పిచ్చిమొక్కలు మొలిచి శిథిలావస్థకు చేరుతోంది. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రూ.15 లక్షలతో నిర్మించిన అతిథిగృహం, హోటల్ భవనాలు ప్రారంభా నికి నోచుకోక శిథిలావస్థకు చేరాయి. నిరుపయోగంగా ఉన్న భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి.

- ఉదయగిరి



ప్రారంభానికి నోచుకోని ఉదయగిరిలోని సచివాలయం-2 భవనం

ఈ భవనాలను చూశారా!? వివిధ ఆకారాలలో పనులు పూర్తి చేసుకుని రంగుల్లో మెరిసిపోతున్నాయి కదూ. పాలకుల నిర్లక్ష్యమో.. అధికారుల అలసత్వమో తెలియదు కానీ రూ.లక్షలు పోసి నిర్మించిన ఈ భవనాలు నెలలు, సంవత్సరాల తరబడి నిరుపయోగంగా మారుతున్నాయి. భవనాల చుట్టూ పిచ్చిమొక్కలు మొలచి, తలుపులు, కిటికీలను చెదలు తినేస్తున్నా.. తుప్పు పడుతున్నా అటువైపు కన్నెత్తి చూసేవారే లేరు. ప్రజాధనంతో నిర్మించిన ఈ భవనాలు ప్రజాసేవలో తరలించాల్సిందిపోయి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోతున్నాయి.. కాదు కాదు మార్చేస్తున్నారు.

రూ.లక్షలు పోసి..

ఇలా వదిలేసి!

- ప్రజాధనంతో ప్రభుత్వ భవనాల నిర్మాణం
- ప్రారంభానికి నోచకనే శిథిలస్థితికి
- వినియోగంలోకి తెస్తే అందరికీ మేలు

ఆంధ్రజ్యోతి పరిశీలన

నెల్లూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : పాలు పితికే వారి నుంచి పిడకలమ్మేవారి వరకు అన్ని వర్గాల వారు ఏదో రూపంలో పన్ను కింద ప్రభుత్వ ఖజా నాకు జమ చేసే ప్రజాధనం నిరుప యోగం అవుతోంది. లక్షలాది రూపాయలతో భవనాలు నిర్మించి వాటిని వినియోగంలోకి తేకుండా గాలికి వదిలేశారు. సరికొత్త పాలనా వ్యవస్థ ద్వారా చిరస్థాయిగా నిలిచిపోవాలని భ్రమ పడిన పాలకుల పుణ్యమా అని అవసరం ఉన్న చోట, లేనిచోట లెక్కకు మించి భవన నిర్మాణాలను మొదలు పెట్టారు. రోడ్లపై విగ్రహాల తరహాలో ఊరూరా భవనాలు, శిలాఫలకాల రూపంలో చిరస్థాయిగా నిలిచిపోవాలనుకున్న గత పాలకులు ఆచరణలో మాత్రం విఫలమయ్యారు. ఫలితంగా జిల్లాలో ఎన్నో భవనాలను వివిధ కారణాలతో నిరుపయోగంగా మారాయి. కొన్ని పూర్తయినా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించని కారణంగా ప్రారంభానికి నోచుకోలేదు. ఇంకొన్ని నిధులు మంజూరుకాక అర్ధంతరంగా ఆగిపోయాయి. ప్రభుత్వం మారిన తరువాత ఈ భవనాలన్నీ అంటరానివిగా మిగిలిపోయాయి. దీనివల్ల

- మిగతా 6లో



ఈ భవనం సంగం ప్రభుత్వ వైద్య శాల ప్రాంగ ణంలో నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్య శాలకు అను బంధంగా గ్రామీణ ఆరోగ్య శిక్షణా కేంద్రము కోసం నిర్మించారు. 2019లో రూ. 2.26 కోట్ల నాబార్డు నిధులతో పూర్తయిన ఈ భవనాన్ని ఇదిగో ఇలా వదిలేశారు. నెల్లూరు ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు ఇక్కడున్న పీహెచ్‌సీకి వచ్చినప్పుడు వారు ఉండేందుకు ఈ భవనాన్ని నిర్మించారు. అత్యాధునిక వసతులతో నర్మించిన భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది.

- సంగం



కలిగిరి-2 గ్రామ సచివాలయాన్ని రూ.45లక్షలతో నిర్మించారు. పనులు పూర్తయ్యే సమయానికి ఎన్నికల కోడ్ వచ్చింది. ఇదిగో అప్పటినుంచి ఇదిగో ఇలా నిరుపయోగంగా మారింది. ఎంపీడీఓ కార్యాల య భవనం శిథిలావస్థకు చేరుకున్న దృష్ట్యా ఆ కార్యాలయాన్ని గ్రామ సచివాలయం-2కు మార్చాలని అధికారులు భావిస్తున్నారు. కానీ ఆ భవనంలో సౌకర్యాలు లేవని పలువురు పేర్కొంటున్నారు.

- కలిగిరి



లింగసముద్రంలో మౌలిక వసతులు కల్పించని డిజిటల్ లైబ్రరీ

గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్కో సచివాలయ కేంద్రం వద్ద ఐదు భవనాలు నిర్మించాలని ఆట్టహాసంగా పనులు చేపట్టారు. ఇలా లింగసముద్రం మండలంలోని 13 సచివాలయాల పరిధిలో నిర్మించిన చాలా భవనాలు అసంపూర్తిగా ఉన్నాయి. కొన్ని సచివాలయాల వద్ద పాల కేంద్రాల నిర్మాణం పూర్తయినా నిరుపయోగంగా ఉన్నాయి. ఇక డిజిటల్ లైబ్రరీలు కూడా లింగసముద్రం, పెంట్రాలలో నిర్మించినా, మౌలిక వసతులులేక నిరుపయోగంగా ఉన్నాయి. ఇక పెంట్రాల, మొగిలిచెర్లలో కొన్ని భవనాల నిర్మాణాలు పూర్తయినా సిబ్బంది మాత్రం పంచాయతీ కార్యాలయాల్లో పని చేస్తున్నారు.

- లింగసముద్రం

వలేటివారిపాళెం మండలం అంకభూపాలపురంలోని ఈ భవనం సచివాలయం కోసం నిర్మించారు. అయితే, పనులు పూర్తయినా ప్రారంభానికి నోచుకోక ఇదిగో ఇలా దిష్టిబొమ్మలా ఉంది. అయ్యవారిపల్లెలోనూ ఇదే పరిస్థితి. ఇక చుండి, అంకభూపాలపురం సచివాలయాల్లో రైతు భరోసా కేంద్రాలూ అసంపూర్తిగా ఉన్నాయి. అదేవిధంగా 15 హెల్త్ క్లినిక్ భవనాలకు 9 భవనాలు పూర్తయ్యాయి. మిగిలిన 6 భవనాలు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. అదేవిదంగా 15 పాలకేంద్రాలకు గానూ 2 భవనాలు పూర్తయ్యాయి. మిగిలిన 13 పాలవెల్లువ కేంద్రాల భవనాలు అసంపూర్తిగానే మిగిపోయాయి.



- వలేటివారిపాళెం

పోలీసులు స్వాధీనం చేసుకున్న బైక్‌లు



బైక్ దొంగలు దొరికారోచ్!

ఇవన్నీ అమ్మకానికి ఉంచిన సెకండ్ హ్యాండ్ బైక్‌లని అనుకుంటున్నారా!?. కాదండోయ్... ఆరు జిల్లాల పోలీసులను ముప్పుతిప్పలు పెట్టిన ఓ ముఠా కాజేసిన బైక్‌లు ఇవన్నీ. ఎంతో సాంకేతికతను వినియోగించి నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు విచారణలో దిమ్మతిరిగే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. మొత్తానికి 56 బైక్‌లను స్వాధీనం చేసుకోగా, కేసు పురోగతిలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధి కారులకు ఎస్పీ కృష్ణ కాంత్ రివార్డులు అందజేశారు.

- వివరాలు 6లో..

కందుకూరు/ఉలవపాడు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : రామాయపట్నం పోర్టు అనుబంధ పరిశ్రమల స్థాపన కోసం అనువైన భూములను సేకరించేందుకు అధికారుల బృందం శుక్రవారం పరిశీలించింది. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ కలెక్టరు ఓ. ఆనంద్‌తో కలిసి ఉలవపాడు, కావలి మండలాల్లోని పలు గ్రామాలలో భూములను పరిశీలించారు. ముందుగా ఉలవపాడు మండలం కరేడుకు చేరుకున్న పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, కలెక్టరు ఓ. ఆనంద్‌లు కరేడు పంచాయతీ పరిధిలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూల పరిస్థితులను, అందుబాటులో ఉన్న భూములపై చర్చించారు. కరేడుతోపాటు అలగాయపాలెం, టెంకాయ చెట్లపాలెం, బట్టిసోమయ్యపాలెం పరిధిలో ఉన్న వేలాది ఎకరాల భూములను పరిశీలించారు. ఆ గ్రామ పరిధిలో ఉన్న పట్టా భూములు, ప్రభుత్వ భూముల వివరాలను కలెక్టరు పరిశ్రమల శాఖ కార్యదర్శికి మ్యాప్‌ల సహాయంతో వివరించారు. కరేడు చెరువును, అందులో పుష్కలంగా ఉన్న నీటిని కూడా పరిశీలించారు. కావలి రూరల్ మండలంలోని పలు గ్రామాలలోను పరిశ్రమలకోసం అనువైన భూములకోసం వారు పరిశీలన చేశారు. అనంతరం రామాయపట్నం పోర్టును పరిశీలించటంతోపాటు పోర్టు పరిధిలో ఏర్పాటు చేసి ఉన్న ఇండోసోల్ సోలార్ ప్యానల్స్ తయారీ పరిశ్రమను పరిశీలించారు. పరిశ్రమ సామర్థ్యం, భవిష్యత్తు విస్తరణ ప్రణాళికల గురించి ఆ పరిశ్రమ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.

ఏ భూములు ఎక్కడ!?

- రామాయపట్నం పోర్టు పరిసరాల్లో అధికార యంత్రాంగం
- పోర్టు ఆధారిత పరిశ్రమల కోసం భూముల అన్వేషణ
- ఉలవపాడు, కావలి మండలాల్లో పర్యటన



ఉలవపాడు : కరేడు పంచాయతీ పరిధిలో అందుబాటులో ఉన్న భూముల వివరాలను యువరాజ్‌కు వివరిస్తున్న కలెక్టరు ఆనంద్

బీపీసీఎల్ రానుండటంతోనే..

రామాయపట్నం పోర్టు పరిధిలో బీపీసీఎల్ రిఫైనరీ, పెట్రోకెమికల్స్ కర్మాగారం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం, ఇందుకు 6వేల ఎకరాలు అవసర మని బీపీసీఎల్ ఉన్నతా ధికారులు ప్రకటిం చిన విషయమే. ఈ కర్మాగారం ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం తీసుకోవడాన్ని రాష్ట్రా భివృద్ధికి కీలకంగా భావిస్తున్న కూటమి ప్రభుత్వం ఈ భూసేకరణను ప్రతి ష్ఠాత్మకంగా తీసు కుంది. కేవలం బీపీసీఎల్‌కే 6వేల ఎకరాల భూమి అవసరం కాగా ఈ పరిశ్రమ పనులు ప్రారంభమైతే మరిన్ని పరిశ్రమలు ఇక్కడకు క్యూ కట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పరిశ్రమల కోసం వేలాది ఎకరాలు అవసరమవుతాయన్న అంచనాతో అధికారులు భూసేకరణ కసరత్తు చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శే స్వయంగా పరిశీలనకు వచ్చారు. ఆయన వెంట ఏపీ మారిటైమ్ బోర్డు సీఈఓ ఓ. ప్రవీణ్ ఆదిత్య, కందుకూరు సబ్ కలెక్టరు తిరుమణి శ్రీపూజ, కావలి ఆర్డీఓ వంశీకృష్ణ, రామాయపట్నం పోర్టు అధికారి రాజశేఖర్, ఆయా మండలాల తహసీల్దార్లు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



రామాయపట్నం పోర్టు పురోగతిని అడిగి తెలుసుకుంటున్న యువరాజ్, తదితరులు

నెల్లూరులో ఉత్పత్తి అయ్యే చెత్తను గుంటూరుకు తరలించే ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. కంప్యాక్టర్ల ద్వారా ఏ రోజుకు ఆరోజు చెత్తను తీసుకెళ్లి గుంటూరులోని సాలిడ్ వేస్ట్ ఎనర్జీ ప్లాంటుకు చేర్చనున్నారు. ఇందుకోసం భారీ వాహనాల కొనుగోలుకు టెండర్ల ప్రక్రియ నడుస్తోంది. మరోవైపు అల్లీపురం, దొంతాలి ప్రాంతాలలోని డంపింగ్ యార్డులకు సెలవు ఇవ్వనున్నారు. త్వరలో చెత్త రహిత నగరంగా నెల్లూరును తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక తయారు చేసుకుంది. ఇందుకు ప్రస్తుతం ప్రయో గాత్మక దశ నిర్వహిస్తున్నారు.

- నెల్లూరు (సిటీ, ఆంధ్రజ్యోతి)



అల్లీపురం నుంచి దొంతాలికి చెత్తను తరలిస్తున్న టిప్పర్

నెల్లూరు చెత్త గుంటూరుకు..

- కంప్యాక్టర్ల ద్వారా తరలింపునకు సన్నాహాలు
- అల్లీపురం, దొంతాలి డంప్‌యార్డులకు ఇక సెలవు
- చెత్త రహిత నగరంగా త్వరలో నెల్లూరు
- టెండర్ల దశలో వాహన కొనుగోలు ప్రక్రియ

నెల్లూరు నగరంలో రోజుకు 300 టన్నుల చెత్త డంపింగ్ యార్డులకు చేరుతోంది. రోడ్లు, కూడళ్లు, ఇళ్ల నుంచి చెత్తను సమీకరించి మినీ ఆటోలు, ట్రాక్టర్లలో తీసుకువచ్చి అల్లీపురం డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. అక్కడ నుంచి టిప్పర్ల ద్వారా దొంతాలి ప్రధాన డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. ఇందుకు కార్పొరేషన్ భారీగా నిధులు ఖర్చు చేస్తోంది. ఈ ప్రక్రియకు స్వస్తిపలికి నెల్లూ రులోని చెత్తను గుంటూరుకు తరలించే నూతన విధా నానికి అధికారులు ప్రయో గాత్మక దశను పరిశీలిస్తు న్నారు. ఇందులో ఫలితాలు మెరుగ్గా ఉంటాయని ఆశించిన యంత్రాంగం ఈ విధానాన్ని అమలు చేయా లని నిర్ణయించారు. ఇందుకు అవసరమయ్యే భారీ వాహనాల కొను గోలుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. నగరం నుంచి సేకరించిన చెత్తను ఎక్కడా నేలపై పడకుండా వాహనాల్లోనే మార్పిడి జరిగి గుంటూరులోని ఎనర్జీ ప్లాంటుకు వెళ్లిపోతుంది.

వాహనాలు కొనుగోలు దశలో..

రాష్ట్రాన్ని చెత్త రహితంగా తయారు చేసేందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ వాహనాలు కొనుగోలుకు సిద్ధమైంది. అందులో మినీ, హెవీ కంప్యాక్టర్లను నెల్లూరుకు కేటాయించే ప్రక్రియ జరుగుతోంది. మినీ కంప్యాక్టర్ల వాడకం పై ఇటీవల నగరంలో ట్రయల్ రన్ నిర్వ హించిన అధికారులు ఫలితం ఆశించిన మేర ఉండటంతో కొనుగోలుకు సమ్మతి తెలిపారు. హెవీ కంప్యాక్టర్లను ఉన్నత స్థాయి లోనే ఓకే చేసిన అధికారులు తయారీ కంపెనీల నుంచి దిగుమతి కాగానే నెల్లూరుకు కేటాయించనున్నారు.

డంపింగ్ యార్డులకు సెలవు

54 మున్సిపల్ డివిజన్లలో సేకరిస్తున్న సుమారు 300 టన్నుల చెత్తను మినీఆటోలు, ట్రాక్టర్ల ద్వారా అల్లీపురం డంపింగ్ యార్డుకు చేర్చి అక్కడ నుంచి టిప్పర్ల ద్వారా దొంతాలిలోని ప్రధాన డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. ఇందుకోసం డివిజన్‌కి ఒక ట్రాక్టర్‌ను అద్దెకు తీసుకున్న అధికారులు, మినీ ఆటోలకు నెలవారి అద్దెలు చెల్లిస్తున్నారు. ఇవిగాక కార్పొరేషన్‌కు చెందిన చెత్తతరలింపు వాహనాలకు నెలకు రూ. కోటికి పైగా ఇంధన ఖర్చు అవుతోంది. అలాగే అల్లీపురం నుంచి దొంతాలికి టిప్పర్లలో చెత్త తరలించేందుకు టెండర్లు పిలిచి భారీగా వ్యయాన్ని ఖర్చు చేస్తున్నారు. ఇదంతా కార్పొరేషన్ ఖజానాపై మోయలేని భారమవుతుంది. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి వాహనాలను తీసుకుని నెల్లూరులో సేకరించే చెత్తను కంప్యాక్టర్ల ద్వారా గుంటూరుకు తరలించేందుకు పెట్టే ఖర్చు స్వల్పంగానే ఉండటంతో అధికారులు అందుకు సిద్ధమయ్యారు. ఈ ప్రక్రియతో అల్లీపురం, దొంతాలి డంపింగ్ యార్డులు ఖాళీ కానున్నాయి.

కసరత్తు జరుగుతోంది



నెల్లూరులోని చెత్తను గుంటూరుకు తర లించాలన్న కసరత్తు జరుగుతోంది. ఉన్నత స్థాయిలోనూ దీనిపై ఆమోద ముద్ర పడుతుంది. కార్పొరేషన్‌పై ఆర్థిక భారం తగ్గు తుంది. ఇక డంపింగ్ యార్డులతో పని ఉండదు.

- సూర్యతేజ, కమిషనర్

స్తంభాలే వంతెనలు !



నెల్లూరు నగరం శరవేగంగా అభివృద్ధి చెందు తున్నప్పటికీ కొన్ని ప్రాంతాలు మాత్రం అభి వృద్ధికి దూరంగా ఉండి పాలకుల నిర్లక్ష్యానికి గురవుతు న్నాయి. ఇలాంటి పరిస్థితినే నగరంలోని పాత పెద్దాసుపత్రి ప్రాంతం ఉయ్యల కాలువ సమీప ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఇక్కడి ఉయ్యాల కాలువపై వంతెనలు లేకపోవ డంతో వీరంతా నిత్యం సర్కస్ ఫీట్లు చేస్తు న్నారు. కొన్నిచోట్ల కాలువపై విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి పడిపోకుండా అటు.. ఇటూ కర్రలు కట్టి రాకపోకలు సాగిస్తున్నారు. వృద్ధులు, పిల్లలు ఈ స్తంభాలపై నడిచేందుకు భయాందోళన చెందుతున్నారు.



ఫొటోలు : స్టాఫ్ ఫొటోగ్రాఫర్

అతివా.. యంత్ర సేవ!

- పొదుపు మహిళలకు డ్రోన్లు
- వ్యవసాయంలో వినియోగానికే!
- నాలుగు ప్రాంతాల్లో నలుగురు మహిళల ఎంపిక
- త్వరలో లబ్ధిదారులకు శిక్షణ

నెల్లూరు (హరనాథపురం), ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : నేడు పొదుపుతోపాటు అన్ని రంగాల్లోనూ నారీమణులు రాణిస్తున్నారు. పొదుపు చేసిన చిన్న చిన్న మొత్తాలతో వ్యాపారాలు చేస్తూ కొందరు ఉపాధి పొందుతుండగా, మరికొందరు పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతున్నారు. తాజాగా జిల్లాలోని పొదుపు మహిళలకు డ్రోన్లు అందజేసి, వారికి ఉపాధి కల్పించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. వ్యవసాయ రంగంలోనూ అతివల ముద్ర పడేందుకు కేంద్ర ప్రభుత్వం 'నమో డ్రోన్ దీదీ యోజన' పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం వల్ల మహిళా సమాఖ్యలకు స్వయం ఉపాధితో పాటు రైతులకు మేలు చేకూరనున్నది. డ్రోన్ల వినియోగంపై మహిళలకు శిక్షణ ఇచ్చి వారిని పైలెట్లుగా మార్చేందుకు సంకల్పించింది. జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద జిల్లాలో మహిళా సమాఖ్యలకు ఈ డ్రోన్లు ఇవ్వనున్నారు. జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో నలుగురు మహిళలకు డ్రోన్లు ఇవ్వడానికి ఎంపిక చేశారు. జిల్లాలోని గుడ్లూరు, చేజర్ల, కోవూరు, పొదలకూరు ప్రాంతాల్లో ఈ పథకం కింద మహిళలకు డ్రోన్లను అందజేయడానికి ఓ నివేదిక తయారు చేసి రాష్ట్ర ఉన్నతాధికారులకు పంపారు. ఈ నివేదిక ఆమోదం పొందాక వారికి డ్రోన్ల వినియోగంపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ నెలాఖరు నుంచి ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. శిక్షణానంతరం రాయితీపై డ్రోన్లను అందించనున్నారు. ఒక్కొక్క డ్రోనుకు రూ.10లక్షల మేర ఖర్చు అవుతుండగా, అందులో 80 శాతం వరకు ప్రభుత్వం, మిగిలిన 20 శాతం మహిళా మండలి సమాఖ్యలు భరించేలా కసరత్తు జరుగుతోంది. ఈ నాలుగు చోట్ల వచ్చే ఫలితాల ఆధారంగా కార్యక్రమాన్ని జిల్లా మొత్తానికి విస్తరించనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.



అనుమతి రాగానే శిక్షణ



మహిళలకు ఉపాధి కల్పన ధ్యేయంగా నలుగురు మహిళలను డ్రోన్ల కోసం ఎంపిక చేశాం. ఉన్నతాధికారులకు నివేదిక పంపాం. అనుమతి వచ్చిన వెంటనే ఆ మహిళలకు శిక్షణ ఇప్పించేందుకు ఏర్పాటు చేస్తాం.

\- నాగరాజకుమారి, డీఆర్‌డీఏ పీడీ

12న కుంభమేళాకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : దేశంలోని ప్రయాగ్‌రాజ్‌లో ప్రతి ష్టాత్మకంగా జరుగుతున్న కుంభమేళాకు ఈ నెల 12వ తేదీన ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు నెల్లూరు-1వ డిపో మేనేజర్ మురళీకృష్ణ ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ ప్రధాన బస్టాండు నుంచి 12న మధ్యాహ్నం 2 గంటలకు సూపర్‌లగ్జరీ బస్సు బయలుదేరి 13న సాయంత్రం ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుంటుందని తెలిపారు. తిరిగి 14న బయలుదేరి 15న రాత్రి అయోధ్యకు, 17న వారణాసికి చేరుకుంటుందని తెలిపారు. 18న అక్కడ బయలుదేరి 19న రాత్రి నెల్లూరుకు బస్సు చేరుకుంటుందని తెలిపారు. 8 రోజుల ప్రయాణానికి ఒక టికెట్ రూ.9 వేలు వసూలు చేయనున్నట్లు తెలిపారు. భక్తులే టీ, టిఫిన్, భోజనం, వసతి ఇతర ఖర్చులు పెట్టు కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆన్‌లైన్ లేదా నేరుగా రిజర్వేషన్ కౌంటర్‌లో టికెట్లు బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే రిజర్వేషన్ పూర్తి అయ్యిందని, మొదటి బస్సు శనివారం ప్రధాన బస్టాండు నుంచి కదులుతుందని తెలిపారు.

చెత్త బండ్ల బ్యాటరీలు మాయం?



నెల్లూరులోని పాతమున్సిపల్ కార్యాలయం వద్ద నిలిపి ఉంచిన చెత్త తరలించే వాహనాల్లోని బ్యాటరీలు మాయమయ్యాయని తెలిసింది. ఉప యోగించని వాహనాలను ఈ ప్రాంగణంలో ఉంచుతారు. వాటికి ఉన్న బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకెళ్లినట్లు శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో చర్చ జరిగింది. ఇవన్నీ ఖరీదైన వాహనాలు. ఇలాంటివి ఉన్న ప్రదేశంలో తగిన రక్షణ, పర్యవేక్షణ లేకపోవడంతో తరచూ చోరీలు జరుగుతున్నాయనే ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారులు విచారణ చేపడితే అనేక వాస్తవాలు వెలుగుచూసే అవకాశం ఉంది.

\- నెల్లూరు(సిటీ,ఆంధ్రజ్యోతి)

జావెలిన్‌త్రోలో మాల్యాద్రికి బంగారు పతకం

- సత్కరించిన శాప్, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు



మాల్యాద్రిని సత్కరిస్తున్న శాప్, గ్రంథాలయ చైర్మన్లు

కావలి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి పారా క్రీడల్లో 50ప్లస్ జావెలిన్‌త్రోలో గోల్డ్‌మెడల్ సాధించిన పారాక్రీడల కమిటీ జిల్లా అధ్యక్షుడు టీసీ మాల్యాద్రి నాయుడుని రాష్ట్ర శాప్‌చైర్మన్ రవినాయుడు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావులు సత్కరిం చారు. విజయవాడ శాప్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమం జరిగింది. జిల్లా పారా క్రీడల కమిటీ అధ్యక్షుడిగా జిల్లా పారా క్రీడలను సమర్థవంతంగా నిర్వహించినట్లు కొనియాడారు.

నేడు భీష్మ ఏకాదశి

- వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు



నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : భీష్మ ఏకాదశి... మహాభారత సంగ్రామంలో భీష్మ పితామహుడు శరీరాన్ని త్యజించిన రోజు. విష్ణు సహస్రనామాన్ని మానవాళికి అందించిన రోజు. కురు పాండవ యుద్ధంలో అంపశయ్యపై ఉన్న భీష్ముడు ఉత్తరాయణ పుణ్యకాలం ప్రవేశించే వరకు వేచి ఉండి మాఘ శుద్ధ ఏకాదశి రోజున కన్నుమూశారు. భీష్మ ఏకాదశి రోజున నిష్ఠగా ఉపవాసం చేయడం వలన బాధలు అన్ని తొలగి దుష్ట శక్తులనుంచి విముక్తి పొందుతారని పండి తులు చెబుతారు. భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా జిల్లాలోని అన్ని వైష్ణవ ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు జరగనున్నాయి. సామూహిక సత్యనారాయణ వ్రతాలు, విష్ణు సహస్రనామ పారాయణం చేయనున్నారు.

- నెల్లూరులోని తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంలో ఉదయం 8.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామికి తిరుమంజనం, సాయంత్రం 6.30గంటలకు గరుడసేవ జరుగుతాయి. భక్తులందరూ తరలిరావా లని ఈవో ఏవీ శ్రీనివాసరెడ్డి కోరారు.
- పప్పులవీధి ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం 8 గంటలకు సామూ హిక వీరవెంకట సత్యనారాయణ స్వామి వ్రతం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యు డు పాదర్తి బాలాజీ ఓ ప్రకటనలో తెలిపారు.

గొల్లబోయిన స్వామికి ప్రత్యేక పూజలు



గజవాహనంపై విహరిస్తున్న గొల్లబోయిన స్వామి, అమ్మవారు

రాపూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): పెంచలకోనకు అనుబంధ ఆలయం అయిన గోనుపల్లిలోని గొల్లబోయిన స్వామివారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో స్వామి వారిని, అమ్మవారిని అలంకరించి గజ వాహనంపై ఊరేగించారు.

విద్యుత్ శాఖలో డీఈల బదిలీ

నెల్లూరు (జడ్పీ), ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): విద్యుత్తుశాఖలో పలువురు డీఈలను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నెల్లూరు రూరల్ డివిజన్ డిప్యూ టీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నాయక్‌కు పదోన్నతి కల్పించి విజయవాడకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో టెక్నికల్ డీఈ ప్రభాకర్‌ను నియమిం చారు. కనస్ట్రక్షన్ డీఈగా సురేష్ బాబును నియమిస్తూ ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వీరంతా తక్షణం బాధ్యతలు స్వీకరించారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- సీడబ్ల్యూసీ సభ్యుడు కొప్పుల రాజు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రాజు, దేవకుమార్‌రెడ్డి, ఇతర నాయకులు

నెల్లూరు (వైద్యం), ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగాన్ని కాపాడుకు నేందుకు పార్టీ నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమి టీ (సీడబ్ల్యూసీ) సభ్యుడు కొప్పుల రాజు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు జై భీమ్ జై బాపే జై సంవిధాన్ కార్యక్ర మం శుక్రవారం నెల్లూరులోని ఇందిరా భవన్‌లో జరిగింది. ఇందులో రాజు మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతావనిని సమైక్యంగా ఉంచిన ఘనత రాజ్యాంగానికే దక్కుతుందన్నారు. రాజ్యాంగ నిర్మాతలను తూలనాడే విధంగా బీజేపీ నేతలు పార్లమెంట్‌లో మాట్లాడిన తీరు వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. రాజ్యాంగం గొప్పతనాన్ని మండల, గ్రామ స్థాయికి తీసుకువెళ్లేందుకు ఏడాదిపాటు ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్ణయించారని, ఆ దిశగా నేతలు కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ దేశంలోని సంపదంతా కొద్ది మంది చేతుల్లోనే ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా నిరక్షరాస్యత, నిరుద్యోగం బీజేపీ పాలనలో తాండవిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు మస్తాన్ వలి, జిల్లా అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ, ఆర్ ఎస్ఎస్ వల్ల రాజ్యాంగానికి కలిగే నష్టాలపై ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఉడతా వెంకట్రావు, గోపాల్‌రెడ్డి, నరసింహ, కిరణ్‌కుమార్, ఫయాజ్, శ్రీనివా సులు రెడ్డి, అనిల్‌రెడ్డి, కల్యాణ్, డాక్టర్ యశోధర తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో ఆత్మకూరు అభివృద్ధి

- మంత్రి ఆనం వెల్లడి



ఆత్మకూరులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాష్ట్ర మంత్రి ఆనం

ఆత్మకూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఆత్మకూరులో పదేళ్లుగా అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, తన హయాంలో ఆ పనులు పునఃప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడి తెలిపారు. శుక్రవారం ఆయన ఆత్మకూరులో విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఆత్మకూరు టిడ్కో గృహ సముదాయంలో శ్రీ సీతారాముల ఆలయానికి భూమిపూజ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పంచాయతీరాజ్ అతిథిగృహ నిర్మాణానికి శంకుస్థాపన, తదనంతరం ఆర్ అండ్‌బీ అతిగృహం, బీసీ రెసిడెన్సియల్ బాలికల పాఠశాల ప్రారంభోత్సవ ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆత్మకూరులో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు మంత్రులు, ప్రజాప్రతినిధులు విచ్చేస్తున్నరని తెలిపారు. ఈ నెల 9న ఉదయం 10 గంటలకు టిడ్కో గృహ సముదాయంలో రూ.25 లక్షలతో రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. బీసీ బాలికల గురుకుల పాఠశాలు తొలుత 60 మంది విద్యార్థినులతో ప్రారంభమవుతుందని, అంచెలంచెలుగా 600 మందికి ప్రవేశాలు కల్పిస్తామన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తున్లట్లు తెలిపారు ఆత్మకూరు నియోజకవర్గంలో రూ. 580 కోట్లతో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసి స్వచ్ఛమైన మంచినీటిని సరఫరా చేస్తామని తెలిపారు. అనంతరం 21 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పావని, మున్సిపల్ చైర్‌పర్సన్ జి వెంకటరమణమ్మ, కమిషనర్ సి గంగాప్రసాద్, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి వెంకటరమణమ్మ, సోమశిల ప్రాజెక్ట్ చైర్మన్ కేశవచౌదరి, నాయకులు మెట్టుకూరు ధనుంజయరెడ్డి, ఆనం రంగమయూర్‌రెడ్డి, బొల్లినేని గిరినాయుడు, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివయ్య సంబరాలకు శ్రీకారం

- మూలస్థానేశ్వరాలయంలో గుంజ ప్రతిష్ఠ



గుంజకు పూజలు చేస్తున్న అర్చకులు

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని మూలస్థానేశ్వరాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలకు శుక్రవారం గుంజ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. ఈనెల 21 నుంచి మార్చి 5వతేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఆ ఉత్సవాల పనులు ప్రారంభించేందుకు గుంజ ప్రతిష్ఠ చేశారు. గుంజను ప్రత్యేకంగా అలంకరించి పూజించారు. గోపూజ, గణపతి పూజ, నవగ్రహ పూజలు జరిపారు. ఆలయ మాజీ చైర్మన్ అల్లూరు గిరీష్‌రెడ్డి, పుట్టా విజయకుమార్‌రెడ్డి, ఈవో అర్వభూమి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఈవో వేణుగోపాల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్షలు పోసి.. ఇలా వదిలేసి!

(5వ పేజీ తరువాయి)



ఉలవపాడు తహసీల్దారు కార్యాలయ ప్రాంగణంలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న హెల్త్‌సెంటర్ భవనం



కందుకూరు నియోజకవర్గంలో ప్రతి సచివాలయ పరిధిలో ఇలాంటి పాలకేంద్రం భవనాలు నిర్మించారు కానీ ఎక్కడా ఉపయోగిస్తున్న దాఖలాలు లేవు

గత పాలకులకు, ప్రస్తుత పాలకులకు ఎవరికీ నష్టం లేదు. నష్టపోయింది మాత్రం ప్రజలే. పన్ను రూపంలో పౌరులు చెల్లించిన కోట్లాది రూపాయల ప్రజాధనం ఎందుకు కొరగాకుండా పోయింది. సచివాలయ భవనాల పేరుతో కొన్ని, హెల్త్ క్లినిక్‌ల పేరుతో కొన్ని, అగ్రిలాబ్‌ల పేరుతో ఇంకొన్ని ఇలా పలు శాఖలకు సంబంధించిన ఉప కార్యాలయాల పేర్లతో వందలాదిగా భవనాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. ప్రస్తుత పాలకులైనా ఈ భవనాలను ప్రజావసరాల కోసం వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో కోట్లాది రూపాయల ప్రజాధనం గోడకు కొట్టిన సున్నం సామెతలా మారతాయనే ఆవేదన వ్యక్తం అవుతోంది.

- కందుకూరు : ఉలవపాడు మండలంలో ఆర్బీకేలు 13 నిర్మించగా ఒక్క ఉలవపాడు సచివాలయం 3, అలగాయపాలెంలో మినహా మరెక్కడా ఆ భవనాలు ఉపయోగంలో లేవు. వీరేపల్లి, రామాయపట్నం, పెదపట్టపుపాలెంలలో అసంపూర్తిగా ఉన్నాయి. కందుకూరు, గుడ్లూరు మండలాల్లోను రైతు భరోసా కేంద్రాలు, పాలకేంద్రాలు నిర్మించారే కానీ వాటిని ఉపయోగిస్తున్న దాఖలాలు కనిపించటం లేదు.

బైక్ కనబడితే అంతే!

- ఆరు జిల్లాల్లో స్కూటర్లను మాయం చేస్తున్న ముఠా
- నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు
- రూ.30లక్షల విలువైన 56 బైక్‌ల స్వాధీనం



సీసీఎస్ సీఐ అశోక్‌కు రివార్డు అందిస్తున్న ఎస్పీ కృష్ణకాంత్, పక్కన ఏఎస్పీ, డీఎస్పీ తదితరులు

నెల్లూరు (క్రైం), ఫిబ్రవరి 7 (ఆంధ్ర జ్యోతి) : వారి లక్ష్యం సీసీ కెమెరాలు లేని ప్రాంతాలు.. ముందుగా మాటు వేస్తారు.. జనం లేని సమయంలో రోడ్డుపై పార్క్ చేసిన బైక్‌లను క్షణాల వ్యవధిలో మాయం చేస్తారు. అలా ఆరు జిల్లాల్లో చోరీలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ విసిరిన ఓ ముఠా ఎట్టకేలకు పట్టుబడింది. నెల్లూరు జిల్లా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ముఠాలోని నలుగురు సభ్యులను అరెస్ట్ చేయడమేగాక, 56 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు పూర్వాపరాలను శుక్రవారం నెల్లూరులోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ కృష్ణకాంత్ శుక్రవారం విలేకరులకు వెల్లడించారు.

అల్లూరు మండలం నార్త్ ఆములూరుకు చెందిన ఎ శివను 2017లో హత్యాయత్నం కేసులో పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఆ తర్వాత బెయిల్‌పై బయటకు వచ్చిన శివ తన చిన్నమ్మ కుమారుడు రవిదుర్గతో కలిసి బైక్ దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కి జైలుకెళ్లాడు. పాతనేరస్థులైన అల్లూరు మండలం చౌటపాలెంకు చెందిన కె నాని, హోసన్నలను కలుపుకొని నలుగురూ ముఠాగా ఏర్పడ్డారు. సీసీ కెమెరాలు లేని ప్రాంతాలను టార్గెట్ చేసుకొని రాష్ట్రంలోని నెల్లూరు, తూర్పుగోదావరి, వైఎస్సార్ కడప, ప్రకాశం, బాపట్ల, తిరుపతి జిల్లాల్లో బైక్ దొంగతనాలకు పాల్పడుతూ పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్నారు. నెల్లూరు జిల్లాలో బైక్ దొంగతనాలు అధికమవడంతో ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలతో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు సీహెచ్ సీతారామయ్య, అశోక్, కొడవలూరు సీఐ సురేంద్రబాబు తమ సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడ్డారు. సాంకేతికతను ఉపయోగిస్తూ నిందితుల కోసం ముమ్మరంగా గాలించారు. ఈ నెల 6వ తేదీన కొడవలూరు మండలం పద్మనాభసత్రం వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా శివతోపాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. తమైదనశైలిలో విచారించగా పోలీసులే నివ్వెరపోయే వివరాలు వెలుగులోకి వచ్చాయి. నెల్లూరు జిల్లాలో 24, తిరుపతిలో 21, ప్రకాశంలో 8, బాపట్ల, తూర్పుగోదావరి, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో మూడు బైక్‌లు చోరీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.30 లక్షలు విలువ చేసే 56 బైక్‌లను దొంగలించినట్లు నిందితులు అంగీకరించారు. పోలీసులు వారి నుంచి బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. సీఐలు సీతారామయ్య, అశోక్, సురేంద్రబాబు, సీసీఎస్, కొడవలూరు, విడవలూరు ఎస్ఐలు కోటిరెడ్డి, నరేష్, వెంకటాద్రినాయుడు, సిబ్బం దిని ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్య, డీఎస్పీలు పి సింధుప్రియ, ఘట్టమనేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మాలకొండలో తలనీలాల వేలం

- ఆదాయం రూ.2,30,10,000
- గతేడాది కంటే ఈ ఏడాది రూ.80.1 లక్షలు పెరిగిన ఆదాయం
- మిగిలిన 11షాపుల వేలం వాయిదా
- ఆలయ అధికారులు, పాటదారుల మధ్య స్వల్ప వివాదం
- పాట మధ్యలోనే వెళ్లిపోయిన పర్యవేక్షణాధికారి



మాలకొండలో వేలం పాటలు నిర్వహిస్తున్న ఆలయ అధికారులు

వలేటివారిపాలెం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మాలకొండ లక్ష్మీనరసింహ స్వామికి తలనీలాల వేలం రూ.2,30,10,000 ఆదాయం వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కేవీ సాగర్ బాబు తెలిపారు. శుక్రవారం కల్యాణ మండపంలో కందుకూరు శివాలయ కార్యనిర్వాహణాధికారి రవీంద్రనాథ్ పర్యవేక్షణలో జరిగిన బహిరంగ వేలంలో ఆయన మాట్లాడారు. తలనీలాలు వేలం గతేడాది కంటే ఈ ఏడాది రూ.80,10,000 పెరిగిందన్నారు. మిగిలిన కొబ్బరిచిప్పలు, కొబ్బరికాయలు, పాలు, పెరుగు నెయ్యి, వాహన పార్కింగ్, పూజా ద్రవ్యాలు, చీరలు, రవికలు, బొమ్మల అంగళ్లు, కూల్‌డ్రింక్స్, ఫలహారసాలు, పాదరక్షలు వేలంలో సరైన పాటదారులు లేక ఆలయ అధికారులు వాయిదా వేశారు. అయితే వేలం నిర్వాహణలో పాటదారులు రెండువర్గాలుగా విడిపోయారు. అందులోని ఓ వర్గం పాట దారులు ఆలయ అధికారుల మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకుంది. ఈ వివాదంలో పర్యవేక్షణాధికారి రవీంద్రనాథ్ వేలంను మధ్యలోనే వెళ్లిపోయాడు. దీనికితోడు తలనీలాలు మినహా మిగిలిన 11దుకాణాలకు సరైన పాట రానందున వాయిదా వేసినట్లు అధికారులు ప్రకటించారు. ఇంత జరిగినా ఆలయ డిప్యూటీ కమిషనర్ కే.వి సాగర్‌బాబు నోరు విప్పకపోడం చర్చనీయాంశం అయ్యింది.

ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ


విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి, ప్రవాస భారతీయులు.

బిట్రగుంట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): జక్కేపల్లి గూడూరు పంచాయతీ సోమేశ్వరపురం కామాక్షిదేవి సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో బాలసుబ్రహ్మణ్యేస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంను శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ఇన్‌చార్జి ఈవో రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ కలష ప్రతిష్ఠ, శాంతిహోమం చేపట్టారు. ఆలయ నిర్మాణం, ప్రతిష్ఠ కార్యక్రమ దాతలు ప్రవాస భారతీ యులు బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని ఈవో ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. అమరక్క ఆశయ సాధనకు అమరాబచ్చు ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక, సామాజిక సేవలు చేస్తున్న కృష్ణకుమార్, సంధ్య దంపతులను కొనియాడారు. కార్యక్రమంలో ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ మాజీ పాలక మండలి చైర్మన్ శ్రీరామ్‌మాల్యాద్రి, అర్చకులు సత్యనారా యణచార్యులు, నాగేశ్వరావు, వెంకటేశ్వరరెడ్డి, వెంకయ్య, వేంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, వేంకటేశ్వర్లురెడ్డి, వెంకప్పనాయుడు, గోపికృష్ణ ఉన్నారు.

బ్రహ్మోత్సవాల పనులు ప్రారంభం

కొండబిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్చి 9నుంచి జరుగనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల పనులు శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యాయి. అందులో భాగంగా ఈవో రాధాకృష్ణ ఆధ్వర్యంలో అర్చకులు శాస్త్రోక్తంగా పసుపు దంచే కార్యక్రమం నిర్వహించారు.

కలలు కనండి.. సాకారం చేసుకోండి : ఎమ్మెల్యే కాకర్ల


విద్యార్థినికి స్కాలర్‌షిప్ పత్రం అందిస్తున్న కాకర్ల

కలిగిరి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశలో ప్రతిఒక్కరూ ఉన్నత స్థానానికి ఎదగాలని కలలు కనాలని వాటి సాకారానికి కృషి చేయాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచించారు. శుక్రవారం ఏపీ మోడల్‌స్కూల్ 12వ వార్షికోత్స వంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. విద్యార్థి దశలో ప్రతిఒక్కరూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. సెల్‌ఫోన్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో విద్యలో రాణించాలని కోరారు. ఈ సందర్భం గా స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన విద్యార్థులకు ఎమ్మెల్యే పత్రాలను అందజేశారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యేకు ఆయన చిత్రపటాన్ని బహూకరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఏపీ మోడల్‌స్కూల్ సిబ్బంది, విద్యార్థులు ఎమ్మెల్యేతో కలిసి సెల్ఫీలు దిగారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఏ శ్రీనివాసులు పాల్గొన్నారు.

దిల్‌కుషా కుటుంబానికి ఎమ్మెల్యే కాకర్ల పరామర్శ

కొండాపురం: వెలిగండ్లరోడ్డు ప్రమాదంలో మరణించిన గరిమెనపెంట షేక్ దిల్‌కుషా కుటుంబాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పరామర్శించారు. మృతురాలి భర్త భాషాతో మాట్లాడుతూ కుటుంబానికి అన్నివిధాలుగా ఆదుకుంటామన్నారు. అంతకుముందు చల్లవారిపల్లెలో స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఆయనవెంట నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి యారవ క్రిష్ణయ్య, అల్లిక మధు పాల్గొన్నారు.

యానాదిశెట్టి సేవలు మరవలేనివి

● విగ్రహ శంకుస్థాపనలో పాల్గొన్న కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కావ్య

కావలి, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): కుల,మత రాజకీయాలకతీతంగా ప్రజాసేవలోనే గడిపిన మహోన్నత వ్యక్తి గ్రంది యానాదిశెట్టి అని ఆయన కావలి అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మాగుంట పార్వతమ్మ ట్రంకు రోడ్డులోని స్థాని క పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్‌లో గ్రంది కుటుంబసభ్యుల సమక్షంలో యానాదిశెట్టి కాంస్య విగ్రహ ప్రతిష్ఠకు చేపట్టిన శంకు స్థాపన కార్యక్రమంలో కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, కాకర్ల సురేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నేతలు గ్రంది సమకాలికులు పాల్గొన్నారు.

రిసోర్స్ కేంద్రం ప్రారంభం

కావలి టౌన్ : విద్యార్థుల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం రిసోర్స్ కేంద్రాలు ప్రారంభించినట్లు ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం వెంగళరావునగర్‌లోని బీసీ సంక్షేమ వసతిగృహంలో ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇన్‌చార్జి బీసీ సంక్షేమ అధికారి రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకరన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీమేధా జూనియర్ కళాశాల సౌజన్యంతో సమకూర్చిన ప్యాడ్లు, పెన్నులు విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్రాంత సంక్షేమ అధికారి సుధాకర్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అలేఖ్య, నేతలు గుత్తికొండ కిషోర్, శ్రీమేధ కరస్పాండెంట్ జానకిరామ్, గంగినేని వెంకటేశ్వర్లునాయుడు, గురుస్వామి, తిరివీధి ప్రసాద్, ఆలా శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు కావలి మండల సర్వసభ్య సమావేశం

కావలి రూరల్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీదేవి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, ఉపాధిహామీ పనల అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించామన్నారు. సమావేశానికి జట్పీటీసీ, ఎంపీటీసీలు, ఆప్షన్ సభ్యుడు, సర్పంచులు, మండలస్థాయి అధికారులు పాల్గొనాలన్నారు.

ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయాలి


ఎంఈవోకు వినతిపత్రం అందజేస్తున్న దాసరిపల్లి గ్రామస్థులు

ఉదయగిరి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దాసరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయాలని శుక్రవారం పీఎంసీ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈవో షేక్ మస్తాన్‌వలికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 60 మంది విద్యార్థుల కంటే ఎక్కువ ఉన్న పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తోందన్నారు. ప్రస్తుతం తమ పాఠశాలలో 51 మంది మాత్రమే ఉన్నారన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి పాఠశాలలో 100 మంది విద్యార్థులు ఉండేలా చూడడంతోపాటు మౌలిక వసతులు తామే సమకూర్చుకుంటామన్నారు. అందులో భాగంగా తీర్మానం సైతం చేశామన్నారు. 9, 10వ తరగతుల కోసం విద్యార్థులు 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న దుత్తలూరు, ఉదయగిరికి వెళ్లాల్సి వస్తోందని, దీంతో చాలా మంది మధ్యలోనే విద్యకు దూరమవుతున్నామన్నారు. స్పందించిన ఆయన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సయ్యద్ గౌసమొహిద్దీన్, గ్రామపెద్దలు జాఫర్‌మొహిద్దీన్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

డీలర్‌పై కేసు నమోదు

కావలి రూరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక పెంకులఫ్యాక్టరీలోని చౌక దుకాణం నిర్వాహకుడు వంటేరు కొండలరావుపై శుక్రవారం రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాలు ఇలా ఉన్నాయి. కావలి సీఎస్‌డీటీ విజయమ్మ ఈ దుకాణంను తనిఖీ చేయగా అక్కడ ఉండాల్సిన నిల్వల కంటే అదనంగా బియ్యం 3,565 కేజీలు, కందిపప్పు 19కేజీలు, చక్కర 307 కేజీలు ఉన్న ట్లు సిఎస్‌డీటీ గుర్తించింది. తదుపరి చర్యల నిమిత్తం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోపీచంద్ తెలిపారు.

నిరుపయోగంగా వాటర్ ప్లాంట్

● శిథిలావస్థలో వాటర్‌ప్లాంట్ ● తుప్పు పడుతున్న సామగ్రి ● నిరుపయోగంగా ట్రాక్టర్లు, ట్యాంకరు


మూతపడ్డ వాటర్ ప్లాంట్


తుప్పు పడుతున్న యంత్రాలు


నిరుపయోగంగా వాటర్ ట్యాంకరు, ట్రాక్టర్

ఏఎస్ పేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా మారిందని, తాగునీటి కోసం అల్లాడాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. మండల కేంద్రమైన ఏఎస్ పేటతో పాటు సమీపంలోని చందులూరుపాడు, మదారాబాదు, జమ్మవరం, కాకర్లపాడు, చౌటభీమవరం, పెద్దహబ్బీపురం, అనుమసముద్రం, గండువారిపల్లి, పందిపాడు, పోనుగోడు, తెల్లపాడు తదితర 12 గ్రామాలకు మంచి నీరు అందించాలనే ఉద్దేశ్యంతో గండువారిపల్లి గ్రామంలో సుజల స్రవంతి పథకంతో మెయిన్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేశారు. ఇక్కడి నుంచి గ్రామాలకు నీటిని తరలించడానికి 5 ట్యాంకర్లు, ట్రాక్టర్లు ఏర్పాటు చేశారు. దీంతో ఆయా గ్రామల ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా పోయింది. ఈప్లాంట్ ప్రారంభించిన మొదటిలో బాగానే ఉన్నా తరువాత విద్యుత్ బిల్లులు నెలల తరబడి చెల్లించకపోవడంతో ప్లాంట్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. అటు అధికారులు, ఇటు పాలకులు పట్టించుకోకపోవడంతో ఏకంగా మూతపడింది.

తుప్పు పడుతున్న లక్షల విలువైన సామగ్రి

వాటర్ ప్లాంట్ మూతపడి సంవత్సరం పైగా కావడంతో నీటిని శుద్ధి చేసే విలువైన యంత్రాలు, సామగ్రి తుప్పు పడుతున్నాయి. అలాగే గ్రామాలకు తరలించాడానికి ఏర్పాటుచేసిన ట్రాక్టర్లు నెలల తరబడి అలాగే ఉండడంతో వాటి టైర్లు పంచరై, ఇంజన్లు తుప్పు పట్టిపోయాయి. నీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామాలలో ఏర్పాటుచేసిన స్టీల్ వాటర్ ట్యాంకులు నిరుపయోగంగా మారాయి. కాగా, అధికారుల నిర్లక్ష్యం, నిర్వహణా లోపం కారణంగా వాటర్ ప్లాంట్ మూతపడిందని, ప్రైవేట్ వాటర్ ప్లాంట్‌ల నుంచి నీటిని కొనుక్కోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మూతపడిన వాటర్ ప్లాంట్‌ను వెంటనే పునరుద్ధరించి తాగునీటిని అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రేషన్‌షాపు తనిఖీ

ఆత్మకూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఆత్మకూరులోని జెఆర్‌పేటలోని రేషన్‌షాపును తహసీల్దారు వి సుధీర్ తనిఖీ చేశారు. రేషన్‌షాపులోని సరుకులను, స్టాక్ రికార్డులను పరిశీలించారు. ప్రతినెలా క్రమం తప్పకుండా సకాలంలో ప్రజలకు సరుకులు అందించాలని రేషన్ షాపు డీలర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీటీ ఎండి అజీజుల్లా ఖాన్ పాల్గొన్నారు.

పాడి రైతులకు బీమా సౌకర్యం

కలిగిరి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): హెరిటేజ్ సంస్థ పాడిరైతులకు బీమా సౌక ర్యం కల్పిస్తున్నట్లు హెరిటేజ్ జనరల్ మేనే జర్ నాగఅప్పారావు తెలిపారు. తూర్పు దూబగుంటలో శుక్రవారం హెరిటేజ్ డైరీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా పాడి రైతులకు పశుపోషణపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం డెయిరీకి పాలు సరఫరా చేసే కుడుమలదిన్నెపాడు పాడిరైతు పాము కాటు చికిత్సకు రూ.40,500, ప్రమాదబీమా రూ.29,416లు అందజేశారు. కార్యక్రమంలో ఏరియా మేనేజరు భాష, కలిగిరి మేనేజర్ కిరణ్, అశోక్, కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

'ప్రకాశం' ఇంజనీరింగ్ కాలేజీకి న్యాక్ ఏ గ్రేడ్

కందుకూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీకి యూజీసీ న్యాక్ ఏ గ్రేడ్‌ను ప్రకటించింది. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో పెద్దఎత్తున సంబరాలు చేసుకుని కేకు కట్‌చేసి సిబ్బందికి పంచిపెట్టారు. కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడారు. ఇది సమిష్టి కృషి ఫలితమన్నారు. కాఆర్యక్రమంలో టెక్నికల్ డైరక్టర్ విజయ్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సీహెచ్ రవికుమార్, విభాగాధిపతి ముప్పా లక్ష్మణరావు, వైస్ ప్రిన్సిపా ల్ హరిబాబు, ఆయా విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

సీతారామపురం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సంగసానిపల్లికి చెందిన గుర్రంకొండు పెద్ద సుబ్బారావు శుక్రవారం తన బంధువుల వివాహ వేడుకలకు పోరుమామిళ్ళకు వెళ్తుండగా నారాయణంపేట సమీపంలోని మలుపు వద్ద బైక్ అదుపు తప్పి డివైడర్‌ని ఢీకొంది. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంలో ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిరుమలాపురం ఆయుష్మాన్ కేంద్రంలో ఎంపీహెచ్ ఏఎన్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న జమాయమ్మ సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. శుక్రవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో రిపబ్లిక్‌డే సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి జ్యోతి, నీటి సంఘం అధ్యక్షుడు అంబటి బ్రహ్మరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మన్సూర్‌అలీ పాల్గొన్నారు.

ఆక్రమిత ఇనాం భూముల్లో విద్యుత్ కనెక్షన్ తొలగించాలి


ఏఈకి వినతి పత్రం అందజేస్తున్న దేవిశెట్టిపల్లి గ్రామస్థులు

సీతారామపురం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఆక్రమణకు గురైన ప్రభుత్వ ఇనాం భూమిలో విద్యుత్ కనెక్షన్ తొలగించాలంటూ మండల పరిధిలోని దేవిశెట్టిపల్లి గ్రామానికి చెందిన గ్రామస్థులు శుక్రవారం విద్యుత్ ఏఈ శ్రీహరికి వినతిపత్రం ఆందజేశారు. దేవిశెట్టిపల్లి గ్రామానికి చెందిన సర్వే నెంబరు 56-3లో 2.36 సెంట్లు భూమి ఇనాం ప్రభుత్వ భూమిగా నమోదై ఉందని, అయితే మారంరెడ్డిపల్లి ఎస్‌సి కాలనీకి చెందిన వ్యక్తి నకిలీ పాసుపుస్తకాలు సృష్టించి ట్రాన్స్‌ఫార్మర్, 3సర్వీసులు పొందాడని, అతని సర్వీసులని, ట్రాన్స్‌ఫార్మర్‌ని వెంటనే తొలగించి అతనిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ ఏఈకి వినతిపత్రం అందజేశారు.

పాఠశాలను విలీనం చేయవద్దని ఆందోళన


సీతారామపురం: పాఠశాల వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

సీతారామపురం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): తమ గ్రామంలో గత 40 ఏళ్లుగా ఐదో తరగతి వరకు ఉన్న పాఠశాలలోని 3,4,5 తరగతుల విద్యార్థులను సీతారామపురం గ్రామంలోని బెస్తకాలనీ పాఠశాలలో విలీనం చేయవద్దని శుక్రవారం సీతారామపురం గ్రామపంచాయతీలోని నారాయణంపేట పాఠశాల వద్ద నారాయణం పేట గ్రామవాసులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల భద్రత దృష్ట్యా మా గ్రామ పాఠశాలలోనే ఉంచాలంటూ నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.

ఉర్దూపాఠశాలను తొలగించవద్దు

అనంతసాగరం : మండలంలోని ముస్తాపురం ఉర్దూ ప్రాథమిక పాఠశాలను తొలగించవద్దని విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం పాఠశాల ముందు ఆందోళన చేశారు. మోడల్ స్కూల్‌లో విలీనం ప్రక్రియను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

●కలువాయి : ఉర్దూ పాఠశాలను వేరే పాఠశాలలో విలీనం చేసేందుకు చేసిన ప్రతిపాదనలకు నిరసనగా స్థానిక ఉర్దూ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం పాఠశాల వద్ద నిరసన తెలిపారు. ఈమేరకు ఎంఈవోకు విన్నతి పత్రం అందజేశారు.

డీవార్మింగ్‌ను విజయవంతం చేయండి


ఉదయగిరి: గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న వైద్యాధికారిణి శివకల్పన, సిబ్బంది

ఉదయగిరి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఈనెల 10వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారిణి శివకల్పన పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పాత సామాజికఆరోగ్య కేంద్రంలో వైద్యఆరోగ్య సిబ్బందితో కలిసి కార్యక్రమానికి సంబం ధించిన గోడపత్రికలను ఆవిష్కరిం చారు ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్య సిబ్బంది నౌషాద్‌బాబు, వెంకటసుబ్బయ్య, శివకుమారి పాల్గొన్నారు.

●సంగం : మండలంలో డీవార్మింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధికారులు శుక్రవారం పిలుపునిచ్చారు. ఈమేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షాలెట్ ఆధ్వర్యంలో డీవార్మింగ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో జానకిరామ్, వైద్యాధికారి డాక్టర్ అశోక్, ఈవోఆర్డీ వరప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రుణాల దరఖాస్తుకు గడువు పెంపు

ఉదయగిరి, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుకు ఈనెల 12వ తేదీ వరకు గడువు పెంచినట్లు ఎంపీడీవో అప్పాజీ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ఈనెల 10వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కేంద్ర ప్రభుత్వ సంస్థ సంయుక్త ప్రాంతీయ కేంద్రం వారి ఆధ్వర్యంలో దివ్యాంగులు, వయోవృద్ధుల క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులో మూడు చక్రాల వాహనాలు, వినికిడి యంత్రాలు, వీల్‌చైర్‌లు తదితర ఉపకరణాలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కావున అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

న్యాయవాదులు కోర్టు విధుల బహిష్కరణ

కావలి, ఫిబ్రవరి7 (ఆంధ్ర జ్యోతి): కర్నూల్‌లో ఏర్పాటు చేయనున్న హైకోర్టు పర్మినెంట్ బెంచ్ పరిధిలోకి నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని అన్ని కోర్టు లను తీసుకు రావటాన్ని నిరసిస్తూ శుక్రవారం పట్టణం లో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిర సన తెలిపారు. బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాటా సురేంద్రరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. కర్నూలు హైకోర్టు పర్మినెంట్ బెంచీని ఏర్పాటు చేయటం శుభపరిణామం అన్నారు. అయితే ఆ బెంచ్ పరిధిలోకి నెల్లూరు, ప్రకాశం జిల్లాలోని అన్ని కోర్టులను తీసుకరావటం అన్యాయం అన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బార్ అసోసియేషన్ తీర్మానించారు. ఈ విషయంను త్వరలో ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులకు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు రిజిష్టర్ జనరల్‌కు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ బాధ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ పోలీసుల దాడి

కావలి రూరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): తుమ్మలపెంట పంచాయతీ కొత్తసత్రం బెల్టు దుకాణంపై శుక్రవారం ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం అమ్మకాలు సాగిస్తున్న పొన్నపూడి శ్రీనును అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 10మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. దాడుల్లో ఎస్ఐ దేవిక, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల తనిఖీ



లింగసముద్రం: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కందుకూరు ఏపీడీ బాబూరావు

లింగసముద్రం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలో చేపట్టనున్న ఉపాధిహామీ పను లకు ఎక్కువ మంది కూలీలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ఉపాధిహామీ అసిస్టెంటు ప్రాజెక్టు డైరెక్టర్ బాబూరావు సిబ్బందిని ఆదే శించారు. శుక్రవారం ఆయన లింగ సముద్రం, ఆర్ఆర్.పాలెం, మొగిలి చెర్ల లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను తనిఖీ చేసి మస్టర్లను పరిశీలించారు. ప్రతిరోజూ కనీసం నాలుగు గంటలు పని చేస్తే గరిష్ఠంగా రూ.300లు కూలీ డబ్బులు వస్తాయన్నారు. కొలతల ప్రకారం పనులు చేయాలని, సమయపాలన పాటించాలన్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో టీఏలు, ఎఫ్ఏలతో సమావేశం నిర్వహించి ఫారంపాండ్‌లు నిర్మించే పనులపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏపీఓ షేక్ సమీర్‌బాషా, టిఏ రాఘవ, జక్రయ్య, శ్రీకాంత్, ఎం జక్రయ్య, ఎఫ్ఏలు సీహెచ్ రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

● సీతారామపురం : గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను ఏపీఓ సుభాషిణి శుక్రవారం పరిశీలించారు. అనంతరం మస్టర్లను తనిఖీ చేసి కూలీలకు సూచనలు చేశారు. కొలతల ప్రకారం పనులు చేపట్టి పూర్తిస్థాయి వేతనం పొందాలని, ఉదయం 6.30 గంటల నుంచి 10.30 గంటల్లోపు పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు.

న్యూస్ బాక్స్

హనుమంత వాహనంపై శ్రీవారి వైభోగం


హనుమంత వాహనంపై విహరిస్తున్న కల్యాణ వెంకటేశ్వరస్వామి

కావలిటౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) స్థానిక హనుమత్ క్షేత్రంలోని లక్ష్మీపద్మావతి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి శుక్రవారం హనుమంత వాహన సేవలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ వ్యవస్థాపక ప్రధాన అర్చకులు వేదగిరి సూర్యనారాయాణా చార్యులు పర్యవేక్షణలో ఉత్సవాలు జరిగాయి. అనంతరం ముసునూరులో నిర్వహించిన గ్రామోత్సవం నిర్వహించారు. ఉదయం తోమల సేవ, హోమం పూజలు, ఉత్సవ మూర్తుల కు విశేష అభిషేకాలు చేపట్టారు. శనివారం శ్రీవారికి గరుడ సేవ నిర్వహించనున్నట్లు అర్చకులు సూర్యనారాయణాచార్యులు తెలిపారు.

పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

ఉలవపాడు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): పెద్ద పట్టపుపాలెం ఉన్నత పాఠశాల 11వ వార్షికోత్సవ వేడుకలు ఉల్లాసం, ఉత్సాహాల మధ్య జరుపుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఎస్‌కే సలీంబాషా తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. 10వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సభ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యాకమిటి చైర్మన్ వాయల తిరుపతిరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

బిట్రగుంట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): విశ్వనాథరావుపేట ప్లాటినం తెలుగు బాప్టిస్టు చర్చి (నార్త్) 95వ వార్షికోత్సవం సందర్భంగా రోజర్ శుక్రవారం పేదలకు దుస్తులు పంపిణీ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో పాస్టర్ సీహెచ్.నాగరాజు, సంఘకాపరి రెవ ఎన్.ఎబినేజర్, చర్చి చైర్మన్ డేవిడ్‌రాజు, కమిటీ సభ్యులు చంద్రహాస్, మనోహర్, మార్క్, అనీల్‌జ్యోషి సంఘం సభ్యులు ఉన్నారు.

ఆర్ఎస్ఆర్‌లో రక్తదాన శిబిరం

బిట్రగుంట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): కడనూతల ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఫౌండర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామిరెడ్డి సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం శుక్రవారం కాలేజీలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. నెల్లూరు నారాయణ హాస్పిటల్ వారి సౌజన్యం, ఎన్ఎస్ఎస్ సహకారంతో నిర్వహించిన శిబిరంలో 147 మంది రక్తదానం చేసినట్లు ప్రిన్సిపాల్ పీవీఎస్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏవో రమణారెడ్డి, అన్ని విభాగాల అధ్యాపకులు, నా రాయణ హాస్పిటల్ వైద్యులు యసువర్ధన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్ ఉన్నారు.

పాఠశాలల్లో మెనూ పాటించాలి

ఉదయగిరి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వడ్డించాలని ఎంఈవో షేక్ మస్తాన్‌వలి సూచించారు. శుక్రవారం పట్టణంలోని దళితవాడ ప్రాథమిక పాఠశా లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల పఠన, అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూశారు.

ట్రక్ ఆటో వర్కర్స్ యూనియన్ ఎంపిక

ఉలవపాడు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక ట్రక్ ఆటో వర్కర్స్ యూనియన్ కార్యాలయంను శుక్రవారం ఎస్ఐ అంకమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రక్ ఆటో డ్రైవర్లకు కొన్ని సూచనలిచ్చారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన సరైన ధ్రువీకరణ పత్రాలు, ఇన్సూరెన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర అంశాలను వివరించారు. 40 మందితో ఏర్పడిన యూనియన్‌లో అధ్యక్ష, ఉపాధ్యక్షుడిగా వెంకటకృష్ణ, కాకు హరిబాబు, ఉపాధ్యక్షులుగా షేక్ ఇస్మాయిల్, కార్యదర్శిగా ఉదయ్ కిరణ్, ఉప కార్యదర్శిగా షేక్ సత్తార్, కోశాధికారిగా రమేష్‌లతో పాటు మరో 9మంది కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

మోడల్ పాఠశాల ఉపాధ్యాయుడికి డాక్టరేట్

కావలిటౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఒట్టూరు మోడల్ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఆదాల రాజయ్యకు శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేశారు. ఎస్వీయు ఆచార్య వీసీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో తెలుగులో సాహిత్య లేఖలు పరిశీలన అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి, పండిత్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మగడ్డ సంపత్ కృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు రాజయ్యను అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అనంతసాగరం ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేవూరు, అనంతసాగరం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ మురళి ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతుల కారణంగా సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు, ప్రజలు గమనించాలని కోరారు.